అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 24-5-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 143 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు వెల : 6.50



ఉద్యమం ఉధృతం

ఆగని రెజ్లర్ల పోరాటం

- ఇండియా గేట్ వద్ద కొవ్వొత్తులతో కవాతు
- కదంతొక్కిన పౌర సమాజం
- నెల రోజులు పూర్తి చేసుకున్న మల్లయోధుల ఆందోళన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు ప్రారంభించిన ఆందోళన రోజురోజుకూ ఉధృతమవుతోంది. మంగళవారం నాటికి ఈ ఉద్యమం ..నెల రోజులు పూర్తి చేసుకున్నది. ఈ నేపథ్యంలో మంగళవారం జంతర్ మంతర్ నుంచి ఇండియా గేట్ వరకు వేలాది మంది ప్రజలు క్యాండిల్ లైట్ మార్చ్ చేపట్టారు. రెజ్లర్లకు మద్దతుగా ఢిల్లీ వీధుల్లో పౌర సమాజం కదం తొక్కింది. పోరాట వేదిక జంతర్‌మంతర్ నుంచి కాలినడకన అగ్రశ్రేణి రెజ్లర్లు ప్రారంభించిన పాదయాత్రలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, విద్యార్థులు, యువకులు, రైతులు, మహిళలు ...5లో



ఇషితా కిశోర్

సివిల్స్‌లో అమ్మాయిలదే విజయం

మొదటి నాలుగు ర్యాంకుల్లో వారే

- యూపీకి చెందిన ఇషితా కిశోర్‌కి మొదటి ర్యాంక్
- బీహార్‌కి చెందిన గరిమ లోహియాకి రెండో ర్యాంక్
- మూడో ర్యాంకులో తెలంగాణ అమ్మాయి ఉమా హారతి
- నాలుగో ర్యాంక్‌లో యూపీకి చెందిన స్మృతి మిశ్రా
- సత్తా చాటిన తెలుగు విద్యార్థులు



ఉమా హారతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్- 2022 తుది ఫలితాల్లో అమ్మాయిలు మెరిశారు. తొలి నాలుగు ర్యాంక్‌లను అమ్మాయిలే సాధించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇషితా కిశోర్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకుతో అగ్రస్థానంలో నిలిచింది. గరిమ లోహియా (బీహార్), ఉమా హారతి నూకల(తెలంగాణ), స్మృతి మిశ్రా (యూపీ) వరుసగా రెండు, మూడు, నాలుగు ర్యాంకులతో ...5లో



దోపిడీ అంతమవ్వాలి

నయా ఉదారవాద సంస్కరణలు, గుత్తాధిపత్యం ఫలితంగా సుందరయ్య కాలం నుంచి గ్రామీణ పరిస్థితులు, వ్యవసాయ సంబంధాలు పెద్ద మార్పునకు గురయ్యాయి. ప్రస్తుతం పెద్ద రైతులకు, భూ యజమానులకు భూమిపై వచ్చే ఆదాయం ఒక్కటే కాదు. అనేక ఇతర ఆదాయ వనరులు ఉన్నాయి. చిన్న రైతులు, రైతు కూలీల్లో మార్పు వచ్చింది. వ్యవసాయ కూలీల్లో అధిక శాతం వలస కార్మికులుగా మారారు. నగరాల నిర్మాణ రంగంలో వారు విస్తృతంగా ఉపాధి పొందుతున్నారు. కానీ వారు గ్రామీణ బంధాలను పూర్తిగా వదులుకోలేదు. మారిన ఈ పరిస్థితులకు అనుగుణంగా గ్రామాల్లో ధనిక వర్గానికి వ్యతిరేకంగా కొత్త ఉద్యమాలు తీసుకురావాల్సిన అవసరం ఉన్నది.

-సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్

దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్మించాలి

- దేశ వ్యవసాయ రంగంపై సుందరయ్యది లోతైన అవగాహన: పిఎస్ స్మారకోపన్యాసంలో ప్రకాశ్ కరత్

నయా భూస్వాముల్ని తరిమి కొట్టాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గ్రామాల్లో దోపిడీదారులకు వ్యతిరేకంగా ఆందోళనలు జరగాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ పిలుపు ఇచ్చారు. మంగళవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ (హెచ్‌కేఎస్) భవన్‌లో పి.సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి వార్షిక పి సుందరయ్య స్మారక ఉపన్యాస కార్యక్రమం ట్రస్ట్ డైరెక్టర్ బోర్డు సభ్యులు, ఏఐకేఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ సమస్యలకు పుచ్చలపల్లి సుందరయ్య రచనలు, దాని సమకాలీన ఔచిత్యంపై సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బడా భూ యజమానులతో పాటు ధనిక దోపిడీదారులకు వ్యతిరేకంగా చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత కార్మికులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేసి ఉపాధి, వేతనాలు, జీవనోపాధి, లింగ వివక్ష, కుల వివక్ష తదితర గ్రామీణ రంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. 1964లో పార్టీ కార్యక్రమంలో వ్యవసాయ భాగం రూపొందించబడిందని, 1967లో కేంద్ర కమిటీ రైతుల ఫ్రంట్ విధులను ఆమోదించిందని ...2లో

రైతు ఉద్యమానికి సుందరయ్య దిగ్గజ దిక్సూచి

ప్రస్తుత రైతు ఉద్యమానికి పి.సుందరయ్య దిగ్గజ దిక్సూచి. ఫ్యూడలిజం, భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో మహోన్నత నాయకుడు.

పశ్చిమ బెంగాల్లో తెభాగ, కేరళలో పున్నప్రావాయిలర్, నార్త్ మలబార్ ఉద్యమం, మహారాష్ట్రలో వర్లీ ఆదీవాసీ పోరాటం, త్రిపుర గణ ముక్తి పరిషత్ పోరాటం, అస్సాంలో సుర్మా వ్యాలీ ఉద్యమం జరిగాయి.. ఈ పోరాటాలకు క్లైమాక్స్ గా తెలంగాణ సాయుధ పోరాటం నిలిచింది. స్వాతంత్ర్య భారతదేశంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఆయన రచనలే గొప్ప వారసత్వం. అందరూ వాటిని అధ్యయనం చేయాలి.

నయా ఉదారవాద విధానాల అమలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రచనలు చదవాల్సిన అవసరమున్నది.

- ఏఐకేఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలే

పోడు భూములకు పట్టాల పంపిణీ

జూన్ 24 నుంచి 30 వరకు...

- దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అర్హులకు ఇండ్ల స్థలాలు
- జులైలో గృహలక్ష్మి పథకం ప్రారంభం
- జులై 14న నిమ్స్ ఆస్పత్రి విస్తరణ పనులకు శంకుస్థాపన : సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజనులకు జూన్ 24 నుంచి 30 వరకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయనున్నట్టు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. గ్రామాల్లో నివాసయోగ్య ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. జులైలో గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ నేపథ్యంలో రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్ ఖరారు, పోడు భూముల పట్టాల పంపిణీ, తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. పలు కీలకమైన నిర్ణయాలు ప్రకటించారు. నూతనంగా పోడు పట్టాలు పొందిన గిరిజనుల వివరాలు సేకరించి ఆర్థిక శాఖకు అందజేయాలనీ, వారికీ రైతుబంధు వర్తింపచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా రైతుబంధు ...5లో

2న గన్ పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు

- దశాబ్ది ఉత్సవాల షెడ్యూల్ విడుదల

వివరాలు 5లో

సమ్మెచేసిన ఆర్టిజన్లు మళ్లీ విధుల్లోకి

- 196మందికి ఊరట
- విద్యుత్‌శాఖ మంత్రితో ఎంఐఎం ఎమ్మెల్యే భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇటీవల విద్యుత్ సంస్థల్లో సమ్మె చేసి, విధుల నుంచి తొలగించబడిన 196 మందిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకొనేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు మంగళశారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి, టీఎస్‌ట్రాన్స్‌కో,జెన్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు, టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డితో ఆర్టిజన్ల తరపున ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ అబ్దుల్ బలాల, ఆయా సంఘాల ప్రతినిధులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొని, విధులకు గైర్హాజరై, తొలగించబడిన 196 మంది ఆర్టిజన్లను తిరిగి తీసుకుంటూ అక్కడికక్కడే ఉత్తర్వులు జారీ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం చేయొద్దని హెచ్చరించారు. మానవీయ దృక్పథంతో వారికి తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్టు మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు.

రైట్..రైట్

అర్థరాత్రి కారు దిగి ట్రక్కులో ప్రయాణించిన రాహుల్

- డ్రైవర్ల మన్‌కీబాత్ విన్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత



చండీగఢ్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాత జనంలోకి వెళ్లటానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. కర్నాటక ఎన్నికలపుడు స్థానిక రెస్టారెంట్లకు వెళ్లి..అక్కడ టిఫిన్ తిన్నారు. అంతకుముందు ఢిల్లీ యూనివర్సిటీ హస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తాజాగా సోమవారం అర్థరాత్రి అతను కారు దిగి ...2లో

వీఓఏలపై నిర్బంధం తగదు

37 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టదా

- గొంతెమ్మ కోర్కెలు కోరట్లేదు.. అన్నీ న్యాయమైనవే : సీఐటీయూ జాతీయ నాయకులు ఎం.సాయిబాబు
- ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఐకేపీ వీఓఏలు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర సర్కారు నిర్బంధం తగదని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. వారి తొమ్మిది డిమాండ్లలో ఒక్కటి ...2లో

గ్రామ పంచాయతీలకు రూ.1190 కోట్లు విడుదల

- హర్షం వ్యక్తం చేసిన సర్పంచుల సంఘం

వివరాలు 5లో..

రేపు ఎంసెట్ ఫలితాలు

- 11 గంటలకు విడుదల చేయనున్న మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంసెట్ రాతపరీక్షల ఫలితాలు గురువారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని జేఎన్టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఎంసెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయకుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈనెల 10,11 తేదీల్లో ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం, 12 నుంచి 14వ తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఎంసెట్‌కు 3,20,683 మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తే, వారిలో 3,01,789 (94.11 శాతం) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. 18,894 మంది గైర్హాజరయ్యారు. తెలంగాణ నుంచి 2,48,479 మంది దరఖాస్తు చేయగా, 2,35,918 (94.94 శాతం) మంది పరీక్ష రాశారు. 12,561 మంది హాజరు కాలేదు. ఏపీ నుంచి 72,204 మంది దరఖాస్తు చేస్తే, 65,871 (91.23 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. 6,333 మంది గైర్హాజరయ్యారు.

తరుగు పేరుతో దగా

అడ్డగోలుగా కోత పెడుతున్నారని అన్నదాతల ఆగ్రహం

- తూకం వేసినా లారీలు పంపరా.. • వెంటనే ధాన్యం తరలించాలని డిమాండ్



నవతెలంగాణ - బోయినిపల్లి/ చందుర్తి / జుక్కల్

తేమ, తాలు పేరుతో ఇష్టారీతిన కోత పెడుతున్నారని, తూకం వేసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించడంలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు రోడ్డెక్కారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అన్నదాతలు ఆందోళనలు చేశారు. ఇసుకను తరలించేందుకు ఉన్న లారీలు ధాన్యాన్ని తీసుకెళ్లడానికి ఎందుకు ఉండవని ప్రశ్నించారు.

సిరిసిల్ల జిల్లాలోని బోయినిపల్లి మండలం బురుగుపల్లి గ్రామంలో తరుగు పేరుతో తూకంలోఅడ్డగోలుగా కోతపెడుతున్నారని ధర్నా రైతులు చేపట్టారు. వారికి మద్దతుగా సీపీఐ(ఎం) మండల కన్వీనర్ గురుజాల శ్రీధర్ మాట్లాడుతూ.. తాలు, తేమ వంటి కారణాలు చూపి బస్తాకు నాలుగైదు కిలోలు కోతపెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నగేష్, చంద్రయ్యా, కిష్టయ్యా, రామ లింగయ్యా, మల్లేశం, సత్తాయ్యా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తూకం వేసిన వరి ధాన్యాన్ని తరలించడం లేదని చందుర్తి మండలం మూడపల్లి గ్రామ రైతులు వేములవాడ-కోరుట్ల రహదారిపై బైటాయించారు. రహదారిపై ధాన్యం బస్తాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ ఘటనా స్థలానికి వచ్చి హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో రైతులకు సర్పంచ్ అంజిబాబు, కిసాన్ సెల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మద్దతు తెలిపారు.

ధాన్యం తరలించేందుకు లారీలు ఉండవా..?

ఇసుక తరలించేందుకు లారీలుంటున్నాయని, కానీ ధాన్యం తరలించేందుకు ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు లేవనే కారణంతో కొనుగోలు కేంద్రాలు మూసివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో 161వ జాతీయ రహదారిపై పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. లారీలు లేవనే సాకుతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసేశారని తెలిపారు. ఇసుక తరలించేందుకు లారీలు నడుస్తున్నాయని, ధాన్యం తరలించేందుకు మాత్రం లారీలు లేవంటున్నారని వాపోయారు. ఆ లారీలన్నీ రాజకీయ నాయకులవే కావడంతో రెవెన్యూ పోలీస్ శాఖ వారు పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డుపై వాహనాల టైర్లు వేసి మంటపెట్టి నిరసన చేపట్టారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి ఆందోళన విరమింపజేశారు.

వీఓఏలపై నిర్బంధం తగదు

(మొదటిపేజీ తరువాయి)

కూడా గొంతెమ్మ కోర్కె లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని వారితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాల్లో వీఓఏలపై నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.సాయిబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వమే మొండిగా వ్యవహరించి వీఓఏలు సమ్మెలోకి వెళ్లేలా చేసిందన్నారు. 19 ఏండ్లుగా సెర్ప్‌లో పనిచేస్తున్న వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం తగదన్నారు. 37 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర సర్కారుకు పట్టదా? వారి కుటుంబాలు ఎలా బతకాలి? అని ప్రశ్నించారు. రూ.3,900 వేతనంతో ఎలా బతకాలో చూపెట్టాలని నిలదీశారు. యూనియన్ల అనుబంధాలకతీతంగా వీఓఏలు ఐక్యంగా సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమ్మెకు గ్రామ సమాఖ్యలు కూడా మద్దతిస్తున్నాయన్నారు. వీఓఏల విషయంలో రాష్ట్ర సర్కారు మొండి వైఖరిని విడనాడాలని సూచించారు. గతంలో వీరి సమ్మెకు ప్రస్తుత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతో పాటు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలనీ, ఆన్‌లైన్ పనులు రద్దు చేయాలనీ, సెర్ప్ సంస్థ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మంత్రి ఎర్రబెల్లి జోక్యం చేసుకుని సమ్మె చేస్తున్న వీఓఏలతో చర్చలు జరపాలని కోరారు. ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ. రమ, భూపాల్, కె. ఈశ్వర్‌రావు, రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, ఎం. వెంకటేష్, ఐకేపీ వీఓఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, నగేష్, కోశాధికారి సుమలత, యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు రాములు, వెంకటయ్య, సరస్వతి, సీఐటీయూ నాయకులు జె. కుమారస్వామి, ఎ. సునీత, ఎస్ఎస్ఆర్ఎ ప్రసాద్, అజయ్‌బాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, హైదరాబాద్ సర్కిల్,
తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు & మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ
జిల్లా ఆసుపత్రి ఆవరణము, కింగ్ కోఠి, హైదరాబాద్-500001. ఫోన్ నెం. 040-35174292

స్వల్పకాలిక టెండర్ ప్రకటన నెం. 07/SE/TSMSIDC/Hyd.Cir/2023-24/ తేది: 22.05.2023

దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. 1. హైదరాబాద్, కోఠి, పాత సిహెచ్ఎఫ్‌డబ్ల్యు భవనము ఆవరణములో 125 కెవిఎ డిజి సెట్ అనుబంధ పనులతో పాటు సరఫరా మరియు స్థాపన. 2. హైదరాబాద్, కోఠి, పాత సిహెచ్ఎఫ్‌డబ్ల్యు భవనము ఆవరణములో 15 కెవిఎ యూపిఎస్ సరఫరా మరియు స్థాపన. 3. హైదరాబాద్, కోఠి, పాత సిహెచ్ఎఫ్‌డబ్ల్యు భవనము ఆవరణములో 250 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్ అనుబంధ పనులతో సరఫరా మరియు స్థాపన. 4. సికింద్రాబాద్, గాంధీ హాస్పిటల్‌లో ఓపిడి బ్లాక్-3 యొక్క 6వ అంతస్తు వద్ద స్కిల్ డెవలప్‌మెంట్ ల్యాబ్ కొరకు మౌలిక సదుపాయాలు కల్పించుట (మిగిలిన పని). 5. జోగులాంబ గద్వాల జిల్లా (3నెం.లు), వికారాబాద్ జిల్లా (2నెం.లు) మరియు నాగర్‌కర్నూల్ జిల్లా (2 నెం.లు)లో వివిధ ప్రదేశాల వద్ద సబ్ సెంటర్ బిల్డింగ్ నిర్మాణము. ఇతర వివరాలను వెబ్‌సైట్: www.tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- పర్యవేక్షక ఇంజనీర్

DIPR RO NO. 2153-PP/CL/ADVT/1/2023-24, Dt: 23.05.2023

రైట్..రైట్

(మొదటిపేజీ తరువాయి)

ట్రక్కులో ప్రయాణించారు. రాహుల్ కారు ఆపి..తన లారీలోకి ఎక్కటంతో..ఆ వాహనచోదకుడు ఆశ్చర్యపోయాడు. లారీలో కొద్దిదూరం ప్రయాణించాక..ఓ డాబా వద్ద లారీని ఆపి.. అక్కడ ఉన్న ట్రక్కు డ్రైవర్ల సమస్యల్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాహుల్ ప్రయాణానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

సోదరి ఇంటికి వెళ్తూ...

సిమ్లాలోని తన సోదరి ప్రియాంక ఇంటికి రాహుల్ వెళుతుండగా.. ఢిల్లీ-చండీగఢ్ జాతీయ రహదారిపై ట్రక్కులో ఎక్కి ప్రయాణించారు. హర్యానాలోని ముర్తాల్ నుంచి అంబాలా వరకు ట్రక్కులో ప్రయాణించిన రాహుల్... డ్రైవర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 'దేశవ్యాప్తంగా 90 లక్షల మంది లారీ డ్రైవర్లు ఉన్నారు. వారి మన్‌కీ బాత్‌ను రాహుల్ గాంధీ విన్నారు' అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. ఇక నెట్టింట్లో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూసిన నెటిజన్లు కామెంట్స్ చేశారు. 'మీరు అతనిని పార్లమెంటు నుంచి అనర్హులుగా ప్రకటించవచ్చు. కానీ ప్రజల హృదయాల నుంచి రాహుల్ ను ఎన్నటికీ అనర్హులుగా చేయలేరు' అని ట్విట్టర్ యూజర్ రాసుకొచ్చారు.

విక్రయ నోటీసు
మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ సోమేశ్వర నిలయం, 1వ అంతస్తు, హౌ.నం.6-3-841/46(ఎస్ఆర్‌టి-45), సిఐబి కాలనీ, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, ఇండియా.

ఇ-వేలం నోటీసు
దివాలా మరియు దివాలా కోడ్ 2016 కింద

నైడ్ ఆర్డర్ తేది 30 నవంబర్, 2018న గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ నియమించిన లిక్విడేటర్ రంగారావు దోరక్ష ద్వారా ఇ-వేలం ప్రక్రియ ద్వారా మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) ఆస్తుల విక్రయం కోసం నోటీసు
ఆసక్తిగల బిడ్డరు వేలం వివరాలను లో ఇ-వేలం వెబ్‌సైట్ www.bankauctions.in లో అప్‌లోడ్ చేసిన కంప్లీట్ ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌లో చూడవచ్చు.
ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా విక్రయం జరుగుతుంది (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో): www.bankauctions.in

వివరణ	విక్రయ పద్ధతి	తనిఖీ తేది	వేలం యొక్క తేది మరియు సమయం	రిజర్వు ధర (ఐఎస్ఆర్)	ఇఎమ్‌డి మొత్తం మరియు పత్రాల సమర్పణ గడువు	బిడ్ ఇంక్రిమెంటల్ విలువ
కంపెనీ మొత్తం	ప్రభావితం చేయు	15 జూన్, 2023న లేదా ముందు	21 జూన్, 2023న ఉ. 11.00 గం. నుండి మ. 1.00 గం. వరకు	రూ. 13.54 కోట్లు	(1) 19 జూన్, 2023న లేదా ముందు ఇఎమ్‌డి మొత్తం రూ.1.354 కోట్లు మరియు (2) 07 జూన్, 2023న లేదా ముందు పత్రాల సమర్పణ	రూ. 10 లక్షలు

1. ఇఎమ్‌డి ని ఖాతాలోకి చెల్లింపు ద్వారా లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయవచ్చు.
2. ఇ-వేలం "ఎక్కడ ఉంది" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఆధారం ఉంది" ద్వారా మాత్రమే.
3. ఆసక్తిగల దరఖాస్తుదారులు లో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని సూచించవచ్చు లేదా లిక్విడేటర్‌కు ఇ మెయిల్ చేయవచ్చు.
4. లిక్విడేటర్ ఏ సమయంలోనైనా ఇ-వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి హక్కు కలిగి ఉంటారు. ఎటువంటి కారణాలు చూపకుండా బిడ్‌లలో దేనినైనా తిరస్కరించే హక్కు అతనికి ఉంది.

ఇ-వేలం వివరాల కొరకు, శ్రీ. టి.జయప్రకాశ్ రెడ్డి, ఫోన్ నం.8142000064, ఇ మెయిల్: prakash@bankauctions.in లేదా లిక్విడేటర్ సంప్రదించవచ్చు. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించి బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించారు.

సం/- సిఏ రంగారావు దోరక్ష,
లిక్విడేటర్,
మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
ఐబిబిఐ రిజిస్ట్రేషన్ నం.: IBBI/IPA-001/IP-P00363/2017-18/10621
ఇ-మెయిల్ ఐడి: liquidator.srkal@gmail.com, సంప్రదించాల్సిన నం.: +91 9848025125

తేది: 23-05-2023
ప్రదేశం: హైదరాబాద్

నయా భూస్వాముల్ని తరిమికొట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని రెండు తీరప్రాంత గ్రామాల రైతుల స్థితిగతులను అధ్యయనం చేసే కరపత్రాన్ని సిద్ధం చేశారని అన్నారు. వ్యవసాయ సంబంధాలపై ఆయనకు లోతైన అవగాహన ఉందని అన్నారు. వ్యవసాయ రంగంలో చాలా ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులపై ఆయన అనేక నివేదికలు అందించారని తెలిపారు. ప్రతి ప్రాంత భౌగోళిక లక్షణాలను అర్థం చేసుకోవడానికి సుందరయ్య అనేక మ్యాప్‌లను కూడా సేకరించారని అన్నారు. రైతు ఉద్యమం, వ్యవసాయ పరిస్థితులు అర్థం చేసుకోవడం, ప్రభుత్వ విధానాలు వంటి పరిశోధనలకు సహకరించే విధంగా 2014లో ఈ ట్రస్ట్ ను ప్రారంభించామని ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ డైరెక్టర్ బోర్డు సభ్యులు హన్నన్ మొల్లా, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో క్లోవర్‌టెక్స్ జీసీసీ సెంటర్

- కేటీఆర్‌తో ఫౌండర్ సీఈఓ క్షితిజ్‌కుమార్ సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లైఫ్ సైన్సెస్ పరిశ్రమకు సంబంధించిన సైంటిఫిక్ క్లౌడ్ కంప్యూటింగ్‌లో స్పెషలిస్టు అయినా క్లోవర్ టెక్స్ తమ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ క్షితిజ్‌కుమార్ అనంతరం ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ అమెరికాలోని బోస్టన్ హెడ్ క్వార్టర్స్ తర్వాత హైదరాబాద్‌లో రూ.100కోట్ల పెట్టుబడితో జీసీసీని ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే మొదటిదని అన్నారు. ఏడాదిలో 150మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అడ్వాన్స్ బయోఫార్మాటిక్స్, బిగ్ డేటా అనాలసిస్ చేయడమే లక్ష్యంగా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. లైఫ్ సైన్సెస్, ఫార్మాసిటికల్ రంగాల్లో డిజిటలైజేషన్ లక్ష్యంగా ప్రపంచమంతా 'హెల్త్-టెక్ మెక్కా' వైపు అడుగులేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి ఎం నాగప్పన్, సమ్మిట్ కన్సల్టింగ్ సర్వీసెస్ సీఈఓ సందీప్‌శర్మ పాల్గొన్నారు.

మరో రెండు కంపెనీలు

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మరో రెండు కంపెనీలు ముందుకొచ్చాయి. ఎంటర్‌ప్రైజ్, లెవెల్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సర్వీసెస్, సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న గ్రిడ్ డైనమిక్స్ కంపెనీకి సంబంధించిన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నది. జీరో ఎమిషన్ వెహికిల్ రీసెర్చ్ అండ్ నాలెడ్జ్ ఎక్స్ఛేంజిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో కాలిఫోర్నియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం రెండేండ్ల పాటు కొనసాగనుంది.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'దరె హౌస్', నం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001.
బ్రాంచి చిరునామా: 102, 1వ అంతస్తు, మంధన టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500016.

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/ తాకట్టుదారులైన మీరు, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై కంపెనీ చట్టపరమైన చర్యలు తీసుకొంటుందని ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది మరియు మీకు చట్టం యొక్క 13(2) క్రింద నోటీసును అక్నాలెడ్జ్‌మెంట్ ద్యూతో రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినది. కాని అది డెలివరీ కాకుండానే వెనుదిరిగినది. అందుకు, మిమ్ములను కోరునది ఏమనగా, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా వాటిపై వడ్డీతో సదరు ఖాతా పై పేర్కొన్న బకాయి రుణ మొత్తాలను చెల్లించవలసిందిగా కోరిన నోటీసును తీసుకోవలసిందిగా కోరబడుచున్నది. విఫలం చెందిన, ఏదైతే, వడ్డీలు& ఖర్చులతో దాని బకాయిలను రియలైజ్‌చేయుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీను స్వాధీనంచేసుకొనుట ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద దీని హక్కులను వినియోగించుకొని మీపై చర్యలు తీసుకోబడుతాయి. కంపెనీకి అందుబాటులోగల ఏదేని ఇత అంశాలకు పక్షపాతంలేకుండా మీ చిరునామాకు ఈ నోటీసు మీకు పంపబడినదని తెలియజేయుట అవసరంలేదని భావిస్తున్నాము.

క్ర.సం.	రుణ ఖాతా నం.& రుణగ్రహీతల పేరు& చిరునామా	రుణ మొత్తాలు	డిమాండ్ నోటీసు తేదీ& బకాయి మొత్తాలు
1.	రుణ ఖాతా నం.లు : X0HEHYD00000964254, X0HEHYD00001055083, X0HEHYD00001371527 & X0HEHYD00001744517 :- సుబాష్ రెడ్డి మోతాదు (దరఖాస్తుదారు), ప్లాట్ నం.140, 141, మీనాక్షి ఎస్టేట్స్, సుచిత్ర × రోడ్స్, ఖుత్బుల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500053. 2. సుబాష్ రెడ్డి మోతాదు (దరఖాస్తుదారు), ప్లాట్ నం.140, 141, మీనాక్షి ఎస్టేట్స్, ఎన్‌హెచ్-7 రోడ్, జీడిమెట్ల గ్రామం, ఓం బిల్డ్స్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500053. 3. పద్మ లత మోతాదు (సహ-అభ్యర్థి), ప్లాట్ నం.140, 141, మీనాక్షి ఎస్టేట్స్, సుచిత్ర × రోడ్స్, ఖుత్బుల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500053. 4. పద్మ లత మోతాదు (సహ-అభ్యర్థి), ప్లాట్ నం.140, 141, మీనాక్షి ఎస్టేట్స్, ఎన్‌హెచ్-7 రోడ్, జీడిమెట్ల గ్రామం, ఓం బిల్డ్స్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500053. 5. సుభోదయ కమ్యూనికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (సహ-అభ్యర్థి), ప్లాట్ నం.71 బి/ ఎస్, ఓం బిల్డ్స్, శ్రీ తరంగి రెసిడెన్సీ, ఫీల్డ్ కాలనీ, జీడిమెట్ల గ్రామం, హైదరాబాద్-ఎస్-500053.	Rs.45,00,000/-, Rs.35,00,000/-, Rs.1,50,00,000/- & Rs.20,00,000/-	09.05.2023 & 09.05.2023 నాటికి రూ.81,69,761/- దానిపై వడ్డీతోసహా.
	ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: ఆస్తి నం.1: రంగారెడ్డి జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా, ఖుత్బుల్లాపూర్ సబ్-జిల్లా, జిహెచ్ఎంసి ఖుత్బుల్లాపూర్ సర్కిల్, మండలం ఖుత్బుల్లాపూర్, జీడిమెట్ల గ్రామం, మీనాక్షి ఎస్టేట్స్ వద్దగల సర్వే నం.లు57,58,59&60లో ప్లాట్ నం.లు140&141 పై పూర్తి విస్తీర్ణం: 403.33చ.గ.లు లేదా 337.18చ.మీ.లు, ఆర్‌సిసి పూర్తి ప్లింత్ ఏరియా 7200చ.అ.లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో 3600చ.అ.లు మరియు మొదటి అంతస్తులో 3600చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇంటి నం.10-140& 141 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.142, దక్షిణం: 30 వెడల్పు రోడ్డు, తూర్పు: 40 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.లు 138& 139. ఆస్తి నం.2: రంగారెడ్డి జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా, ఖుత్బుల్లాపూర్ సబ్-జిల్లా, జిహెచ్ఎంసి ఖుత్బుల్లాపూర్ సర్కిల్, మండలం ఖుత్బుల్లాపూర్, సూరారంగ్రామం, వద్దగల సర్వే నం.111 లో 235.0చ.గ.లు లేదా 196.46చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.18 పై 4753.68చ.అ.ల ఆర్‌సిసి పూర్తి ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 734.25చ.అ.లు, మొదటి అంతస్తులో 1339.81చ.అ.లు, రెండవ అంతస్తులో 1339.81చ.అ.లు & మూడవ అంతస్తులో 1339.81చ.అ.లు ప్లింత్ ఏరియాతో ఇంటి నం.02-020/1 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.24, దక్షిణం: సూరారం గ్రామ రోడ్డు, తూర్పు: 20 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.19. ఆస్తి నం.3: రంగారెడ్డి జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా, మేడ్చల్ సబ్-జిల్లా, జిహెచ్ఎంసి ఖుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, జీడిమెట్ల గ్రామం, సెవెన్ హిల్స్ వద్దగల 266.66చ.గ.లు లేదా 222.22చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.67,68&69, బ్లాక్ నం.10 లో ప్లాట్ నం.71 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: షాపింగ్ సైట్, దక్షిణం: ప్లాట్ నం.70, తూర్పు: 40 వెడల్పు రోడ్డు, పడమర: పార్క్		
2.	రుణ ఖాతా నం.లు: X0HEHYD00002837166 :- రామ్ సెల్వరాజన్ వెంకటేశ్ (దరఖాస్తుదారు), 1-5-549, సూర్య నగర్ కాలనీ, అయ్యప్ప నగర్, బొల్లారం, కెవి రంగారెడ్డి, తెలంగాణ-ఎస్-500010. 2. కంభోతు మాధవి (సహ-అభ్యర్థి), 1-5-549, సూర్య నగర్ కాలనీ, అయ్యప్ప నగర్, బొల్లారం, కెవి రంగారెడ్డి, తెలంగాణ-ఎస్-500010. 3. శీలా సెల్వరాజ్ (సహ-అభ్యర్థి), 1-5-549, సూర్య నగర్ కాలనీ, అయ్యప్ప నగర్, బొల్లారం, కెవి రంగారెడ్డి, తెలంగాణ-ఎస్-500010. 4. మెసర్స్ మహీంద్రా ఎక్స్‌పోర్ట్స్& లాజిస్టిక్స్ (సహ-అభ్యర్థి), ప్లాట్ నం.22/22ఎ, షాపు నం.105, ఏపిఐఐసి కాలనీ, ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, కె.వి.రెసిడెన్సీ, తెలంగాణ-ఎస్-500072.	Rs. 38,00,000/-	09.05.2023 & 09.05.2023 నాటికి రూ.38,64,430/- దానిపై తదుపరి వడ్డీతోసహా.
	ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ మండలంగా కొత్తగా ఏర్పాటైన రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ గ్రామం, పాత అల్వాల్, జొన్నబండ వద్దగల పూర్తి ప్లింత్ ఏరియా2000చ.అ.లు, 1000చ.అ.ల నిర్మాణ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్, 126.00చ.గ.లు లేదా 105.33చ.మీ. విస్తీర్ణంతో సర్వే నం.38 లో ప్లాట్ నం.51-ఎ పార్ట్ పై నివాసిత ఇంటి నం.5-549 [illegible]		
3.	రుణ ఖాతా నం.లు: HE01HYD00000008809, HE01HYR00000017399, HE01ILE00000030827, X0HEHYD00002550399 & X0HEHYD00003195023 :- [illegible]	Rs.30,00,000/-, Rs.26,00,000/-, Rs.30,00,000/-, Rs.40,00,000/- & Rs.31,00,000/-	09.05.2023 & 09.05.2023 నాటికి రూ.1,41,48,649/- దానిపై వడ్డీతోసహా.
	ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: [illegible]		
4.	లోన్ ఖాతా నం.: X0HEHYD00003344209 :- [illegible]	Rs. 37,06,284.86	09.05.2023 & 09.05.2023 నాటికి రూ.43,52,397/- దానిపై వడ్డీతోసహా.
	ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: [illegible]		
5.	లోన్ ఖాతా నం.: X0HEHYD00002947067 & X0HEHYD00004800689 :- [illegible]	Rs. 78,00,000/- & Rs. 32,00,000/-	09.05.2023 & 09.05.2023 నాటికి రూ.1,04,29,061/- దానిపై వడ్డీతోసహా.
	ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: [illegible]		
6.	లోన్ ఖాతా నం.: X0HEHYD00002094153 :- [illegible]	Rs. 50,00,000/-	09.05.2023 & 09.05.2023 నాటికి రూ.41,48,186/- దానిపై వడ్డీతోసహా.
	ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: [illegible]		

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24.05.2023
సం/- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

26 నుంచి డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాలు

- హైదరాబాద్‌లోని ఎస్వీకేలో 28 వరకు నిర్వహణ
- పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) కేంద్ర కమిటీ సమావేశాలు ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు మూడురోజులపాటు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే)లో జరగనున్నాయి. ఈ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంబంధిత వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26న విద్య, ఉపాధి, పర్యావరణం అంశాలపై సెమినార్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సెమినార్‌కు డీవైఎఫ్ఐ అఖిల భారత కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హాజరవుతారని వివరించారు. ఈనెల 27,28 తేదీల్లో డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని అన్నారు. ఈ సమా వేశాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి యువజన సంఘం నాయకులు హాజరవుతారని చెప్పారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఉన్న ఉద్యోగాలనే తొలగిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు యువతను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించకుండా దేశ యువతలో మతోన్మాద విషబీజాలు నాటుతూ విద్వేషాలను రెచ్చగొడుతున్నదని అన్నారు. అందరికీ విద్య ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండీ జావేద్, నాయకులు శివ, రఘు, శ్రీమాన్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో పదోన్నతులు కల్పించండి

- ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌కు ట్రెసా విజ్ఞప్తి
- వీఆర్ఏల రెగ్యులరైజేషన్‌పై కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెవెన్యూ శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్లు, ఇతర కేడర్ల పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ట్రెసా ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూ ముఖ్యకార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వడానికి ప్రభుత్వ నిర్ణయంపట్ల కతజ్ఞతలు తెలిపారు.

ట్రెసా నాయకులు రిప్రెసెంట్ చేసిన అంశాలపై మిట్టల్ సానుకూలంగా స్పందించి సీఎం దష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా అన్ని కేడర్ల ప్రమోషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమణ్‌రెడ్డి, సైదులు, వీఆర్ఏ జేఏసీ నాయకులు రమేష్‌బహదూర్, ఉమామహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

kaveri seed company limited
kaveri seeds®

STATEMENT OF AUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31 MARCH 2023

(Rs In Lakhs)

S. No	Particulars	Quarter Ended			Year Ended	
		31-03-2023	31-12-2022	31-03-2022	31-03-2023	31-03-2022
		Audited (Refer Note 6)	Unaudited	Audited (Refer Note 6)	Audited	Audited
1	Total Income from Operations	7,368.08	14,400.39	6,658.43	1,07,035.53	96,998.16
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(1,424.95)	3,988.44	(1,233.50)	28,589.44	22,275.19
3	Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	(1,424.95)	3,988.44	(1,233.50)	28,589.44	22,275.19
4	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	(1,589.19)	3,815.33	(1,182.31)	27,264.49	21,279.68
	Attributable to:					
	Equity Share Holders of the Company	(1,548.94)	3,809.32	(1,176.95)	27,172.55	21,245.19
	Non Controlling Interest	(40.25)	6.01	(5.36)	91.94	34.49
5	Total Comprehensive Income for the period	(1,589.77)	2,283.14	(1,069.83)	26,077.63	20,575.75
	Attributable to:					
	Equity Share Holders of the Company	(1,548.82)	2,277.13	(1,064.30)	25,985.49	20,540.79
	Non Controlling Interest	(40.95)	6.01	(5.53)	92.14	34.96
6	Equity Share Capital	1,118.44	1,118.44	1,166.43	1,118.44	1,166.43
7	Reserve (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	1,35,387.29	1,26,910.00
8	Earnings Per Share (of Rs.2/- each) (*not annualised):					
	Basic (Rs.)	(2.25)*	7.42*	(2.01)*	47.89	36.37
	Diluted (Rs.)	(2.25)*	7.42*	(2.01)*	47.89	36.37

Additional Information related to Standalone Financial Results

(Rs In Lakhs)

S. No	Particulars	Quarter Ended			Year Ended	
		31-03-2023	31-12-2022	31-03-2022	31-03-2023	31-03-2022
		Audited (Refer Note 6)	Unaudited	Audited (Refer Note 6)	Audited	Audited
1	Total Income from Operations	6,063.87	12,348.81	5,455.75	1,00,056.43	91,500.02
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(1,202.26)	3,888.01	(1,254.28)	27,725.43	21,818.04
3	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	(1,388.87)	3,753.87	(1,309.04)	26,704.45	20,890.31

NOTES:

1 The above is an extract of the detailed format of quarterly financial results filed with the Stock Exchanges under 33 of the SEBI (Listing and disclosure requirements) Regulations, 2015. The full format of the quarterly financial results are available on the company's website: www.kaveriseeds.in and also in NSE & BSE websites.

2 The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company in their respective meetings held on May 23rd, 2023.

3 The company and its subsidiaries are engaged in the business of sale of Seeds & Micronutrients and there are no other reportable segments under Ind AS 108 "Operating Segments".

5 In respect of one of the Subsidiary Company, the accumulated losses incurred of Rs. 531.34 Lakhs on March 31, 2023 (31.03.2022: Rs. 534.81 Lakhs) have resulted in the negative net worth of Rs. 489.41 lakhs (31.03.2022: Rs. 492.88 Lakhs). The Subsidiary's current liabilities, as on 31.03.2023, exceed its current assets by Rs. 523.51 Lakhs (31.03.2022: Rs. 527.01 Lakhs) and turnover during the quarter and year ended March 31, 2023 is Rs. NIL (FY 2021-22: Rs. NIL). Due to the lack of working capital required the operations of the Subsidiary Company have been substantially curtailed and its ability to continue as a going concern is solely dependent upon the infusion of funds for its operations.

6 The figures for quarter ended March 31, 2023 and March 31, 2022 are the balancing figures between audited figures in respect of the full financial year up to March 31, 2023 and March 31, 2022 respectively and unaudited published year to date figures up to December 31, 2022 and December 31, 2021 respectively.

By Order of the Board
for kaveri seed company limited
Sd/-
G.V. Bhaskar Rao
Managing Director

Place : Secunderabad
Date : 23-05-2023

Regd. Off: 513B, 5th Floor, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003, Telangana, India. CIN: L01120TG1986PLC006728 www.kaveriseeds.in

Size: 16 x 25 Cms

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	అబ్దుల్ మస్సన్ బవాజర్/ అబ్దుల్ మాలిక్ మాక్సుద్ బవాజర్ LBHYD00001845855	లాంగర్‌హౌస్, హైదరాబాద్, ఆం.ప్ర వద్దగల 168.00చ.గ.లు లేదా 141 చ.మీ.ల విస్తీర్ణపు మున్సిపల్ నెం.9-1-224/ఏ/13 కలిగిన ఇంటి ఆస్తి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: రోడ్ 25అ.వెడల్పు, దక్షిణం:పొరుగువారి ఇల్లు, తూర్పు పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్ 20అ.వెడల్పు/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 18.05.2023	17.01.2023 Rs. 1,10,97, 830.00/-	హైదరాబాద్
2.	బొమ్మిరెడ్డి నరేంద్ర రెడ్డి/ కల్పనదేవి బొమ్మిరెడ్డి LBVPM00003613396/ LBVPM00003613405/ LBVPM00005192055	ఆస్తి యొక్క షెడ్యూలు: మణికొండజాగీర్ గ్రామం & జి.పి. రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆం.ప్ర వద్దగల సర్వేనెం.లు 264/ఇ మరియు 264/ఏఏ (పార్ట్)లోని 816చ.గ.లకు గాను 30చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్‌తోసహా) 1295చ.అ.ల ప్లింత్ ఏరియాతో ప్లాట్ నెం.12, 13 & 14పైగల "సైప్రెస్ గ్రాండ్"గా తెలిసిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.503 మొత్తం మరియు ప్లాట్ నెం.12 సరిహద్దులు & ప్లాట్ నెం.13 సరిహద్దులు: ఉత్తరం: 20అ.వె.రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.12, దక్షిణం: ప్లాట్‌నెం.13, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: ప్లాట్ నెం.4, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 12అ.వె.రోడ్, పడమర: 12అ.వె.రోడ్. ప్లాట్ నెం.4 సరిహద్దులు: ఉత్తరం: 20అ.వె.రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.1, తూర్పు: 12అ.వె.రోడ్; పడమర: ప్లాట్ నెం.12. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 18.05.2023	17.01.2023 Rs. 19,36,675.00/-	విశాఖపట్నం

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: మే 24, 2023
ప్రదేశం: హైదరాబాద్ & రంగారెడ్డి
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఎండా.. వానా

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పెరిగిన ఉష్ణోగ్రతలు

- ఈసాల తక్కళ్లపల్లిలో 44.7 డిగ్రీల ఎండ
- దక్షిణ, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు
- జనగామ జిల్లా రఘునాథపల్లిలో 3.98 సెంటీమీటర్ల వర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితి అలాగే కొనసాగుతున్నది. పొద్దంతా భానుడు తన ప్రతాపాన్ని చూపుతుండగా..రాత్రి పూట వరుణుడు వర్షాన్ని ఝులిపిస్తున్నాడు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మళ్లీ ఎండ తీవ్రత పెరుగుతున్నది. కిందటి రోజుతో పోల్చితే ఒక డిగ్రీ మేర ఉష్ణోగ్రతలు పెరిగాయి. పెద్దపల్లి జిల్లా ఈసాల తక్కళ్లపల్లిలో అత్యధికంగా 44.7 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. పెద్దపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఆ జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైనే నమోదయ్యాయి. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వచ్చే ఐదు రోజులకు సంబంధించి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు(గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో) వర్షం పడే సూచనలున్నట్టు తెలిపింది. రాబోయే 48 గంటల పాటు హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై స్వల్ప ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశాలున్నాయి.

65 ప్రాంతాల్లో వర్షం

రాష్ట్రంలో మంగళవారం రాత్రి 10 గంటల వరకు 65 ప్రాంతాల్లో వర్షం పడింది. పది చోట్ల మోస్తరు వర్షపాతం నమోదైంది. జనగామ జిల్లా రఘునాథపల్లిలో అత్యధికంగా 3.98 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులు వీచాయి. నల్లగొండ జిల్లా చండూరు మండలంలో పలు చోట్ల వడగండ్ల వాన పడింది.

38.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇప్పటి వరకూ 38.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్‌తో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గత సీజన్ కన్నా ఇప్పుడు 10 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేసినట్టు తెలిపారు. భారత ఆహార సంస్థ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు. ఇదే అంశంపై బుధవారం జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు చెప్పారు. కొనుగోళ్లు పూర్తి చేసిన 400కు పైగా కేంద్రాలను మూసివేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు పౌరసరఫరాల సంస్థ జీఎం రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో 885 ర్యాంకుతో ప్రణయ్‌కుమార్

షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ అభినందన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మొట్టమొదటి సారిగా సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరై 885 ర్యాంకు సాధించిన కొయ్యాడ ప్రణయ్ కుమార్‌కు రాష్ట్ర షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ డైరెక్టర్ చౌడారపు శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. అత్యంత పేదరికంతో జీవిస్తున్న అతడి తల్లిదండ్రులు పట్టుదలతో తమ కొడుకును చదివించారని తెలిపారు.2021-22 సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన ఎంట్రెన్స్ ద్వారా ఎంపికై సీ శాట్‌కు శిక్షణ పొందారని పేర్కొన్నారు. ప్రణయ్ కుమార్ సాధించిన ర్యాంకుతో స్టడీ సర్కిల్‌కు గొప్ప కీర్తి వచ్చిందని తెలిపారు.

MEGHA DEGREE COLLEGE FOR WOMEN
Affiliated to Osmania University
ECIL, Hyderabad. Ph: 6281-110370
WANTED FACULTY
The applications are invited from the PG candidates having atleast 55% of marks in the concerned subjects from a recognised university.
- COMPUTER SCIENCE - COMMERCE - SANSKRIT
- MATHEMATICS - ENGLISH - HINDI
Interested candidates should send resumes to meghacollege1@gmail.com

PRAGATHI DEGREE COLLEGE FOR WOMEN
(Affiliated to OU) DILSUKHNAGAR, HYD-60. Ph: 934 778 1612
WANTED FACULTY
The applications are invited from the PG candidates having atleast 55% of marks in the concerned subjects from a recognised university.
- COMPUTER SCIENCE - COMMERCE - BBA - SANSKRIT
- MICRO BIOLOGY - NUTRITION - ENGLISH - ARABIC
- STATISTICS - ZOOLOGY - HINDI
Interested candidates should send resumes to pdcfws@gmail.com

కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రపంచానికే పాఠాలు

- అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ ప్రశంసలు
- కేటీఆర్‌తో అనుభవాలు పంచుకున్న ప్రతినిధులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుకు అవార్డును అందించిన అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ ప్రెసిడెంట్ మరియా సి లెమన్ ప్రాజెక్టుపై ప్రశంసలు కురిపించారు. ఆ సంస్థ ప్రతినిధులు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించారు. అమెరికాలోని నేవెడా రాష్ట్రంలో సోమవారం ప్రారంభమైన ప్రపంచ ఎన్విరాన్మెంటల్, వాటర్ రిసోర్స్ కాంగ్రెస్ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన తర్వాత అమెరికన్ సివిల్ సొసైటీ ఆఫ్ ఇంజనీర్స్ సీనియర్ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించిన సందర్భంగా తమ అనుభవాలను పంచుకున్నారు. అమెరికన్ సొసైటీ అఫ్ సివిల్ ఇంజనీర్స్ తదుపరి ప్రెసిడెంట్ షిరిల్ క్లార్క్ కాళేశ్వరం ప్రాజెక్టు అత్యద్భుతమని పొగిడారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లోని గొప్ప మార్పు వచ్చిందని అన్నారు. ఒక హైడ్రాలిక్ ఇంజనీర్‌గా వాటర్‌ను 500 మీటర్ల సముద్రమట్టానికిపైగా తీసుకురావడం ఊహకు అందని గొప్ప ఆలోచన అని అన్నారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ డైరెక్టర్ బ్రయాన్ పర్సన్స్ కాళేశ్వరం గురించి మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాగునీటిని సంతప్త స్థాయికి ఉపయోగించుకోవడమనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాలు అని, తెలంగాణ ఈ దిశగా ఇతర దేశాలకు ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని అన్నారు.

నాడు ఎత్తేయమన్నారు.. నేడు ధర్నాలకు దిగారు

- బీజేపీ, కాంగ్రెస్‌పై బీఆర్ఎఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి
- అశాస్త్రీయ 111 జీవోను ఎత్తేయడం హర్షణీయం...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో జీవో 111 ను ఎత్తివేయాలని కోరిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇప్పుడెందుకు యాగీ చేస్తున్నాయని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజిత్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం సచివాలయంలో సీఎం కేసీఆర్ ను జీవో 111 ప్రభావిత ప్రాంత ప్రజా ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సచివాలయం మీడియా పాయింట్ లో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి 50 ఏండ్లకు సరిపడా నీళ్లిచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. 2019 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జీవో 111 నుఎత్తివేస్తామని ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారన్నారు.

NETTLINX
YOUR POWER TO COMMUNICATE
NETTLINX LIMITED, # 5-9-22, Flat No. 303, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad-500 063, Telangana, India. Tel: 23232200, Fax: +91-40-23231610
E-mail: secretarial@nettlinx.org
Website: www.nettlinx.com
CIN Number: L67120TG1994PLC016930

ప్రకటన

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29లోని నియమాలను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ అంశాలను పరిగణించుటకు, ఆమోదించుటకు& రికార్డుపై తీసుకొనుటకు సంబంధించి హైదరాబాద్ వద్ద మంగళవారం, 30 మే, 223న సా.04.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. 1. 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు 2. ఇతర అంశాల ఆమోదంతోసహా ఆడిట్ రిపోర్టును గమనించుటకు
ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.Nettlinx.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్, బిఎస్ఇ లిమిటెడ్, ఎంఎస్ఇఐ లిమిటెడ్ వెబ్‌సైట్: www.msei.in పై కూడా అందుబాటులో ఉంటాయి.

For M/s. NETTLINX LIMITED
సం/- సాయిరామ్ గండికోట
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 23-05-2023

SOUTH INDIAN Bank
ఎదులబాద్ బ్రాంచ్, డోర్ నెం.10-132/2, మల్రెడ్డిగూడెం గ్రామం, ఘట్కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
Email Id - br0742@sib.co.in

బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయుటకు రుణగ్రహీతను కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందు మూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడ అలాగే"& "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" ఇచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను క్రింది సంతకందారులు నిర్వహిస్తారు. **రుణగ్రహీత జవాజీ అంజనేయులు, బంగారు రుణ ఖాతా నెంబరు: 0742653000047159 కొరకు 31-05-2023న మ.12.00గం.ల నుండి మ.03.00గం.ల** వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ ద్వారా వేలం నిర్వహించబడును
మరింత సమాచారం కొరకు దయచేసి ఆక్షన్ టైగర్‌పై సంప్రదించండి: **6359575981/ 9023724780**

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

GENESIS IBRC INDIA LIMITED

CIN: L72200AP1985PLC041126
Regd. Office: Survey No. 241/2 & 389/2, Dwaraka Tirumala Road, Denduluru West Godavari Andhra Pradesh 534432

31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥నికి	
	31.03.2023 Audited	31.12.2022 Un-Audited	31.03.2022 Audited	31.03.2023 Audited	31.03.2022 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	-	-	-	-	-
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	(5.42)	(2.34)	(2.55)	(13.74)	(11.67)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(5.42)	(2.34)	(2.55)	(13.74)	(11.67)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(5.42)	(2.34)	(2.55)	(13.74)	(11.67)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(5.42)	(2.34)	(2.55)	(13.74)	(11.67)
ఈక్విటీ వాటా మూలధనం	1,300.00	1,300.00	1,300.00	1,300.00	1,300.00
వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/-చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ :	(0.0400)	(0.0200)	(0.0200)	(0.1100)	(0.0900)
డైల్యూటెడ్ :	(0.0400)	(0.0200)	(0.0200)	(0.1100)	(0.0900)

గమనికలు:
1) ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 22 మే, 2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజ్‌లతో దాఖలుచేసిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరించిన ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.genesisiil.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.

For Genesis IBRC India Limited
సం/-
కె.బాలక్రిష్ణ
పూర్తికాలిక డైరెక్టర్,
DIN: 09220541
తేది: 22-05-2023
ప్రదేశం: హైదరాబాద్

Chola — Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: నెం.2, 'డేర్ హౌస్', 1వ అంతస్తు, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్డు, చెన్నై-600001
బ్రాంచ్ ఆఫీసు: బ్రాంచ్ ఆఫీసు: చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, చిరునామా: నెం.102, 1వ అంతస్తు, మంధన టవర్స్, 7-1-59/2, 59/6, అమీర్‌పేట్, హైదరాబాద్-500016.సంప్రదించవాల్సిన నెంబర్: శ్రీ దీకొండ సురేష్ కుమార్, మొబైల్: 98666 99104
బ్రాంచ్ ఆఫీసు: చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 1వ అంతస్తు, రుక్మిణి చాంబర్స్, ఇ.నెం.1-13-405/సి, వినాయక నగర్, నిజామాబాద్, తెలంగాణ-503001

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తాకట్టుదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అవి ఇకమీదట **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా** పేర్కొనబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర. సం	ఖాతా నెం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తాకట్టుదారుల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ఆస్తి /ఆస్తుల వివరణ	రిజర్వు ధర / ధరావత్తు / వేలం పెంపుదల మొత్తం
1	**రుణ ఖాతా నెం.. X0HEHYD00001726930 :-** 1. చాక్లెట్ బాయ్ గ్రూప్, 2. వరకంరామ్ ఉదయన్ రెడ్డి, ఇద్దరి నివాసం: ప్లాట్ నెం.3-ఏ నవోదయ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, సావిత్రి ఆశీర్వాద్ బిల్డింగ్, రోడ్ నెం.3, బంజారా, ఖైరతాబాద్, తెలంగాణ-500034. 3. వరకాంతం కలహర్ రెడ్డి, తండ్రి వరకంతం రమేష్ చందర్ రెడ్డి, 4. వరకంతం రమేష్ చందర్ రెడ్డి, తండ్రి వరకాంతం రామచంద్రారెడ్డి, ఇద్దరు నివాసం: 2-2-14/డి/ఏ, డిడి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500007.	13-10-2022 & Rs. 37,16,543/- as on 13-10-2022	పోతినమైలయ్యపాలెం గ్రామం, విశాఖపట్నం జిల్లా యొక్క సర్వే నెం.5/1 (గ్రౌండ్ ఫ్లోర్ 1128చ.అ.లు, మొదటి అంతస్తు 1128చ.అ.ల)లో 233.33చ.గ.ల విస్తీర్ణపు స్థలంపై 635.19చ.అ.ల నిర్మితమైన ఏరియాతో రత్నాగిరి హెచ్‌బికాలనీలో పంచాయతీ డోర్ నెం.14-46 (అసెస్‌మెంట్ నెం.439) యొక్క ఎంబజి ఇంటి నెం.438 ఆస్తి యొక్క టైటిల్ మొత్తం భాగం మరియు సరిహద్దులు: **యూనిట్ సరిహద్దులు:** ఉత్తరం: 80' వెడల్పురోడ్, దక్షిణం: ఇ.నెం.ఎంబజి-441, తూర్పు: ఇ.నెం.ఎంబజి-437, పడమర: ఇ.నెం.ఎంబజి-439.	Rs.2,27,00,000/- / Rs.22,70,000/- / Rs.1,00,000/-
2	**రుణ ఖాతా నెం., HE01HYD00000020649 :-** 1. ఫైసల్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ (దరఖాస్తుదారు), 10-2-347/11, ఫ్లాట్ నెం.301, మార్స్ అవెన్యూ అప్ట్స్, విజయనగర్ కాలనీ, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర హైదరాబాద్ తెలంగాణ-500057. 2. ఫైసల్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ (దరఖాస్తుదారు), ఫ్లాట్ నం.1603, 16వ అంతస్తు, సి బ్లాక్, హెచ్.నెం.8-1-328/1 మరియు 8-1-328/1/2, ఆత్మగ్లస్ సత్వ, షేక్‌పేట్ గ్రామం, టోలిచౌకి, హైదరాబాద్-500008. 3. అమనిజారా (సహ-దరఖాస్తుదారు),10-2-347111, ఫ్లాట్ నం.301, మార్స్ అవెన్యూ అప్ట్స్, విజయనగర్ కాలనీ, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500057. 4. అమనిజారా (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నం. 1603, 16వ అంతస్తు, సి బ్లాక్, హెచ్.నెం. 8-1-328/1 మరియు 8-1-328/1/2, ఆత్మగ్లస్ సత్వ, షేక్‌పేట్ విలేజ్, టోలిచౌకి, హైదరాబాద్ 500008. 5.ఖాదర్ జ్యువెలర్స్ (సహ-దరఖాస్తుదారు), 10-2-347/11, ఫ్లాట్ నెం 301, మార్స్ అవెన్యూ అప్ట్స్, విజయనగర్ కాలనీ, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర, హైదరాబాద్ తెలంగాణ 500057. 6.ఖాదర్ జ్యువెలర్స్ (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నం.1603, 16వ అంతస్తు, సి బ్లాక్, హెచ్.నెం.8-1-328/1 మరియు 8-1-328/1/2, ఆత్మగ్లస్ సత్వ, షేక్‌పేట్ విలేజ్, టోలిచౌకి, హైదరాబాద్ 500008. 7. అమని కోచర్ (సహ-దరఖాస్తుదారు), 10-2-347/11, ఫ్లాట్ నెం. 301, మార్స్ అవెన్యూ అప్ట్స్, విజయనగర్ కాలనీ సీరాసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ తెలంగాణ 500057. 8. అమనీ కోచర్ (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.1603, 16వ అంతస్తు, సి బ్లాక్, హెచ్.నెం.8-1- 328/1 మరియు 8- 1-328/1/2, ఆత్మగ్లస్ సత్వ, షేక్‌పేట్ విలేజ్, టోలిచౌకి, హైదరాబాద్-500008.	08-02-2023 & Rs. 1,64,51,533/- as on 07-02-2023	షేక్‌పేట్ గ్రామం, టోలిచౌకి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్దగల బ్లాక్ నెం.13, టి.ఎస్.నెం.30, సర్వే నెం.72(పాతది)లో 21185చ.గ.లకుగాను 47.08చ.గ.ల విడదీయలేని భాగంతో ప్రాజెక్టులో ఒక కోనుగోలు కార్ పార్కింగ్‌తోనహా 2245చ.అ.ల సూపర్‌బిల్టప్ ఏరియాగల సలార్‌పూరియా & సత్వా గ్రూప్‌చే ప్రమోట్‌చేసిన ఉమ్మడి ప్రాజెక్టు మాగ్నస్‌గా తెలిసిన ప్రాజెక్టులో ఇ.నెం.8-1-328/1/2గల మున్సిపల్ ఆవరణగల మాగ్నస్‌గా తెలిసిన బిల్డింగ్ (న్యూ మున్సిపల్ నెం.8-1-328/1 & 1/2/సి-1603) యొక్క 16వ అంతస్తులోని బ్లాక్ సిలోని (పిటిఐఎన్ 1185500264), ఫ్లాట్‌నెం.1603 మొత్తం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.1602, తూర్పు: కారిడార్& ఫ్లాట్ నెం.1604, పడమర: ఒపెన్ టు స్కై.	Rs.2,57,00,000/- / Rs.25,70,000/- / Rs.1,00,000/-
3	**రుణ ఖాతా నెం.. X0HEHYD00002270522 :-** 1. వినయ్ కుమార్ వేదాంతం, తండ్రి వి.ప్రభాకర్, 2. వేదాంతం లత, భర్త వి.ప్రభాకర్, 3. శ్రీ వెంకటేశ్వర కిరణా జనరల్ స్టోర్, అందరి నివాసం: ఇ.నెం.4-55, ఆర్టీసీ కాలనీ, చెంగిచెర్ల, బొడుప్పల్, హైదరాబాద్, తెలంగాణ-ఎస్-500092.	10-01-2023 & Rs. 20,53,449/- as on 04-01-2023.	చెంగిచెర్ల గ్రామం& జి.పి, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.లు 60, 69/1, 69/2, 66/1, 67, 68& 70లోని 500చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 133చ.గ.లు లేదా 111.46చ.మీ.ల విస్తీర్ణపు స్థలంపై ఫ్లాట్ నెం.55, ఇంటి నెం.4-55 మొత్తం మరియు సరిహద్దులు: యూనిట్ సరిహద్దులు: ఉత్తరం: 40వ.రోడ్డు, దక్షిణం: ఫ్లాట్‌నెం.56, తూర్పు: 30వ.రోడ్డు, పడమర: ఫ్లాట్‌నెం.84.	Rs.53,00,000/- / Rs.5,30,000/- / Rs.1,00,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 28-06-2023న ఉ.గం.11-00 నుంచి మ.1-00గం.ల వరకు (5 నిమిషాల నిడివితో అపరిమిత వేలం పొడిగింపు)
ఇఎండి సమర్పణకు చివరి తేదీ: 27-06-2023 (సా.5-30గం.ల వరకు) తనిఖీ తేదీ: 22-06-2023 & 23-06-2023 (ఉ:10-00గం.ల నుండి మ:1.00గం.ల వరకు)

1. ఔత్సాహిక పాల్గొనదారులు/బిడ్డరుదారులు వెబ్‌సైట్: https://bankauctions.in/ & https://www.cholamandalam.com/auction.notices ను సందర్శించాలి. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: శ్రీ.మహమ్మద్ రహీస్-81240 00030, మెసర్స్4 క్లోజర్: శ్రీ.జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం.8142000064, ఇ-మెయిల్: info@bankauctions.in లో సంప్రదించాలి.
2. ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల కోసం దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & https://www.cholamandalam.com/auction-notices
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించవచ్చును.

తేది: 24-05-2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SSPDL LIMITED

SSPDL Limited — Building the big picture
(CIN: L70100TG1994PLC018540)
Regd. Office: 3rd Floor, Serene Towers, 8-2-623/A, Road No.10,Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Telephone No. 040 - 6663 7560, E-mail: investors@sspdl.com, website: www.sspdl.com.

STATEMENT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2023 (₹ .in Lakhs)

Particulars	Standalone					Consolidated				
	For the Quarter Ended 31-03-2023 Audited	For the Quarter Ended 31-12-2022 Unaudited	For the Quarter Ended 31-03-2022 Audited	For the Year Ended 31-03-2023 Audited	For the Year Ended 31-03-2022 Audited	For the Quarter Ended 31-03-2023 Audited	For the Quarter Ended 31-12-2022 Unaudited	For the Quarter Ended 31-03-2022 Audited	For the Year Ended 31-03-2023 Audited	For the Year Ended 31-03-2022 Audited
Total income from operations (net)	708.84	2,395.69	1,467.05	5,072.04	2,652.47	708.84	2,395.69	1,495.50	5,129.17	2,490.30
Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional items)	(46.35)	(69.26)	375.87	(863.10)	(213.84)	(46.59)	(94.56)	359.34	(863.09)	(518.38)
Net Profit / (Loss) for the Period before tax (after Exceptional items)	(46.35)	(69.26)	375.87	(863.10)	(213.84)	(46.59)	(94.56)	359.34	(863.09)	(518.38)
Net Profit / (Loss) for the Period after tax (after Exceptional items)	(46.35)	(69.26)	403.97	(863.10)	(213.84)	(46.59)	(94.56)	387.44	(863.09)	(518.38)
Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(46.35)	(69.26)	403.97	(863.10)	(213.84)	(46.59)	(94.56)	387.44	(863.09)	(518.38)
Equity Share Capital	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93
Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	(1,062.29)	(199.20)	-	-	-	(145.17)	(1,748.16)
Earnings Per Share (after Extraordinary items) (Face Value of ₹ 10/- each)										
Basic	(0.36)	(0.54)	3.12	(6.68)	(1.65)	(0.36)	(0.73)	3.00	(6.68)	(4.01)
Diluted	(0.36)	(0.54)	3.12	(6.68)	(1.65)	(0.36)	(0.73)	3.00	(6.68)	(4.01)

Note: The above is an extract of the detailed format of Quarterly Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone and Consolidated Financial Results are available on BSE Limited website www.bseindia.com and company's website www.sspdl.com

1. The above financial results were reviewed by the Audit Committee and approved and taken on record by the Board of Directors at their respective meetings held on 23rd of May, 2023 and The Financial Results for the quarter and Year ended March 31, 2023 have been audited by the Statutory Auditors of the Company.
2. The Company has effected the transfer of shares of the following four subsidiaries of the Company in favor of the Buyers after taking the Shareholders approval on 28th Jan, 2022. Consequently, after transfer of said shares, the four subsidiary Companies have cease to be Subsidiary Companies of SSPDL with effect from 16th December, 2022.
   1. SSPDL Infra Projects India Private Limited.(SIPIPL)
   2. SSPDL Reality India Private Limited. (SRIPL)
   3. SSPDL Resorts Private Limited. (SSRPL)
   4. SSDL Real Estates India Private Limited. (SREIPL)
3. Other Income Includes ₹ 333.93 Lakhs gain on sale of investments in 4 Subsidiary Companies.
4. Figures for the prior period / year have been regrouped and / or reclassified wherever considered necessary.

For **SSPDL LIMITED**
Sd/-
PRAKASH CHALLA
CHAIRMAN AND MANAGING DIRECTOR
(DIN 02257638)

Place: Hyderabad
Date : 23.05.2023

बैंक ऑफ़ इंडिया BOI Bank of India
ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ.బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-2332 3923, 2332 3924.

అనుబంధం-4 (చూడండి రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** యొక్క అధీకృతఅధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్‌రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద సదరు నోటీసు తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి మొత్తాలు **రూ.10,87,049.01** ఫ్లెక్స్ టర్మ్ లోన్‌లో 30.11.2022 నుండి ఖర్చులు, వ్యయాలతో నెలవారి వాయిదాలతో వడ్డీగా 9.25% వార్షిక + పెనాల్‌వడ్డీగా 2.00%తో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: శ్రీ కోట రాజ్ అభిషేక్ మరియు శ్రీమతి కోట పద్మ కుమారి, ఇరువురి నివాసం: ఇ.నెం.ఎస్1-బి-414, సచివాలయనగర్ కాలనీ, మధుట్రావెల్స్ దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ-500070
వారిని కోరుతూ 09.01.2023తేదినాటి డిమాండ్ నోటీసును జారీచేశారు.
శ్రీ కోట రాజ్ అభిషేక్ మరియు శ్రీమతి కోట పద్మ కుమారి, రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **19 మే, 2023**న స్వాధీనం చేసుకున్నారు.
ప్రత్యేకించి శ్రీ కోట రాజ్ అభిషేక్ మరియు శ్రీమతి కోట పద్మ కుమారి, ఇరువురి నివాసం: ఇ.నెం.ఎస్1-బి-414, సచివాలయనగర్ కాలనీ, మధుట్రావెల్స్ దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ-500070 మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచిన వారు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి **రూ.10,87,049.01** ఫ్లెక్స్ టర్మ్ లోన్‌లో 30.11.2022 నుండి ఖర్చులు, వ్యయాలతో నెలవారి వాయిదాలతో వడ్డీగా 9.25% వార్షిక + పెనాల్‌వడ్డీగా 2.00%తో చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్క వివరణ: సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం, ఫేజ్-ఎస్1, వనస్థలిపురం నివాసిత కాంప్లెక్స్, సచివాలయనగర్, హయత్‌నగర్ రెవెన్యూమండలం, రంగారెడ్డిజిల్లా, జిహెచ్‌ఎంసి పరిధి, ఎల్.బి.నగర్ సర్కిల్ మరియు దీని రిజిస్ట్రేషన్ ఉప జిల్లా ,వనస్థలిపురం వద్దగల సర్వేనెం.201లోని 344.32చ.అ.లు లేదా 32చ.మీ.ల ప్లింత్ ఏరియాతో 131.5చ.గ.లు లేదా 110చ.మీ.ల విస్తీర్ణపు స్థలంతో ఎల్‌ఐజి టైప్-బిలో ఇంటి నెం.ఎస్1-బి-414 (మున్సిపల్ నెం.6-3-414) యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 20-0" వెడల్పురోడ్, దక్షిణం: సొసైటీ స్థలం, తూర్పు: ఇంటినెం.ఎస్1-బి-415, పడమర: ఇంటి నెం.ఎస్1-బి-413.

తేది: 19-05-2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఖైరతాబాద్ బ్రాంచ్

बैंक ऑफ़ इंडिया BOI Bank of India
ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ.బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-2332 3923, 2332 3924.

అనుబంధం-4 (చూడండి రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** యొక్క అధీకృతఅధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్‌రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద సదరు నోటీసు తేది నుండి 60రోజుల్లోగా ఖర్చులు, వ్యయాలతోకలిపి బ్యాంకు ద్వారా చెల్లించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు వ్యయాలతో మరియు నెలవారి వాయిదాలతో దానిపై 7.45% వార్షిక తదుపరి వడ్డీతో (13/2 నోటీసు తేది వరకు కాంట్రాక్చువల్ బకాయిల)తో నోటీసులో పేర్కొనబడిన బకాయి మొత్తాలు **రూ.38,99,059.61** (రూపాయలు ముప్పైఎనిమిది లక్షల తొంబైతొమ్మిది వేల యాభైతొమ్మిది& అరవై పై.మాత్రమే) లను తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీతలు: శ్రీ.కాళిదాస్ కమ్మరి మరియు శ్రీ.కమ్మరి నవీన్‌చారి, ఇరవురి నివాసం:ఫ్లాట్ నెం.129 నార్త్‌పార్ట్, 130సౌత్ పార్ట్, లేక్‌వ్యూ ఎన్‌క్లేవ్ దమ్మాయిగూడ,నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లేదా ఇ.నెం.12-8-66, మెట్టుగూడ, సికింద్రాబాద్, హైదరాబాద&, తెలంగాణ-500017 వారిని కోరుతూ 31.01.2023తేదినాటి డిమాండ్ నోటీసును జారీచేశారు.
శ్రీ.కాళిదాస్ కమ్మరి మరియు శ్రీ.కమ్మరి నవీన్‌చారి, రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **19 మే, 2023**న స్వాధీనం చేసుకున్నారు.
ప్రత్యేకించి శ్రీ.కాళిదాస్ కమ్మరి మరియు శ్రీ.కమ్మరి నవీన్‌చారి, ఇరవురి నివాసం:ఫ్లాట్ నెం.129 నార్త్‌పార్ట్, 130సౌత్ పార్ట్, లేక్‌వ్యూ ఎన్‌క్లేవ్ దమ్మాయిగూడ,నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లేదా ఇ.నెం.12-8-66, మెట్టుగూడ, సికింద్రాబాద్, హైదరాబాద&, తెలంగాణ-500017 మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచిన వారు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి అన్ని ఖర్చులు & వ్యయాలతో దానిపై 7.45% వార్షిక తదుపరి వడ్డీతో (13/2 నోటీసు తేది వరకు కాంట్రాక్చువల్ బకాయిల)తో **రూ.38,99,059.61** చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్క వివరణ: లేక్‌వ్యూ ఎన్‌క్లేవ్, దమ్మాయిగూడ హెచ్/ఓ నాగారం గ్రామం, దమ్మాయిగూడ గ్రామపంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల సర్వే నెం.లు 524, 525, 526 మరియు 527 లోని 138.88చ.గ.లు లేదా 116.10చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో 55.55చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్‌నం.130 సౌత్ పార్ట్ మరియు 83.33కచ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.129నార్త్ పార్ట్‌పై అసంపూర్తి ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.129నార్త్ పార్ట్, దక్షిణం: ప్లాట్‌నం.130 సౌత్ పార్ట్, తూర్పు: 30వెడల్పు రోడ్, పడమర ప్లాట్ నెం.లు 119& 120

తేది: 19-05-2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఖైరతాబాద్ బ్రాంచ్

बैंक ऑफ़ इंडिया BOI Bank of India
ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ.బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-2332 3923, 2332 3924

అనుబంధం-4 (చూడండి రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** యొక్క అధీకృతఅధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్‌రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద సదరు నోటీసు తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన [illegible]

[illegible] ఏరియాలతోకలిపి 800చ.అ.ల సూపర్‌బిల్ట్ ఏరియాతో 697.66చ.గ.లకుగాను 33.88చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతోసహా బ్లాక్ నెం.1, సంజన ఇంటర్‌లేకెన్, 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం.501గల ఇంటి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ & ఫ్లాట్‌నెం.502, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: కారిడార్ మరియు ఫ్లాట్‌నెం.504.

తేది: 19-05-2023,
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఖైరతాబాద్ బ్రాంచ్

BARTRONICS INDIA LIMITED

Regd. Office: Survey No. 351, Raj Bollaram Village, Medchal Mandal & District–501401, Telangana. **Email ID:**info@bartronics.com| **Contact No.:** 040 4926 9269.
Website: www.bartronics.com, **CIN**: L29309TG1990PLC011721

ప్రకటన

కంపెనీల (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదువబడే సవరించినట్లుగా (ది యాక్ట్), కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 110 మరియు ఇతర వర్తించు నియమాలు, సవరించినట్లుగా ("మేనేజ్‌మెంట్ రూల్స్"), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా మరియు ఏదేని ఇతర వర్తించు నియమాలు, రూల్స్& రెగ్యులేషన్స్ (ఏదేని చట్టబద్ధ ఆధునీకరణలు లేదా సమయం ప్రకారం దానిపై రీఎనాక్ట్‌మెంట్స్) వారిచే జారీచేయబడిన సర్వసభ్య సమావేశాల పై సెక్రటేరియల్ స్టాండర్డ్స్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ,భారత ప్రభుత్వం (ఎంసిఏ సర్క్యులర్స్) వారిచే జారీచేయబడిన జనరల్ సర్క్యులర్ నం.లు 14/2020 తేది: ఏప్రిల్ 08, 2020, 17/2020 తేది ఏప్రిల్ 13, 2020, 20/2020 తేది మే5, 2020, 22/2020 తేది: జూన్ 15, 2020, 33/2020 తేది: సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది: డిసెంబర్ 31, 2020, 10/2021 తేది: జూన్ 23, 2021, 20/2021 తేది: డిసెంబర్ 8, 2021, 3/2022 తేది: మే 5, 2022 మరియు 10/2022 తేది: డిసెంబర్ 28, 2022 అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, రిమోట్ ఇ-ఓటింగ్ ("ఇ-ఓటింగ్") ప్రక్రియల రూపేనా పోస్టల్ బ్యాలెట్ ("పోస్టల్ బ్యాలెట్") ద్వారా (కటాఫ్ తేదీ) నాటికి కంపెనీ యొక్క సభ్యులచేత చేయబడిన ప్రతిపాదిత నోటీసులో పేర్కొనబడినట్లు తీర్మానాలు, చేయబడినవి.
సెక్యూరిటీస్ & ఎక్చేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44, సవరించినట్లుగా (ది "ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్")తో అనుసరించి మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్‌తో చదువబడే చట్టం యొక్క సెక్షన్లు 108 మరియు 110 యొక్క నియమాలను అనుసరించి, ప్రతిపాదిత తీర్మానాలపై ఇ-ఓటింగ్ అనగా., ఎలక్ట్రానిక్‌గా ఓట్లు వేయుట ద్వారా ఖచ్చితంగా ఉంటుంది. ఎంసిఏ సర్క్యులర్స్‌తో అనుసరించి, పోస్టల్ బ్యాలెట్ ప్రకటన మరియు ఇ-ఓటింగ్ కొరకు సూచనలు మే 19, 2023 (కటాఫ్ తేది) నాటికి కంపెనీ/ డిపాజిటరీ తో ఎవరి ఇమెయిల్ చిరునామాలైతే రిజిష్టరై ఉన్నవో ఆట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడును.
ఎక్స్‌ప్లెనేటరీ నివేదికలతోపాటు పోస్టల్ బ్యాలెట్ ప్రకటన, కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bartronics.com వద్ద మరియు బిఎస్ఇ వెబ్‌సైట్ పై www.bseindia.com వద్ద, ఎన్ఎస్ఇ www.nseindia.com వద్ద మరియు ఎన్ఎస్‌డిఎల్ www.nsdl.evoting.com వద్ద ఉంచబడుతుంది.
కంపెనీ దీని సభ్యులకు రిమోట్ -ఓటింగ్ సదుపాయం కల్పించు నిమిత్తం నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) సేవలను నియోగిస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సూచనలు పోస్టల్ బ్యాలెట్ ప్రకటనకు జతపరచబడినవి.
రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం దిగువ ఓటింగ్ కాలవ్యవధి లో అందుబాటులో ఉంటాయి.

ఓటింగ్ ప్రారంభ తేది & సమయం	ఓటింగ్ ముగింపు తేది & సమయం
గురువారం, మే 25, 2023న ఉ॥ 9:00గం.లు	శుక్రవారం, జూన్ 23, 2023న సా॥ 5:00గం.లు

బోర్డు వారు సాదాసీదాగా మరియు పారదర్శక విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నిర్వహించుట కొరకు స్క్రూటినైజర్ గా, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ యైన మెసర్స్ ఆర్‌పిఆర్ & అసోసియేట్స్ (మెంబర్‌షిప్ నం. ఎఫ్‌సిఎస్ 5783)(సిపి నం.5360) యొక్క ప్రొప్రైటర్ శ్రీ వై. రవి ప్రసాద రెడ్డిని నియమించారు.
ఇ-ఓటింగ్ పూర్తి అయిన తరువాత, కంపెనీ యొక్క చైర్మన్‌కు లేదా అతనిచేత అధీకారాలు కల్పించిన ఏదేని ఇతర వ్యక్తికి స్క్రూటినైజర్ అతని నివేదికను దాఖలుచేస్తారు. ఓట్ల వాలిడిటీ పై స్క్రూటినైజర్‌దే తుది నిర్ణయం తుది నిర్ణయం. ఫలితాలు శనివారం, జూన్ 24, 2023న లేదా ముందుగా ప్రకటించబడుతుంది మరియు స్టాక్ ఎక్చేంజిలు, డిపాజిటరీస్ మరియు ఆర్‌టిఏ కు తెలియజేయబడుతాయి. ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bartronics.com పై కూడా ఉంచబడుతాయి.
డిపాజిటరీ అనగా., ఎన్ఎస్‌డిఎల్ మరియు సిడిఎస్ఎల్ ద్వారా లాగిన్‌కు సంబంధించిన ఏదేని సాంకేతిక సమస్యల కొరకు డీమేట్ విధానంలో సెక్యూరిటీస్ కలిగియున్న వాటాదారుల కొరకు హెల్ప్‌డెస్క్

లాగిన్ రకం	హెల్ప్‌డెస్క్ వివరాలు
ఎన్ఎస్‌డిఎల్‌తో డీమేట్ విధానంలో సెక్యూరిటీస్ కలిగియున్న వాటాదారులు	Email: evoting@nsdl.co.in or Call at toll free no. 1800 1020 990 and 1800 22 44 30
సిడిఎస్ఎల్‌తో డీమేట్ విధానం లో సెక్యూరిటీస్ కలిగియున్న వ్యక్తిగత వాటాదారులు	Email: helpdesk.evoting@cdslindia.com or contact at toll free no. 1800 22 55 33


for Bartronics India Limited
సం/-
అపేక్షా నాయుడు
కంపెనీ సెక్రటరీ& కంప్లైన్స్ ఆఫీసర్.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 23.05.2023

సంపాదకీయం

పునరాలోచించాలి

నీరు ప్రాణాధారమన్నాడో కవి... అన్నింటికి నీరుకావాల్సిందే... నీలువ నీడకై కరువు, నీలువ నీటితో చెరువు... నీరు లేక ఊరు ఎలా బతుకుతుంది... మనుషులకే కాదు పశుపక్షాదులకు తాగునీరు... పంట పొలాలకు సాగునీరు... నేనుంటే ఇంట్లో వండిన కుండ ఉన్నట్టే" ఇది చెరువు స్వగతం. ఆరో తరగతి పుస్తకంలో విద్యార్థులకు సర్కారు చెబుతున్న పాఠం. చెరువు అవసరం, దాని ప్రాధాన్యతను ఈ పాఠం చెప్పకనేచెబుతున్నది. కానీ ఇప్పుడు జరుగుతున్నది వేరు. మూడు దశాబ్దాల క్రితం గండిపేట(ఉస్మాన్‌సాగర్), హిమాయత్‌సాగర్ జలాశయాల పరిరక్షణ కోసం తెచ్చిన జీఓ 111ను రాష్ట్ర ప్రభుత్వం తాజా క్యాబినెట్ సమావేశంలో రద్దు చేసింది. ఈనేపథ్యంలో రియల్టర్లు, స్థానిక ప్రజలు సంతోషపడుతుండగా, పర్యావరణవేత్తలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఈ జీఓను ఎత్తేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలోనే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రకటించాయి. జంట జలాశయాలతో హైదరాబాద్ మహానగరానికి తాగునీటి వసతి కల్పించడం కోసం నైజాం కాలంలోనే ఒక ప్రత్యేక 'ఫర్మానా' ఉండేది. ఆ తర్వాత వచ్చిన పౌర ప్రభుత్వాలు తెచ్చిన అనేక జీఓల్లో కీలకమైంది 111. ఆ రెండు జలాశయాల చుట్టూ 10కిలోమీటర్ల పరిధిలో నిర్మాణాలు చేయడం, జలాలు కలుషితం కాకుండా చూడటం. జీవవైవిధ్యంతోపాటు పర్యావరణాన్ని కాపాడటం కీలక కర్తవ్యాలు. ఈ జీఓ పరిధి ఆవల భూముల ధరలకు రెక్కలొచ్చి కోట్లకు పడగలెత్తాయి. కానీ లోపల సొంతిండ్లు కూడా నిర్మించుకోలేని దుస్థితిలోకి స్థానికులు వెళ్లిపోవడంతో సహజంగానే ఆందోళనకు కారణమయ్యాయి. విశాల దృక్పథంతో పరిశీలించినప్పుడు దాదాపు కోటి జనాభాకు ఆశ్రయమిస్తున్న హైదరాబాద్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, అదే సందర్భంలో స్థానిక ప్రజల అవసరాలు తీర్చటం సర్కారుకు కత్తిమీద సామే అయింది.

> జీఓ ఎత్తివేతతో దాదాపు ఏడు మండలాల పరిధిలోని 84గ్రామాల్లో రియాల్టీకి ఊపు పెరుగుతుంది. కానీ పర్యావరణం దెబ్బతింటుంది. అందుబాటులోకి వచ్చే 1.5లక్షల ఎకరాల భూమి నిర్మాణరంగం కొత్త పుంతలు తొక్కుతుందనడంలో సందేహం లేదు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాల అవసరం ప్రస్తుతం హైదరాబాద్‌కు లేదనీ, కృష్ణా, గోదావరులతో మరో వందేండ్ల వరకు మహానగరానికి తాగునీటి కొరత రాదని సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలోనే చెప్పారు. అయితే నిజానికి ఆ ఏడు మండలాల్లో ఇప్పుడున్న పరిస్థితులు విభిన్నం. స్థానిక రైతులు తమ భూములు అమ్మేసుకుని వాటిలోనే కూలీలుగా మారిపోయారు.



జీఓ ఎత్తివేతతో దాదాపు ఏడు మండలాల పరిధిలోని 84గ్రామాల్లో రియాల్టీకి ఊపు పెరుగుతుంది. కానీ పర్యావరణం దెబ్బతింటుంది. అందుబాటులోకి వచ్చే 1.5లక్షల ఎకరాల భూమి నిర్మాణరంగం కొత్త పుంతలు తొక్కుతుందనడంలో సందేహం లేదు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాల అవసరం ప్రస్తుతం హైదరాబాద్‌కు లేదనీ, కృష్ణా, గోదావరులతో మరో వందేండ్ల వరకు మహానగరానికి తాగునీటి కొరత రాదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలోనే చెప్పారు. అయితే నిజానికి ఆ ఏడు మండలాల్లో ఇప్పుడున్న పరిస్థితులు విభిన్నం. స్థానిక రైతులు తమ భూములు అమ్మేసుకుని వాటిలోనే కూలీలుగా మారిపోయారు. స్థానిక అంచనాల ప్రకారం ప్రజల దగ్గర ఉన్న భూమి కేవలం 25శాతమే. మిగతా 75శాతం పెట్టుబడిదారులు, రియల్టర్ల కబంధ హస్తాల్లోకి ఎప్పుడో వెళ్లిపోయిందన్నది కాదలేని నగ్నసత్యం. నిర్మాణాల మూలంగా వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు వచ్చి పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందనే సంగతిని ఆ రంగంలోని నిపుణులు నెత్తినోరూ మొత్తుకుంటున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు. గంగానది పక్కన కాన్పూర్ నగర నిర్మాణమే నేటి చక్కటి ఉదాహరణ. రాష్ట్ర రాజధానిలోని సరూర్‌నగర్, కాప్రా, ప్రగతినగర్ చెరువులూ అంతే. మూసీ, హుస్సేన్ సాగర్ ప్రక్షాళన పేర వందల కోట్ల ప్రజాధనం అక్రమార్కులకు ఫలహారమే తప్ప ఫాయిదా లేదు. రియల్టర్ల మాయాజాలంలో ప్రభుత్వాలు చిక్కుకుని, దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్నాయి.

అసలు ఈ జీఓ వెనుక ప్రజల ప్రయోజనం కన్నా ఇతరేతరమే అధికం. బీనామీల పేరుతో వేల ఎకరాలు సొంతం చేసుకున్న పెద్దలు, ఎకో ఫ్రెండ్లీ సిటీ పేరుతో లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాయని ప్రతిపక్షాలు గుర్రుమంటున్నాయి. నీటివనరుల వృద్ధితోనే జీవవైవిధ్యం పరిఢవిల్లుతుంది. అంతేగాక సర్కారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాల పెంపుతోనే నీటివనరులు వృద్ధి చెందాయని అంటున్నారు. జీఓ 111 ఎత్తివేతతో తన విధానాన్ని తానే రద్దు చేసుకుంటున్నది. తాను కూర్చున్న చెట్టు కొమ్మనే నరుక్కుంటున్నది. జీఓ ఎత్తివేత చర్య మహానగరంపై అణుబాంబు లాంటిదేనంటూ పర్యావరణ వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ కోణమే తప్ప ప్రజాకోణం లేదంటున్నాయి ప్రతిపక్షాలు. అఖిలపక్ష సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉండి ఉంటే, దీర్ఘకాలిక ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడేవనే వాదన బలంగా వినిపిస్తున్నది.

రెండు సభలు - ఒకటి అభివృద్ధికి, రెండవది ఉద్రిక్తతలకు!

ఏ పదజాలం వెనుక ఏమి దాగుందో తెలుసుకోలేనంత కాలం జనం మోసపోతూనే ఉంటారు అన్న లెనిన్ మాటలు పరమ సత్యాలు. అలాగే ఏ సమావేశం ఎందుకు జరిగిందో అని కూడా మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆసియాలో రెండు ముఖ్య సమావేశాలు జరిగాయి. ఒకటి ప్రపంచంలో ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ శాంతి, అభివృద్ధికి ముప్పు తెస్తున్న అమెరికా నేతృత్వంలోని జీ7 సమావేశం 19-21 తేదీలలో జపాన్‌లోని హీరోషిమాలో జరిగింది. రెండవది చైనాలోని షియాన్ నగరంలో మే 18-19 తేదీలలో మధ్య ఆసియా దేశాల సదస్సు. మొదటిది రాజకీయాల చుట్టూ నడిస్తే రెండవది అభివృద్ధి కేంద్రంగా జరిగింది. చైనాతో విడగొట్టుకోకుండానే నష్టాలను పరిమితం చేసుకోవాలని ఈనెల జపాన్‌లోని హిరోషిమా నగరంలో జరిగిన జీ7 దేశాల శిఖరాగ్ర సమావేశం పిలుపు నిచ్చింది. తన పాటకు అనుగుణంగా నృత్యం చేయించాలని ఈ బృందంతో సహా ప్రపంచదేశాలన్నింటి మీద అమెరికా ఒత్తిడి తెస్తున్నప్పటికీ దానికి కొన్ని దేశాలు సిద్ధంగా లేవన్నది ఈ ప్రకటనలో అంతర్లీనంగా ఉన్న సందేశం. అయితే పదజాలం దానికి చెప్పే భాష్యాలు ఎలా ఉన్నప్పటికీ సమావేశం జరిగిన తీరు, ఆమోదించిన ప్రకటన చూస్తే చైనా చుట్టూ తిప్పి దాన్ని ఎలా దెబ్బతీయాలన్న దాని మీదే కేంద్రీకరించారన్న విశ్లేషణలు వెలువడ్డాయి.



ఎం. కోటేశ్వరరావు

అమెరికా కోరుతున్నట్లుగా చైనాతో విడగొట్టుకొనేందుకు జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి కొన్ని దేశాలు సిద్ధంగా లేవు. ఈ కారణంగానే ఆర్థిక అంశాల్లో బస్తీమే సవాల్ అంటూ చైనా మీద తొడగొట్టకుండా అటు అమెరికాను, ఇటు ఇతర దేశాలను సంతుష్టీకరించే విధంగా ఈ పిలుపు ఉంది. ఆర్థికంగా చైనా ఇతర దేశాలను బలాత్కారం చేస్తోందన్న ఆరోపణలను ఇటీవలి కాలంలో అనేక దేశాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. హిరోషిమా సమావేశాలు కూడా దాని చుట్టూ తిరిగాయి గానీ బహిరంగంగా వేలెత్తి చూపేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చైనా నుంచి చేసుకొనే దిగుమతులను తగ్గించుకొని ప్రత్యామ్నాయం చూసుకోవాలని చెప్పారు. చైనా నుంచి విడగొట్టుకోవటం ఇప్పట్లో జరిగేది కాదని తెలుసు గనుకనే ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకొనేందుకు చూస్తుంది తప్ప చైనా ఆర్థిక ప్రగతి, అభివృద్ధిని అడ్డుకోవటం తమ ఉద్దేశ్యం కాదని వివరణ ఇచ్చుకొనేందుకు చూశాయి. దశాబ్దాల తరబడి పక్షవాత రోగి మాదిరిగా ఉన్న జపాన్‌కు చైనాతో వాణిజ్య సంబంధాలు ఎంతో అవసరం. గత సంవత్సరం జపాన్ చైనాకు 189బిలియన్ డాలర్ల మేర ఎగుమతులు, 145బి.డాలర్ల దిగుమతులు చేసుకుంది. నష్టాలను తగ్గించుకోవటం అంటే అవసరమైన వస్తువుల కోసం ఒక దేశం మీద ఆధారపడకుండా చూసుకోవాలన్నది అమెరికా వైఖరి అని జో బైడెన్ చెప్పాడు. చైనాలో పెట్టుబడులతో ముప్పు కూడా ఉంటుందని తెలిసినప్పటికీ తాము పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ చెప్పాడు.

చైనాతో సంబంధాలను విడగొట్టుకోవాలని జీ7 కోరుకోవటం లేదు, ఎందుకంటే అది ఎంతో కష్టం, ఇబ్బందులను కూడా తెస్తుంది, సాధ్యం కూడా కాదు అని కునీహికో మియాకే అనే విశ్లేషకుడు చెప్పాడు. అందుకే సమావేశ ప్రకటనలో విడగొట్టుకోవటం అనే పదం బదులు ముప్పు తగ్గించుకోవటం అని చెప్పారని అన్నాడు. జీ7 సమావేశం చైనా వ్యతిరేక (వర్క్‌షాప్) కసరత్తు అని చైనా పత్రిక గ్లోబల్ టైమ్స్ వర్ణించింది. 2021 నుంచి జీ7 సమావేశాల ప్రకటనలు క్రమంగా ట్రాఫిక్ సిగ్నల్ మాదిరి మారుతూ చైనాను లక్ష్యంగా చేసుకుంటున్నాయని, ఆ బృందం పూర్తి పేరు ఏడు పారిశ్రామిక శక్తి దేశాల బృందం అనీ, ఆర్థికంగా చేసేదేమీ లేక ఇప్పుడది ఒక చిన్న వర్క్‌షాప్‌గా పని చేస్తూ చైనా వ్యతిరేక నకిలీ ఉత్పత్తుల సామూహిక ఉత్పత్తి మీద కేంద్రీకరిస్తోందని గ్లోబల్‌టైమ్స్ ఎద్దేవా చేసింది. తాజా ప్రకటనలో తైవాన్, తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రం, హాంకాంగ్, షింజియాంగ్, చైనా అణుశక్తి అంటూ ఇరవైసార్లు చైనా పేరును పలవరించినట్లు పేర్కొన్నది. దీనికి తోడు చైనా ఆర్థిక బలత్కారాన్ని కూడా చేర్చినట్లు పేర్కొన్నది. శిబిరాల మధ్య ఘర్షణలను కోరుతూ ఈ బృందం ప్రపంచ శాంతి, అభివృద్ధికి అతి పెద్ద ముప్పులలో ఒకటిగా మారినట్లు స్పష్టం చేసింది.

ఆర్థిక అంశాలకు సంబంధించి సమావేశ ప్రకటనలో మాటల గారడీ చేసినా రాజకీయాలకు వస్తే చైనా మీద దూకుడుగానే ఉన్నారు. దక్షిణ చైనా సముద్రంలో అంతర్జాతీయ ఆర్థిక నియమావళిని తిరిగి రాసేందుకు పూనుకుందని ఆరోపించాయి. సిడ్నీలో జరగాల్సిన చతుష్టయ(క్వాడ్) సమావేశాలు రద్దు కావటంతో పరువు దక్కించుకొనేందుకు హిరోషిమాకు వచ్చిన అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారతదేశ నేతలు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీని ఆహ్వానించి జీ7 సభ్యదేశాలన్నీ అతని వెనుక నిలిచాయి. సాయాన్ని పెంచనున్నట్లు ప్రకటించాయి. ఈ పరిణామాలను చూసినప్పుడు ఈ సమావేశం చైనా, రష్యాల మీద కేంద్రీకరించినట్లు చెప్పకనే చెప్పింది. ఈ ప్రకటనలు చేస్తుండగానే దీర్ఘకాలంగా పోరు సాగుతున్న బఖుమత్ పట్టణాన్ని రష్యా తన అదుపులోకి తెచ్చుకొని ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్న దేశాల పప్పులు ఉడకవనే సందేశాన్ని పంపింది. గత సమావేశాలు లేదా ఇతర శిఖరాగ్ర సమావేశాలకు భిన్నంగా హిరోషిమా సభ ఒక రోజు ముందుగానే సమావేశ ప్రకటనను విడుదల చేసింది. మీడియాలో జెలెన్‌స్కీకి ప్రాధాన్యత ఇచ్చి ఈప్రకటనను పక్కన పడవేస్తారన్న కారణంగా ముందుగానే విడుదల చేసినట్లు కొందరు చెప్పారు. నిజానికి గుడ్డి కన్ను మూసినా ఒకటే తెరిచినా ఒకటే అన్నట్లుగా సమావేశం చేసే ప్రకటనలో పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా చైనా మీద కేంద్రీకరించటం తప్ప కొత్తగా చెప్పేదేమీ ఉండదని ముందుగా ఊహించిందే. దానికోసం ప్రకటన దాకా ఆగాల్సిన అవసరం కూడా లేదు. చైనా మీద ఒత్తిడి స్వరాన్ని పెంచినట్లు ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటం, సహకరించుకోవటం లక్ష్యంగా ఏర్పడిన జీ7 ఇటీవలి కాలంలో దాని కంటే ప్రపంచ రాజకీయాల మీదనే ఎక్కువగా కేంద్రీకరిస్తున్నది. ఐదు దశాబ్దాల క్రితం పురుడు పోసుకున్న ఈ కూటమిలోని దేశాలు నాడు ప్రపంచ జీడీపీలో 70శాతం కలిగి ఉన్నాయి. ఇప్పుడు దాని విలువ నలభైశాతానికి అటూ ఇటూగా ఉంది.

అసలు జీ7 ఎలా ఉనికిలోకి వచ్చిందీ క్లుప్తంగా చూద్దాం... అమెరికా, జపాన్, కెనడా, నెదర్లాండ్స్‌తో తలెత్తిన వివాదంలో ఆ దేశాలకు చమురు సరఫరాలపై నిషేధం విధిస్తున్నట్లు ఒపెక్ దేశాలు చేసిన ప్రకటన 1973లో చమురు సంక్షోభానికి దారి తీసింది. దాని నుంచి బయడపడేందుకు ధనికదేశాల ఆలోచన నుంచి పుట్టిందే జీ7. చమురు, విత్త సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ధనిక దేశాలు ఉమ్మడిగా చేసిన ఆలోచనకు ఒక రూపమే 1975లో ఏర్పడిన ఈ దేశాల బృందం. అమెరికా చొరవతో పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ సమావేశానికి అమెరికా అధ్యక్షభవనంలోని గ్రంథాలయం వేదిక అయింది. దాంతో నాలుగు దేశాలను గ్రంథాలయ బృందం అని పిలిచారు. తరువాత జపాన్‌ను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. అలా అది జీ5 అయింది. తరువాత ఇటలీ, కెనడాలను చేర్చుకున్న తరువాత జీ7 అయింది. 1998లో రష్యా చేరి జీ8గా మారింది. 2014లో ఉక్రెయిన్ ఏలుబడిలో ఉన్న క్రిమియా ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవటంతో ఆ బృందం నుంచి రష్యాను తొలగించిన తరువాత తిరిగి జీ7గా మారింది. 1981 నుంచి ఐరోపా సమాఖ్య (ఇయు)ను శాశ్వత ఆహ్వానిత సంస్థగా మార్చారు. శిఖరాగ్ర సమావేశాలప్పుడు ఎవరు దేశాల అధిపతిగా ఉంటే వారు ప్రతినిధిగా హాజరవుతారు. ప్రతి సంవత్సరం ఒక సభ్యదేశ ఆతిథ్యంలో శిఖరాగ్ర సమావేశాలు జరుగుతాయి. సహజంగా ఆ దేశాధినేతలే ఏడాది పాటు అధ్యక్ష స్థానంలో ఉంటారు. తమ దేశంలో జరిగే సమావేశాలకు ఇతర దేశాలను ఆహ్వానించే స్వేచ్ఛ ఆ దేశానికి ఉంటుంది. ఈ బృందానికి ఒక కేంద్ర స్థానం లేదా శాశ్వత సిబ్బందిగానీ ఉండరు. శిఖరాగ్ర సమావేశాల్లో ఐరాసతో సహా వివిధ ప్రపంచ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఇప్పటి వరకు గత తొమ్మిది సంవత్సరాల్లో నరేంద్రమోడీ నాలుగు సమావేశాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు మన్మోహన్ సింగ్ పదేండ్ల కాలంలో ఐదు సార్లు అతిథిగా వెళ్లారు. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక రంగంలో మన దేశానికి ఉన్న ప్రాధాన్యత రీత్యా మన దేశానికి ప్రతిదేశం ఆహ్వానం పలుకుతోంది. మన దేశం ఆహ్వానం అందుకోవటం నరేంద్రమోడీ ఘనత అన్నట్లు కొందరు చిత్రిస్తున్నారు. ఆహ్వానాలు అందుకున్న తొమ్మిది దేశాలలో మనది కూడా ఒకటి తప్ప ప్రత్యేకత ఏమీ ఉండదు. ఇలా పాల్గొన్నదేశాల అధినేతలు విడివిడిగా ఇతర దేశాల నేతలను కలుసుకోవటం, వేదిక మీద ధర్మోపన్యాసాలు చేయటం తప్ప బృంద నిర్ణయాలతో ఎలాంటి ప్రమేయం ఉండదు. ఈ ఏడాది అతిథులుగా ఆస్ట్రేలియా, బ్రెజిల్, కామెరూన్, కుక్ ఐలాండ్స్, భారత్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, ఉక్రెయిన్, వియత్నాం అధినేతలను ఆహ్వానించారు.

> చమురు, విత్త సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ధనిక దేశాలు ఉమ్మడిగా చేసిన ఆలోచనకు ఒక రూపమే 1975లో ఏర్పడిన ఈ దేశాల బృందం. అమెరికా చొరవతో పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ సమావేశానికి అమెరికా అధ్యక్షభవనంలోని గ్రంథాలయం వేదిక అయింది. దాంతో నాలుగు దేశాలను గ్రంథాలయ బృందం అని పిలిచారు. తరువాత జపాన్‌ను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. అలా అది జీ5 అయింది. తరువాత ఇటలీ, కెనడాలను చేర్చుకున్న తరువాత జీ7 అయింది. 1998లో రష్యా చేరి జీ8గా మారింది. 2014లో ఉక్రెయిన్ ఏలుబడిలో ఉన్న క్రిమియా ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవటంతో ఆ బృందం నుంచి రష్యాను తొలగించిన తరువాత తిరిగి జీ7గా మారింది.



ఒక దశలో ట్రంప్ ఏలుబడిలో తిరిగి రష్యాతో పాటు ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, భారత్‌లను చేర్చుకోవాలని జీ11గా విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. తరువాత అది ముందుకు పోలేదు. దాని వలన చేరే దేశాలకు జరిగే మేలేమీ కనిపించకపోవటం ఒక కారణం అని చెప్పవచ్చు. అన్నింటికీ మించి అమెరికా అజెండాను ముందుకు తీసుకువెళ్లే ఒక వాహనంగా అది మారింది. ధనిక దేశాల బృందం తన పూర్వపు ఆర్థిక శక్తిని తిరిగి తెచ్చుకొనేందుకు చూపుతున్న శ్రద్ధ కంటే ఇటీవలి కాలంలో చైనా వ్యతిరేక స్వరాన్ని పెంచుతున్నారంటే దాని అర్థం ఈ బృందం అమెరికా విదేశాంగ విధాన ప్రయోజనాలకు తోడ్పడటం తప్ప వేరు కాదు. చైనా ఆర్థిక బలాత్కారం అనే ఆరోపణ ఇటీవలి కాలంలో ఎక్కువగా ప్రచారంలో పెట్టారు. తన వస్తువులను కొనుగోలు చేయాలంటూ ఏ దేశాన్ని అయినా ఒత్తిడి చేసిన దాఖలాలు లేవు. ప్రపంచబాంకు, ఐఎంఎఫ్ రుణాల ద్వారా అలాంటి పనిచేసిన, ఇప్పటికీ చేస్తున్నది వాటి మీద పెత్తనం చేస్తున్న ధనిక దేశాలన్నది బహిరంగ రహస్యం. తమకు లొంగని లేదా రాజకీయంగా వ్యతిరేకించే దేశాల మీద ఆర్థిక, వాణిజ్య అంశాలను ఆయుధాలుగా మారుస్తున్నది పశ్చిమ దేశాలు. లడఖ్ సరిహద్దు వివాదం తరువాత మన దేశంలోని సంఘపరివార్, ఇతర చైనా వ్యతిరేక శక్తులు చైనా వస్తువులను బహిష్కరించి ఆ దేశాన్ని ఆర్థికంగా ఇబ్బంది పెట్టి మన కాళ్ల దగ్గరకు తెచ్చుకోవాలని చేసిన హడావుడి గురించి తెలిసిందే. ఊహలు, వాంఛలను బట్టి ప్రపంచం నడవదు. నరేంద్రమోడీ సర్కార్ గత రికార్డులను బద్దలు కొట్టి చైనా నుంచి దిగుమతులను భారీగా పెంచింది. మరోవైపు చైనా నుంచి విడగొట్టుకోవాలన్న దేశాలతో యుగళగీతం ఆలపిస్తున్నారు.

షియాన్ నగరంలో చైనా, ఆరు మధ్య ఆసియా దేశాల సదస్సు రాజకీయాలతో నిమిత్తం లేకుండా అభివృద్ధి అజెండాతో జరిగింది. పలు ఒప్పందాలను చేసుకున్నారు. అమెరికా, ఐరోపా, మన దేశంతో చైనా జరుపుతున్న వాణిజ్యలావాదేవీల మాదిరే ఈ దేశాలతో కూడా జరుపుతున్నది. పరస్పర అంగీకారంతో పెట్టుబడులు పెడుతున్నది. కొందరు విశ్లేషకులు ఈ సమావేశాన్ని తన పలుకుబడిని పెంచుకొనేందుకు చైనా చేసిన కసరత్తుగా ఆరోపిస్తున్నారు. కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చోట అమెరికా అభివృద్ధి పేరుతో పాగా వేసేందుకు, రక్షణ పేరుతో తన విష కౌగిలిలో బంధించేందుకు చూస్తున్నది తెలిసిందే. అలాంటిది చైనా తన పొరుగున ఉన్నదేశాల ఆర్థిక వృద్ధికి తోడ్పడితే దాన్ని విస్తరణ కాంక్షగా వర్ణించటం అర్థం లేదు. మన దేశం పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్‌లకు చేస్తున్న సాయాన్ని విస్తరణ కాంక్షలో భాగంగా చేస్తున్నామా?

సెల్: 8331013288



నోట్లరద్దు పెద్దలకే మేలు...

చెలామణిలో ఉన్న రెండు వేల రూపాయల నోట్ల ఉపసంహరణకు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే 23 నుంచి సెప్టెంబర్ 30లోపు తమ వద్ద రెండు వేల నోట్లున్నవారు బ్యాంకుల్లో, ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకొనే అవకాశం కల్పించింది. అందుకు కొన్ని పరిమితులు విధించింది. క్లీన్ నోట్ పాలసీ కింద 2వేల నోటు రద్దు చేశామంటూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. అసలు క్లీన్ పాలసీ అంటే ప్రజలకు మంచి నాణ్యమైన నోట్లు అందుబాటులోకి తేవడం కదా. మరి ఉన్న నోట్లను రద్దు చేస్తూ ఆకస్మిక ప్రకటనలేందుకు? కాలం అన్ని రకాల గాయాలను మాన్పుతుందంటారు. కానీ మన ప్రధానమంత్రి చేసిన గాయం మాత్రం రాచపుండై కాలం గడిచేకొద్దీ రెచ్చుతోంది. దానిపై మళ్లీ కారం చల్లె పనిని ఆర్బీఐకి అప్పగించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2016లో చేసిన నోట్ల రద్దు ప్రకటన భారత ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. చెలామణిలో ఉన్న రూ.500, 1000 నోట్లు రద్దు చేస్తున్నట్టు హడా విడిగా మోడీ ప్రకటించారు. అనంతరం రూ.2000 నోట్లను తెచ్చింది. ఇప్పుడు దానిని కూడా నేటి నుంచి ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించింది. దేశీయంగా ప్రస్తుతం చలామణీలో ఉన్న రూ.3.62లక్షల కోట్ల విలువైన రెండు వేల రూపాయల నోట్లలో ఎనభైశాతం అతికొద్ది మంది చేతుల్లోనే ఉన్నట్టు అంచనా. అందులో సింహభాగం అక్రమ లావాదేవీలకే ఉపయోగపడుతున్నాయన్న నిటి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షులు అరవింద్ పనగడియా వ్యాఖ్యలు బడాబాబుల బాగోతాలకు అద్దం పడుతున్నాయి.

ప్రధాని చెప్పినట్టు డిజిటల్ లావాదేవీలు గనుక పెరిగితే వాస్తవంలో కాగితపు కరెన్సీ చెలామణి తగ్గిపోవాలి. కానీ జరిగింది ఏమిటి? 2016లో పెద్ద నోట్ల రద్దు జరిగిన రోజుకు నాలుగు రోజుల ముందర చెలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ మొత్తం విలువ 17.74లక్షల కోట్ల రూపాయలు. కాగా, 2022 డిసెంబర్ 23 నాటికి రిజర్వ్ బ్యాంకు గణాంకాల ప్రకారమే ఈ మొత్తం 32.42 లక్షల కోట్ల రూపాయలు. అంటే, కాగితపు కరెన్సీ స్థానంలో డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టే లక్ష్యం, పూర్తిగా వికటించి వాస్తవం. ఈ కాలంలో కాగితం కరెన్సీ చెలామణి రెట్టింపైంది. మరోపక్క యూపీఐ చెల్లింపులూ, క్రెడిట్, డెబిట్ కార్డుల చెల్లింపులూ, ఆన్‌లైన్ రూపంలో జరిగే లావాదేవీలు కూడా భారీగానే పెరిగాయి. 2వేల నోట్లు నేడు సాధారణ చెలామణిలో కనబడటం లేదు. మరి ఆ నోట్లన్నీ ఏమైనట్టు? ఈ మరింత పెద్దనోటు నేడు బడాబాబులు, అవినీతి రాజకీయనేతలూ, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవసరాల కోసం నల్లడబ్బుగా అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయింది. అంటే, పెరిగిపోయిన కాగితం కరెన్సీ చెలామణిలోని సింహభాగం నేడు 'పెద్ద మనుషుల' లావాదేవీల రూపంలో లెక్కలకు చిక్కకుండా తిరుగాడుతున్నది. కాగా, సామాన్య జనం చెల్లింపులూ, లావాదేవీలూ మాత్రం బహు పారదర్శకంగా నేడు డిజిటల్ ఎకానమీలో ప్రభుత్వ జీఎస్టీ ఆదాయపు రికార్డు స్థాయి పెరుగుదలగా నమోదవుతున్నది. యూపీ ఎన్నికల వేళ హడావిడిగా పెద్దనోట్లను రద్దుచేసిన బీజేపీ సర్కార్.. కర్నాటకలో కన్ను లొట్టపోయిన తరువాత, మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముంగిట ఉండగా రూ.2000 నోటును వెనుకకు తీసుకుంటుంది. కేవలం సంపన్నుల ప్రయోజనం కోసమే ఈ నోట్లను ఇంతకాలం చలామణిలో ఉంచారన్నది వాస్తవం. పెద్ద నోట్ల రద్దు సమయంలో భారీ ఎత్తున వస్తుందన్న గుత్తధనమంతా తెల్ల సొమ్ము అయిపోయి ఆర్థిక వ్యవస్థలో కలిసిపోలేదా? ఇప్పటికీ అటువంటి దొడ్డిదార్లు తెరుచుకొని ఉంటాయనడంలో సందేహం అక్కర్లేదు. 2వేల నోట్లను బ్లాక్‌లో విక్రయిస్తు న్నారని, దొంగ సొమ్ము దాచుకోడానికి, ఉగ్రవాదులకు సాయం చేయడానికి వాటిని ఉపయోగిస్తున్నారని, వాటిని రద్దుచేయాలని బీజేపీ ఎంపి సుశీల్ మోడీ గత డిసెంబర్‌లోనే రాజ్యసభలో డిమాండ్ చేశారు. కానీ, ఆ ఉద్దేశమే లేదని కేంద్రం పార్లమెంటుకు చెప్పింది. ఆరు నెలలు గడిచేలోపు ఉన్నట్టుండి రద్దు చేయడంలోని ఆంతర్యమేంటి?

2016లో రద్దు చేసిన నోట్లలో 99.3శాతం రిజర్వు బ్యాంకుకు చేరాయి. అంటే ప్రత్యక్షంగా నల్లధనం అని తేలిందేమీ లేదు. ఇప్పుడూ నల్లధనం తగ్గే అవకాశాలు ఏమీ ఉండవు. రెండువేల నోట్ల ఉపసంహరణ వల్ల నల్లధనం ఉన్నవారు లబ్ధి పొందకుండా కట్టుదిట్టం చేస్తామంటున్నారు. 2016లో విధించిన నిబంధనల ప్రకారం ఎక్కువ నోట్లు మార్చుకోవడానికి వీల్లేదన్నారు. ఈసారి కూడా ఒక్క విడతలో మార్చుకోగలిగిన మొత్తం ఇరవై వేలే. అలా ఎన్ని విడతలకైనా ఒక్కరేజే మార్చుకోగలగడం సంపన్నులకే ప్రయోజనం. ఇది నల్లడబ్బు తెల్లగా మార్చుకోవడానికి ఉపకరిస్తుంది. అంతిమంగా నోట్లరద్దు ప్రధాని చెప్పిన ఏ ఒక్క లక్ష్యాన్నీ సాధించకపోగా భారత ఆర్థిక వ్యవస్థనే అధోగతిపాలు చేసిందని ఈ వాస్తవాలన్నీ రుజువు చేస్తున్నాయి. ఈ ప్రమాదాన్ని ముందే పసికట్టిన ఎందరో ఆర్థిక నిపుణులు హెచ్చరించినా లెక్కచేయని మోడీ అంతరంగమేమిటో ఈ ఆరున్న రేండ్లుగా అనుభవాలు అవగతం చేస్తున్నాయి. ఇప్పటికైనా తప్పుదిద్దు కోవాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా ఇంకా మోసానికి తెర తీసింది. కొందరిని కొంతకాలమే మోసం చేయగలరేమో గానీ, అందరినీ అన్ని వేళలా మోసం చేయలేరనే సత్యాన్ని ఏలికలు ఇప్పటికైనా గుర్తిస్తే మంచిది.

- మోహన్‌కృష్ణ అనంతోజు

'చెల్లని బతుకు'

ప్రజాస్వామ్యంలో సామాన్యుడి
బతుకు చెల్లని నోటయింది
మండే ఎండలో చెమట చిందుతూ
వారాంతాన ఇచ్చి పెద్ద నోటు చెల్లదని
ఏలే వాళ్ళు ఇచ్చిన తాకీదు చూసి

"ఈ వారానికి నేనెట్టా బతికేదీ
నా వాళ్ళ కడుపులనెలా ఓదార్చేది
పని వదిలి నోటెలా మార్చేది
"రద్దన్న పెద్దన్నకేం తెలుసు" చీమ బాధ

చెవుల్లో సీసాలు పోసుకున్న తరువాత
ప్రజాస్వామ్యానికేసిన ముసుగు తెరల్లో చేరాక
కళ్ళు మూసుకున్న పిల్లులై కూచున్నాక
ప్రజల ఘోషేమిటో పాలక మాటేమిటో
వారి ఆదేశాల కత్తులపై నడకేమిటో తెలిసేదెలా?

ఓటు నాడు నోటు మాట తప్ప
నోరెత్తనివ్వని జనాన్ని నిలిపి నపుడు
రాజ్యాంగంలో రాసుకున్న
ప్రజాస్వామ్యం శవమైంది
ఇప్పుడు జనం ఘోషకూ పాలక భాషకూ
బంధం తెగి ప్రజలది చెల్లని బతుకైంది
తెగిన బంధం కుట్టేదారం పట్టనంత వరకూ
కొత్తగా హత్యకు గురయ్యే నోట్లేమి ఉంటాయి?

- ఉన్నం వెంకటేశ్వర్లు
8790068814


ఆర్ఎస్ఎస్ ఫాసిస్ట్ లక్షణాలు... ఒక పరిశీలన

(నిన్నటి సంచిక తరువాయి)

6. జాతీయ భద్రత: మన జాతి మీద ఇతర జాతులు యుద్ధం చేయబోతున్నాయి అనే ఒక బూచిగా చూపటం. వాళ్ల యుద్ధం చేయబోతున్నారు కాబట్టి మనం భద్రంగా ఉండాలి అని అంటే ముందు మన అంతర్గతంగా ఉన్న శత్రువులను ముఖ్యంగా ముస్లింలను, క్రిస్టియన్లను, దళితులను, కమ్యూనిస్టులను తుదముట్టించాలి. వీళ్లకు వ్యతిరేకంగా జాతిని ఐక్యం చేయాలి అనే భావనలను ప్రచారంలో, ఆచరణలోనూ పెట్టే ప్రయత్నం చేయటం. జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు లేకపోయినప్పటికీ ఏదో ప్రమాదం సంభవించబోతుందని ప్రజల్లో భయాందోళనలు కలిగించే ప్రచారాలు చేసి ఎన్నికలలో లబ్ధి పొందటం. పుల్వామా దాడి ఘటన దీనికి రుజువు. పాకిస్థాన్ టెర్రరిస్ట్ చేతుల్లో 40మందికి పైగా మన జవాన్లు వీరమరణం పొందారు. వాళ్ల రోడ్డుమార్గం గుండా కాకుండా విమాన మార్గం ద్వారా వచ్చి ఉన్నట్లయితే వాళ్ల ప్రాణాలు పోయేవి కాదు. అలాంటిది అవసరమని విమానాలు పంపాలని, ఆనాటి కాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ప్రధానికి, హెూంమంత్రికి, రక్షణమంత్రికి, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కి చెప్పినప్పటికీ ఎలాంటి సౌకర్యం ఇవ్వకపోగా 40మంది జవాన్ల మరణాలలో జరిగిన ప్రభుత్వ తప్పిదాన్ని ఎవరి వద్ద చెప్పవద్దని సత్యపాల్ మాలిక్‌కు హుకుం జారీ చేసినట్లుగా ఆయనే ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆ దాడి అనంతరం సర్జికల్ స్ట్రైక్. ఆ సర్జికల్ స్ట్రైక్‌ని అడ్డం పెట్టుకొని దేశంలో జరిగిన ఎన్నికల్లో లబ్ధి పొందారు. ఇలాంటివన్నీ ఫాసిస్టు లక్షణాలే, మనదేశంలో ఇదంతా గమనిస్తూనే ఉన్నాం.

7. మతం, రాజకీయాలు, పరిపాలన కలగలిసిపోవడం: మన దేశం ఒక సెక్యులర్ రాజ్యం. ఫెడరల్ వ్యవస్థ. అంటే సమాఖ్య దేశం. బహుళ సంస్కృతులు ఉన్న దేశం. సెక్యులర్ స్ట్రక్చర్. సెక్యులరిజం అంటే రాజ్యానికి మతం ఉండకూడదు. మత ప్రసక్తిలేని లౌకిక రాజ్యం. అంటే పరిపాలకులు మత ప్రచారాలలోనూ, మత క్రతువులలోనూ పాల్గొనరాదు. దేశంలోని ప్రజలు వారు ఏ మతాన్ని అయినా అవలంబించవచ్చు. ఏ మతంలోకి అయినా మారవచ్చు. అసలు మతమే అవసరం లేదు అనుకునే వారు మతరహితులుగా ఉండే అవకాశం కూడా రాజ్యాంగం కల్పించింది. అలాంటి గుండెకాయ లాంటి రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడీ ప్రభుత్వం మత క్రతువులలో పాల్గొనటమే కాదు, మత ప్రచారాలను ప్రోత్సహించడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడంలో కూడా ముందే ఉన్నది. మతం వ్యక్తిగతం. పరిపాలనలో మతాన్ని కలపకూడదు. కానీ కుంభమేళాలు, చండీ యాగాలు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భూమి పూజలు లాంటి వాటిలో పాల్గొంటూ, సమాజంలో భక్తి పేరుతో, దేవుడి పేరుతో ప్రజల మధ్య విభజనను పెంచుతున్నది. మన మనదేశంలో స్వతహాగా ఉన్న రాజ్యాంగంలో పొందుపరిచిన సెక్యులరిజం పదాన్ని తీసివేయాల్సిందే అని ఆర్ఎస్ఎస్ బహిరంగంగానే ప్రకటిస్తున్నది. దాన్ని తొలగించటానికి అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. సెక్యులరిజాన్ని తీసేసి ఈ దేశాన్ని ఒక మత రాజ్యాంగంగా మార్చాలని కుట్రలు పన్నుతున్నది ఆర్ఎస్ఎస్. ఇది ఫాసిస్టు లక్షణమే.

8. కార్పొరేట్ అధిపత్యాన్ని సమర్థించడం: కార్పొరేట్ శక్తులు బలపడేలా చూడటం. ఈ శక్తులే ప్రభుత్వం మీద పెత్తనం చెలాయించడం. వాళ్ల చెప్పు చేతల్లోనూ, వాళ్ల కనుసన్నల్లోనే ప్రభుత్వాన్ని నడపటం. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాన్ని పెంచి పోషించటం. ప్రపంచంలో 603వ స్థానంలో ఉన్న అదాని, మోడీ అధికారంలోకి వచ్చిన 2014 తర్వాత నుండి మొన్న మొన్నటి వరకు ప్రపంచంలో మూడో స్థానానికి ఎలా ఎదిగాడు? మోడీ, మోడీ ప్రభుత్వం అదాని లాంటి కార్పొరేట్ శక్తుల ఎదుగుదలకు నియమ నిబంధనలను కూడా ఉల్లంఘించి ఆదానికి సాయపడటం వలనే అది సాధ్యమైంది. అదాని మోడీ మైత్రి గురించి పార్లమెంట్లో ప్రస్తావిస్తే ప్రభుత్వం మౌనమే సమాధానం. అంతేకాదు వేరే కుంటి సాకులు చూపుతూ ఎదురు దాడి చేస్తూ, ప్రభుత్వమే పార్లమెంటు జరగకుండా స్తంభింప జేయటం మనం చూశాం. పార్లమెంటు సభ్యులు ఆ విషయాన్ని ప్రస్తావిస్తే, వారు ప్రస్తావించిన విషయాలను రికార్డుల నుంచి తొలగించడం, మైకులను కట్ చేయడం మోడీ ప్రభుత్వ దమననీతికి, ప్రజాస్వామ్యం మీద కనీస గౌరవం లేకపోవటానికి నిదర్శనం. కార్పొరేట్లకు కొమ్ము కాయటమంటే దేశంలోని కార్మిక, కర్షక సమస్త శ్రామిక వర్గాన్ని అణిచి ఉంచటం.



> బహుళత్వ సంస్కృతిని తొక్కిపట్టి ఏకాత్మకంగా మార్చడం దాని లక్ష్యం. మన సమాజంలో బహుళత్వంతో నిండిన భారత చరిత్రను తుడిచివేసి హిందూ మతోన్మాద, వర్ణశ్రమ ధర్మ చరిత్రనే భారత చరిత్రగా ప్రకటించడం దాని ముఖ్య ఉద్దేశం.

9. అవినీతి: మనదేశంలో మధ్యప్రదేశ్‌లోని వ్యాపం కుంభకోణం కానీ, కర్నాటకలోని అయితే ఇటీవల ఓడిన బీజేపీ ప్రభుత్వం నలభై శాతం కమిషన్ సర్కార్‌గా ముద్రపడింది. కమిషన్ లేకుండా ఏ పనికి క్లియరెన్స్ ఉండదు. వారి అనుకూల కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ సైతం 40శాతం కమిషన్‌కి బలయ్యాడు. నేను అలా ఇవ్వలేనని అలా ఇస్తే గిట్టుబాటు కాదని నన్ను అలా మానసికంగా హింస పెట్టవద్దని చెబుతూ ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నాటక కాంట్రాక్టర్ల సంఘం ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి ఈ ఘటనను గురించి అది నిజమేనని ధ్రువపరుస్తూ న్యాయం చేయమని ఉత్తరాలు కూడా రాసుకున్నారు. రాఫెల్ కుంభకోణం, ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు వారికి కారు చౌకకు అమ్మటం, ప్రయివేటు పెట్టుబడిదారుల బకాయిలను వన్ టైం సెటిల్‌మెంట్ పేరుతో వారికి లబ్ధి చేకూర్చటం, గత ఎనిమిది సంవత్సరాలలో పెట్టుబడిదారుల రుణాలు రూ.12.50 లక్షల కోట్లు మాఫీ చేయడం, అసెట్ మానిటైజేషన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులన్నింటినీ కారు చౌకకు పెట్టుబడిదారులకు అద్దెకివ్వటం ఇవన్నీ ఫాసిస్ట్ లక్షణాల నుంచి పుట్టినవే.

అందువల్ల ఈ రోజున భారత సమాజం ఎదుర్కొంటున్న ఫాసిజం మరింత లోతైనది. మరింత ప్రమాద భరితమైనది. భారతదేశంలో ఉన్న ఆధిపత్య మతం, పెత్తందారి కులాలు, నిచ్చెన మెట్ల కులవ్యవస్థ, ఆ కుల అసమానతల సమర్థన, బ్రాహ్మణీయ భావజాల అధిపత్యం, జాతుల అణిచివేత, భాషాధిపత్యం లాంటి పరిస్థితులు యూరప్‌లో ఒకనాడు ఉద్భవించిన అంతర్జాతీయ ఫాసిజానికి, ఇవి జాతీయంగా ఉన్న అదనపు లక్షణాలు తోడ్పడ్డాయి. ఈ లక్షణాలు భారతదేశంలో ఫాసిజం పెరగటానికి అనువైన భూమికను ఏర్పాటు చేశాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా మనదేశంలో ముఖ్యంగా సాంస్కృతిక రంగంలో ఈ ఫాసిజం విలయతాండవం చేస్తున్నది. ఫాసిజం భారతదేశంలో పొందిన నిర్దిష్ట రూపం హిందూ బ్రాహ్మణీయ ఫాసిజం. అది బహుళత్వ సంస్కృతిని తొక్కిపట్టి ఏకాత్మకంగా మార్చడం దాని లక్ష్యం. మన సమాజంలో బహుళత్వంతో నిండిన భారత చరిత్రను తుడిచివేసి హిందూ మతోన్మాద, వర్ణశ్రమ ధర్మ చరిత్రనే భారత చరిత్రగా ప్రకటించడం దాని ముఖ్య ఉద్దేశం. ఈ లక్ష్యాల కోసం ఎంతటి హింసకైనా, ఎంతటి చరిత్ర వక్రీకరణకైనా తెగించటం దాని కార్యక్రమం. ఇలాంటి భావజాలన్నీ ప్రతి ఘటించడం అత్యవసరం. కూలదోయటం అంతకన్నా అవసరం.

- పి.బి.చారి, సెల్:9704934614

అందానికి తులసి..



తులసి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సాధారణంగా ప్రతి ఇంట్లోనూ పెంచుతుంటారు. తులసి ఆకులు, కాండం ప్రతీది ఉపయుక్తమైనదే. ఆరోగ్యానికి తులసి మేలు చేస్తుందని అనేక పరిశోధనలు వెల్లడించాయి. అంతేకాదు, అందానికి కూడా తులసిని ఉపయోగించవచ్చు. అవేంటో తెలుసుకుందాం...

- రోజూ ఉదయాన్నే బ్రష్ చేయగానే కొన్ని తులసి ఆకుల్ని తినడం వల్ల రక్త శుద్ధి అవుతుంది.
- ముఖం తాజాగా ఉండడానికి ఏదైనా పాత్రలో కొన్ని మంచినీళ్ల తీసుకుని అందులో సగం నిమ్మకాయ రసాన్ని పిండి, అందులో ఓ పిడికెడు తులసి ఆకులు, పిడికెడు మెంతి ఆకులు వేసి కాసేపు మరిగించాలి. జుట్టుకు తగలకుండా ముఖానికి మాత్రమే ఆ ఆవిరి పట్టాలి. కొన్ని నిమిషాల తరువాత చన్నీళ్లతో ముఖం కడిగేసుకుంటే ముఖం తాజాగా మెరిసిపోతుంది.
- తులసి పొడికి కొన్ని నీటి చుక్కలు కలిపిగానీ, పచ్చి తులసి ఆకులను నూరి గానీ పేస్ట్‌లా చేసి ముఖానికి పట్టిస్తే అతి సూక్ష్మమైన మలినాలు సైతం తొలగిపోయి ముఖం సహజ లావణ్యాన్ని సంతరించుకుంటుంది.
- ఎండు తులసి ఆకు పొడిని పౌడర్‌లా రోజూ ముఖానికి పట్టిస్తే ముఖం కాంతివంతంగా మారుతుంది. ఈ పొడి ముఖం మీద ఉండే పలుచనివే కాదు గాఢమైన మచ్చల్ని కూడా తొలగిస్తుంది.
- ముఖం మీద నల్లటి మచ్చలు ఉన్నవారు నిమ్మరసం లేదా అల్లం రసం కలిపిన తులసి పేస్టును ముఖానికి పట్టించి అది ఎండిపోయే వరకు అలాగే ఉంచాలి.

ఇలా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం చేస్తే మచ్చలు తొలగిపోవడంతో పాటు ముఖం కాంతి వంతంగా, అందంగా మారుతుంది.

తొక్కతో చర్మ సంరక్షణ

ప్రస్తుత కాలంలో చర్మ సంరక్షణ కోసం మనం మార్కెట్లో దొరికే అనేక వాటిపై ఆధారపడుతున్నాము. సరిగ్గా గమనిస్తే మనం ఇంట్లో ఉపయోగించుకునే వస్తువులతోనే వాటిని తయారు చేస్తారు. అలాంటప్పుడు డబ్బులు ఖర్చుపెట్టి ఆ రసాయనాల ప్రభావం వల్ల ఇబ్బందులు పడే కన్నా సొంతంగా ఫేస్ ప్యాక్స్‌ని తయారు చేసుకోవచ్చు. అదెలాగో చూద్దాం...



సహజంగా ఏ పండ్లు తిన్నా వాటిపై తొక్కను తీసి పడేస్తాము. అయితే చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే చెత్త అనుకునే ఆపై తొక్కలో కూడా మన చర్మాన్ని కాపాడే గుణం ఉంది. వేసవి కాలంలో మార్కెట్లో నారింజా, నిమ్మ పుష్కలంగా దొరుకుతాయి. అందులో సందేహమే లేదు. ఈ పండ్ల తొక్కలలోని విటమిన్ సి చర్మ సంరక్షణలో ఎంతగానో సహాయపడుతుంది. అయితే నేరుగా ఉపయోగించడం కన్నా ఈ తొక్కలను పొడిగా చేసి పౌడరు రూపంలో ఉపయోగించుకోవడం సులభం.

బహుముఖ ప్రజ్ఞాశాలి సుభద్రాదేవి

గోవిందరాజు సుభద్రా దేవి... రచయిత, న్యాయవాది, సంఘ సేవకురాలు, సామాజిక కార్యకర్త. జన విజ్ఞాన వేదిక సభ్యురాలిగా పిల్లల్లో మూఢనమ్మకాలను తొలగించే కృషి చేస్తున్నారు. అన్నింటికంటే మించి నెల్లూరు బాలభవన్ డైరెక్టర్‌గా పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తున్నారు. ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద పిల్లలను చదువులో ప్రోత్సహిస్తున్న ఆమె పరిచయం నేటి మానవి పాఠకులకు ప్రత్యేకం...



సుభద్రాదేవి పుట్టింది కృష్ణాజిల్లా కూచిపూడి దగ్గర కాజా గ్రామం. తల్లి గోవిందరాజు సీతాదేవి, తండ్రి నరసింహారావు. ఈయన ఉమ్మడి రాష్ట్ర సెక్రటేరియట్‌లో పరిశ్రమల శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. తుంగభద్ర డ్యామ్ నిర్మాణ సమయంలో నరసింహారావు కర్ణాటక రాష్ట్రానికి డిప్యూటేషన్ మీద వెళ్ళారు. దాంతో సుభద్ర బాల్యం చాలా వరకూ అక్కడే గడిచింది. తొమ్మిదో తరగతి వరకు అక్కడే చదువుకున్నారు. అక్కడ తమిళం, తెలుగు, కన్నడ భాషల వాళ్ళు ఉండేవాళ్ళు. అందుకే ఆమెకు అన్ని భాషలతో పరిచయం ఏర్పడింది. స్కూల్లో జరిగే ప్రతి పోటీలో పాల్గొనేవారు. వ్యాసరచన, వక్తృత్వం, నాటకంలో అయితే కచ్చితంగా పాల్గొనేవారు. అంతేకాదు తుంగభద్ర డ్యామ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటెన్ టోర్నమెంట్‌లో కూడా పాల్గొనేవారు. తన టీంకు కెప్టెన్‌గా ఉండి ఎన్నో బహుమతులు తీసుకొచ్చారు.

విద్యార్థులకు వర్క్‌షాపులు

పదో తరగతి విజయవాడలో, ఇంటర్ నుండి ఎం.ఏ వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. చదువుతో పాటుగా సంగీతం, వీణా కూడా నేర్చుకున్నారు. పెండ్లి తర్వాత నెల్లూరు వెళ్ళారు. భర్త మోహన్‌రావు, లెక్చరర్‌గా చేస్తున్నారు. నెల్లూరులోనే బి.ఎల్ పూర్తి చేసి 1992లో న్యాయవాద వృత్తిని మొదలుపెట్టారు. అది చేస్తూనే తిరుపతిలో యోగాలో డిప్లొమా చేశారు. అలాగే నెల్లూరు రోటరీ క్లబ్‌లో అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. విద్యార్థులకు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించేవారు.



బాలభవన్ డైరెక్టర్‌గా...

1993లో నెల్లూరు బాలభవన్‌కు డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. అది ఒక ఎన్జీఓ. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయడం, భాష, రాత, సైన్స్ ఆవిష్కరణలతో వారిలో కొత్త ఆలోచనలను రేకెత్తించడం వంటి ఎన్నో కార్యక్రమాలు బాలభవన్ చేస్తుంది. దీని కోసం సుభద్ర నెల్లూరులోని ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లి పిల్లల్లోని ప్రతిభను వెలికితీసేవారు. వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న కళలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ వేదికలపై పిల్లలతో ప్రదర్శనలు ఇప్పిస్తున్నారు.

సాహిత్య ప్రస్థానం

ఇంట్లో తన తల్లితో పాటు, పిన్ని యద్దనపూడి సులోచనరాణి, మేనమామ నెమలికంటి రామచంద్రరావు రచయితలు కావడంతో సుభద్ర చిన్నతనం నుండి సాహిత్య వాతావరణంలో పెరిగారు. ఎన్నో పుస్తకాలు ఉండేవి. తల్లి, పిన్నితో కలిసి ఎన్నో సాహిత్య కార్యక్రమాలుల్లో పాల్గొనేవారు. వారి ప్రోత్సాహంతోనే రాయడం మొదలుపెట్టారు. అడవి బాపిరాజు, శరత్, రవీంద్రరాథ్ ఠాగూర్ సాహిత్యం విరివిగా చదివేవారు. రాసిన కవితలను అప్పట్లో ఆకాశవాణి యువకేంద్రం నుంచి వచ్చే కార్యక్రమాల్లో చదివేవారు. అలా సుభద్ర సాహిత్య ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత ఆంధ్ర భూమి వార పత్రికలో ఆమె రాసిన అనేక వ్యాసాలు, కవితలు, కథలు ప్రచురితమయ్యాయి.

మనీ ప్లాంట్

పై చదువులు, వివాహంతో కొంత కాలం పాటు సుభద్ర సాహిత్య రచన ఆగిపోయింది. అడ్వకేట్‌గా నెల్లూరులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అడ్వకేట్లల్లో ఎక్కువ మంది సాహితీవేత్తలు ఉండేవారు. దాంతో తిరిగి ఆమె కలం నుంచి కవిత్వం జలువారింది. రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు వెళ్ళడం మొదలుపెట్టారు. కొంత కాలానికి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వాటిల్లో ప్రధాన పాత్ర పోషించడం మొదలుపెట్టారు. మళ్లీ రేడియోలలో, పత్రికల్లో కవితలు రాయడం మొదలుపెట్టారు. వాటన్నింటినీ కలిపి 'మనీ ప్లాంట్' అనే కవితా సంకలనంగా తీసుకొచ్చారు.

కుటుంబ సహకారం ఉంటే...

కుటుంబంలో నాకు మంచి సహకారం లభించింది. కాబట్టే ఎలాంటి ఇబ్బందులు లేకుండా నా వృత్తి జీవితాన్ని, సాహిత్య జీవితాన్ని సమన్వయం చేసుకోగలుగుతున్నాను. ప్రతి మహిళకు కుటుంబం నుండి సహకారం అందితే తాను అనుకున్న దాంట్లో కచ్చితంగా రాణించగలుగుతుంది. లేదంటే ఏం చేయాలన్నా కష్టపడాల్సి వస్తుంది. చాలా మంది మహిళలు అలా కష్టపడే తాము అనుకున్నది సాధిస్తున్నారు. బాలభవన్ కార్యక్రమాల్లో బిజీగా ఉండడం వల్ల ఈ మధ్య నా రచనలు కాస్త తగ్గాయి. మున్ముందు మంచి కథలు రాయాలని ఉంది.

తల్లి జ్ఞాపకార్థం

తన తల్లి గోవిందరాజు సీతాదేవి జ్ఞాపకార్థం గోవిందరాజు సీతాదేవి సాహితీ వేదికను సుభద్ర నెలకొల్పారు. ప్రతి ఏడాది ఉత్తమ నవల, కథల పుస్తకాలకు అవార్డులను అందిస్తున్నారు. దీనితో పాటు ఉగాది పురస్కారాలు కూడా ఇస్తున్నారు. నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ బాల బాలికల అభ్యుదయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాడమే జీవితాశయం జీవిస్తున్నారు సుభద్రాదేవి.

సేవా కార్యక్రమాల్లో...

బాలభవన్ సేవలకు గుర్తుగా ప్రతిభా పురస్కారాన్ని అప్పటి కలక్టర్ చేతులు మీదుగా అందుకున్నారు. అశ్లీల పోస్టర్ల నిర్మూలన సంఘం అధ్యక్షురాలిగా బహిరంగ ప్రదేశాల్లో అంటించిన సినిమా పోస్టర్లను తొలగించే కార్యక్రమంలో మూడేండ్లు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక కమిటీ సభ్యురాలిగా విద్యా సంస్థల్లో మూఢ విశ్వాసాలు తొలగించేందుకు ఎంతో కృషి చేశారు. కుటుంబ సభ్యుల సహకారంతో టీఎం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందిస్తున్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో తరగతి గదులు, టాయిలెట్లు కూడా నిర్మించారు.



– సలీమ

గ్రామ పంచాయతీలకు రూ.1190 కోట్లు విడుదల

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్



గ్రామ పంచాయతీలకు రూ.1190 కోట్ల నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమావేశమై వివిధ పనులకు సంబంధించి నిధుల విడుదలపై చర్చించారు. రూ.1190 కోట్లను విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని ఆదేశించారు. ఈ నిధుల విడుదలతో గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెరుగనున్నది. హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సర్పంచుల సంఘం ప్రతినిధులు కలిసి సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌తోపాటు, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, హరీశ్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ విషయంలో చొరవ తీసుకుని పనిచేసిన మంత్రి ఎర్రబెల్లికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, తదితరులున్నారు.

సివిల్స్‌లో అమ్మాయిలదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

మెరిశారు. మంగళవారం యూపీఎస్సీ 2022 సివిల్స్ ఫలితాలను విడుదల చేసింది. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా టాప్ ర్యాంకర్లుగా అమ్మాయిలే సత్తా చాటారు. 2022 ఏడాదికి గాను మొత్తం 933 మందిని యూపీఎస్సీ ఎంపిక చేసింది. ఇందులో జనరల్ కోటాలో 345 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 99, ఓబీసీ నుంచి 263, ఎస్సీ నుంచి 154, ఎస్టీ నుంచి 72 మంది ఉన్నారు. పోస్టుల వారీగా చూస్తే ఐఏఎస్ సర్వీసులకు 180 మంది, ఐఎఫ్ఎస్ కు 38, ఐపీఎస్ కు 200 మంది చొప్పున ఎంపికయ్యారు. ఇక సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ – ఎ కేటగిరీలో 473 మంది, గ్రూప్ బీ సర్వీసెస్ లో 131 మంది ఎంపికైనట్టు యూపీఎస్సీ ప్రకటించింది.

తెలుగు విద్యార్థుల సత్తా

ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. తెలంగాణలోని నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు కుమార్తె నూకల ఉమా హారతి మూడో ర్యాంకుతో మెరిశారు. అలాగే, తిరుపతికి చెందిన జీవీఎస్ పవన్ దత్తా 22వ ర్యాంకుతో మెరిశారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన తరుణ్ పట్నాయక్ కు 33వ ర్యాంకు వచ్చింది. వరంగల్ కు చెందిన శాఖమూరి శ్రీసాయి అశ్రిత్ 40, సాయి ప్రణవ్ 60, ఆవుల సాయికృష్ణ 94, నిధి పాయ్ (హైదరాబాద్) 110, జగిత్యాల జిల్లాకు చెందిన అనుగు శివమారుతీరెడ్డి 132, రాళ్లపల్లి వసంత్ కుమార్ 157, కమతం మహేశ్ కుమార్ 200, రావుల జయసింహారెడ్డి 217, విశాఖకు చెందిన సాహిత్య 243, అంకుర్ కుమార్ 257, బొల్లం ఉమామహేశ్వరెడ్డి 270, చల్లా కల్యాణి 285, పాలువాయి విష్ణువర్ధన్ రెడ్డి 292, గ్రంథె సాయికృష్ణ 293, వీరగంధం లక్ష్మీ సుజిత 311, ఎన్. చేతనా రెడ్డి 346, శృతి యారగట్టి ఎస్ 362, సోనియా కటారియా 376, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కు చెందిన ఇప్పలపల్లి సుష్మిత 384, రేవయ్య 410, సిహెచ్ శ్రావణ కుమార్ రెడ్డి 426, ప్రకాశం జిల్లాకు చెందిన బొల్లిపల్లి వినూత్న 462, రెడ్డి భార్గవ్ 772, నాగుల కృపాకర్ 866 ర్యాంకులతో సత్తా చాటారు.

సివిల్స్‌లో ఎస్పీ కుమార్తె

- ఉమా హారతికి ఆల్ ఇండియాలో మూడో ర్యాంకు

నవతెలంగాణ– నారాయణపేట టౌన్

యూపీఎస్సీ పరీక్షలో నారాయణపేట ఎస్పీ ఎస్.వెంకటేశ్వర్లు కుమార్తె నూకల ఉమా హారతి ఆల్ ఇండియాలో మూడో ర్యాంకు సాధించారు. ఈ క్రమంలో మంగళవారం జిల్లా కలెక్టర్‌ను ఉమా హారతి కలిశారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉమాహారతికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌ను కలవగా.. శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి చదివానని, తనకు తల్లిదండ్రులు ఎంతో సహకరించారని హారతి తెలిపారు.

పోడు భూములకు పట్టాల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

పొందుతున్న వారితో పాటు నూతనంగా పోడు పట్టాలు అందుకోబోతున్న గిరిజన లబ్దిదారులతో క్రోడీకరించాలన్నారు. మిగతా రైతులకు ఏవిధంగానైతే రైతుబంధు అందుతున్నదో వారికీ అలాగే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వమే బ్యాంకు అకౌంట్‌ను తెరిచి పోడు భూముల పట్టాల యాజమానులకు నేరుగా వారి ఖాతాల్లో రైతుబంధు డబ్బులను జమచేస్తుందని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆదేశించారు. పోడు భూముల పంపిణీ కార్యక్రమానికి తానే స్వయంగా హాజరవుతానని సీఎం ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యాచరణకు సంబంధించి ఈ నెల 25న జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సు నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఆ సమావేశంలో మంత్రులు, జిల్లా ఎస్పీలు పాల్గొంటారు.

ఇండ్ల స్థలాల పంపిణీ

ఆయా గ్రామాల్లో ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇండ్ల నిర్మాణాల కోసం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వారికి పట్టాల పంపిణీ చేయాలని సూచించారు.

జులైలో గృహలక్ష్మి పథకం ప్రారంభం

గృహలక్ష్మి పథకానికి సంబంధించిన గైడ్‌లైన్స్‌ను త్వరితగతిన తయారు చేయాలనీ, జూలై నెలలో గృహలక్ష్మి పథకం ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. జూలైలోనే దళితబంధు కొనసాగింపు కోసం ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు.

నిమ్స్ ఆస్పత్రి నూతన భవనానికి శంకుస్థాపన

వైద్య ఆరోగ్య దినోత్సవమైన జూన్ 14న నిమ్స్ ఆస్పత్రి విస్తరణ పనులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారు. రెండువేల పడకలతో నూతనంగా నిర్మించనున్న సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు.

2న గన్ పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు

- అదే రోజు సచివాలయంలో జాతీయ పతాకావిష్కరణ
- 22 వరకు ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు
- రోజుకో రంగానికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు
- 22న అమరుల సంస్మరణ కార్యక్రమం
- దశాబ్ది ఉత్సవాల రోజువారీ షెడ్యూల్‌ను విడుదల చేసిన సీఎం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుంచి 22వ వరకు మొత్తం 21 రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సంబంధిత షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సెక్రెటరియేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ షెడ్యూల్‌ను ఖరారు చేశారు.

షెడ్యూల్

జూన్ 2 : హైదరాబాద్‌లోని గన్ పార్కు వద్ద గల అమర వీరుల స్థూపానికి సీఎం నివాళులర్పిస్తారు. అనంతరం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయ ప్రాంగణంలో కేసీఆర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తారు. తర్వాత దశాబ్ది ఉత్సవ సందేశాన్నిస్తారు. అదే రోజున రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ, దశాబ్ది ఉత్సవ సందేశాలుంటాయి.

జూన్ 3 : ఆ రోజును తెలంగాణ రైతు దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రైతు వేదికలే కేంద్రంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు .... రైతులతో కలిసి సామూహిక భోజనాలు చేస్తారు.

జూన్ 4 : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని, పోలీస్ శాఖ సమర్థవంతమైన సేవలను వివరించే విధంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తారు.

జూన్ 5 తెలంగాణ విద్యుత్ విజయోత్సవ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. నియోజకవర్గ స్థాయిలో వినియోగదారులు, రైతులు, విద్యుత్ ఉద్యోగుల సమావేశాలుంటాయి. ఆ రోజు సాయంత్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తారు. అదే రోజు సింగరేణి సంబురాలను కూడా నిర్వహిస్తారు.

జూన్ 6 : తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. పారిశ్రామికవాడలు, ఐటీ కారిడార్లలో సభలు నిర్వహిస్తారు.

జూన్ 7 : సాగునీటి దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆ రంగంలో సాధించిన ప్రగతిని వివరిస్తూ నియోజకవర్గాల్లో సభలుంటాయి. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తారు. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

జూన్ 8 : ఊరూరా చెరువుల పండుగను నిర్వహిస్తారు. డప్పులు, బోనాలు, బతుకమ్మలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 9 : తెలంగాణ సంక్షేమ సంబురాలు నిర్వహిస్తారు. నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ తదితర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సభలు నిర్వహిస్తారు. ఇదే అంశాలపై హైదరాబాద్ రవీంద్రభారతిలో సభ ఉంటుంది.

జూన్ 10 : తెలంగాణ సుపరిపాలన దినోత్సవంగా నిర్వహిస్తారు. అన్ని జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణల ద్వారా జరిగిన మేలును వివరిస్తారు.

జూన్ 11 : తెలంగాణ సాహిత్య దినోత్సవంగా జరుపుకుంటారు. జిల్లా స్థాయిలో కవి సమ్మేళనాలు, రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం ఉంటుంది.

జూన్ 12 : అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ రన్ నిర్వహిస్తారు. యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఉదయం ఆరు గంటలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

జూన్ 13 : తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటారు. ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానిస్తారు.

జూన్ 14 : తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవంగా నిర్వహిస్తారు. హైదరాబాద్‌లోని నిమ్స్‌లో 2 వేల పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖానా నూతన భవనానికి, విస్తరణ పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారు.

జూన్ 15 : తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంగా జరుపుకుంటారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు సాధించిన ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, ఉత్తమ మండలాల ఎంపీపీలకు సన్మానం చేస్తారు.

జూన్ 16 : తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రతి కార్పొరేషన్, ప్రతి మున్సిపాల్టీ, ప్రతి పట్టణం సాధించిన ప్రగతిని వివరించేలా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జూన్ 17 : తెలంగాణ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తారు. నూతనంగా ఏర్పడిన గిరిజన గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహిస్తారు.

జూన్ 18 : తెలంగాణ మంచినీళ్ల పండుగను నిర్వహిస్తారు.

జూన్ 19 : తెలంగాణ హరితోత్సవం ఉంటుంది. అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతారు. అటవీశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అడవులు పెరిగిన తీరును వివరిస్తారు.

జూన్ 20 : తెలంగాణ విద్యా దినోత్సవం నిర్వహిస్తారు. అన్ని విద్యాసంస్థల్లో సభలు నిర్వహించి, ఆ రంగంలో సాధించిన ప్రగతిని వివరిస్తారు. అదే రోజున ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మన ఊరు – మన బడి పాఠశాలలకు రిబ్బన్ కట్ చేస్తారు. 10 వేల గ్రంథాలయాలను, 1, 600 డిజిటల్ క్లాస్ రూంలను ప్రారంభిస్తారు. విద్యార్థులకు, వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలను నిర్వహిస్తారు.

జూన్ 21 : తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంగా నిర్వహిస్తారు. అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థనా మందిరాల్లో కార్యక్రమాలుంటాయి.

జూన్ 22 : అమరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అన్ని పల్లెలు, పట్టణాలు, నగరాలు, విద్యాలయాల్లో శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటిస్తారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ తీర్మానాలను ప్రవేశపెడతారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై కళాకారులతో భారీ ప్రదర్శన నిర్వహిస్తారు. నూతనంగా నిర్మించిన అమరుల స్మారకాన్ని సీఎం కేసీఆర్ ఆవిష్కరిస్తారు.

ఉద్యమం ఉధృతం



(మొదటిపేజీ తరువాయి)

తరలివచ్చి పాల్గొన్నారు. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. జాతీయ జెండాలను భుజాన వేసుకొని రెపరెపలాడించారు. అరుదైన సందర్భాల్లో మాత్రమే నిరసనలను అనుమతించే ఇండియాగేట్ ప్రాంతంలో భారీ పోలీసు బలగాలను మోహరించారు. వాహనాల రాకపోకలను కూడా దారి మళ్లించారు.

జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ వీల్‌ఛైర్‌లోనే హాజరయ్యారు. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియా, సంగీతా ఫోగట్, సత్యవర్త్ కడియన్ వంటి అగ్రశ్రేణి రెజ్లర్లతో పాటు వేలాది మంది ప్రజలు ప్రదర్శనలో భాగస్వామ్యం అయ్యారు. రెజ్లర్ల అభ్యర్థన మేరకు సంయుక్త కిసాన్ మోర్చాతోపాటు రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాల శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చాయి. నిర్భయ ఉద్యమం తర్వాత, ఈ ఉద్యమం ఇండియాగేట్ ప్రాంతంలో అతిపెద్ద మహిళా ఉద్యమంగా మారింది. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేసే వరకు పోరాటం నుంచి వెనక్కి తగ్గబోమని వినేశ్ ఫోగట్‌తో సహా నిరసనకారులు ప్రకటించారు. బ్రిజ్‌భూషణ్ నార్కోటెక్ పరీక్ష చేయించుకోమని చేసిన ఛాలెంజ్‌ను స్టార్స్ కూడా స్వీకరించారు.

గంజాయి రూటు మారింది

మిర్చిబజ్జీలు, సమోసాల్లో కలిపి విక్రయాలు

- పట్టణాలు సహా గ్రామాల్లోనూ గుప్పుమంటున్న మత్తుపదార్థాలు
- అంబులెన్సులు, ద్విచక్రవాహనాల్లో తరలింపు
- పట్టుబడుతున్న కేసులన్నీ రూరల్ ప్రాంతాల్లోనివే..
- ఏపీ, మహారాష్ట్ర నుంచి గంజాయి తీసుకొస్తున్న ముఠా
- 'డ్రగ్ ఫ్రీ' లక్ష్యంతో పోలీస్ శాఖ దృష్టిసారింపు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

గంజాయి రూటు మారింది. పంథా మార్చుకున్న కేటుగాళ్లు.. ఊహించని రీతుల్లో అమ్మకాలు సాగిస్తున్నారు. ఇది పట్టణాల నుంచి గ్రామాలకూ పాకింది. తినే పదార్థాల్లో కలిపి మరీ గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో రెండ్రోజుల కిందట మిర్చిబజ్జీలు, సమోసాల్లో కలిపి విక్రయిస్తుండగా పోలీసులు బట్టబయలు చేశారు. ఇన్నాళ్లు సిగరేట్ పీకల్లోనూ, కూల్ డ్రింక్స్‌లోనూ కలిపి అలవాటు చేసేవారు. ఇప్పుడు తినుబండారాల్లో కలిపి మరీ అలవాటు చేస్తున్నారు. ఇక ఇటీవల పట్టుబడుతున్న కేసులన్నీ గ్రామీణ ప్రాంతాల్లోనే కావడం గమనార్హం. ఏపీ, మహారాష్ట్ర నుంచి అడ్డదారుల్లో తీసుకొస్తున్న కేటుగాళ్లు.. అంబులెన్స్‌ల్లోనూ తరలిస్తున్నారు. విద్యార్థులు, కార్మికులే టార్గెట్‌గా విక్రయిస్తున్న ముఠా సభ్యులు వారినీ ఈ దందాలోకి లాగుతున్నారు. ఈజీమనీ కోసం యువతే పెద్దఎత్తున గంజాయి స్మగ్లింగ్‌లో చేరి జీవితాలు నాశనం చేసుకుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.

పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని రకాలుగా నిఘా పెట్టినా.. గంజాయి స్మగ్లర్లు సరికొత్త దారులను వెతుక్కుంటున్నారు. కొన్నాళ్లుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గంజాయి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఉన్నత చదువులు చదువుకుని ఎదగాల్సిన సమయంలో యువత మత్తులో జోగుతోంది. జల్సాలకు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ఈ దందాలో చేరుతున్న తీరును పోలీసులు గమనించారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో ఓ అంబులెన్స్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా.. గంజాయి బయటపడింది. కేసులు నమోదు చేసిన పోలీసులు నిందితుల నుంచి గంజాయి లింకును ఛేదించే పనిలో ఉన్నారు. అయితే నిందితులకు విక్రయించిన వారి వివరాలుగానీ, సమాచారంగానీ సరిగా లేకపోవడం, ఇతర రాష్ట్రాల్లో వారి దందా సాగడం వంటి పరిస్థితుల్లో పోలీసులు మరింత శ్రమించాల్సి వస్తోంది. ఏదేమైనా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పరిశీలిస్తే 2020లో 27 కేసులు నమోదు చేసిన పోలీసులు 71మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 381.830కిలోగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 2021లో 24 కేసులు నమోదు చేసి 384.430 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని 61మందిని అదుపులోకి తీసుకున్నారు. గతేడాది 2022లో 22 కేసులు నమోదు చేసి 59మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 33.919కిలోగ్రాముల గంజాయిని, 0.600మిల్లీ లీటర్ల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

'డ్రగ్ ఫ్రీ' లక్ష్యంతో..

'డ్రగ్ ఫ్రీ' కరీంనగర్ లక్ష్యంతో పోలీస్ శాఖ దృష్టిసారించింది. గంజాయి రవాణా, ఇతర మత్తు పదార్థాలు, పానీయాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం అక్రమ రవాణా నియంత్రణ కోసం తనిఖీలు, దాడులను కొనసాగిస్తోంది. యువతను సన్మార్గంలో పయనింపజేయాలనే ఉద్దేశంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించి పట్టుబడిన వారికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తోంది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా పీడీయాక్ట్‌లు నమోదు చేస్తోంది. ఈ ఏడాది కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 20మందిపై పీడీయాక్ట్‌లు నమోదు చేసింది.

మత్తుకు బానిసలు కావొద్దు

యువత మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు. ఎక్కువశాతం మంది యువత వాటిని మొదట సరదాగా తీసుకుని తర్వాత బానిసలుగా మారుతున్నారు. ఆ మత్తులో ఉన్మాదులుగా మారి హింసాయుత ఘటనలకు పాల్పడుతున్నారన్నారు. జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాల్సిన వయసులో ఎందుకూ పనిరాకుండా పోవడమే కాకుండా సమాజ వినాశకులుగా మారుతున్నారు. మత్తు పదార్థాలు విక్రయించినా, రవాణా చేసినా పీడీయాక్ట్‌లు నమోదు చేస్తాం.

ఎస్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ(శాంతిభద్రతలు)

వేడి వేడి బజ్జీల్లో గంజాయి గుమ్ము

వేడి వేడి బజ్జీలంటే ఎవరు ఇష్టపడరు చెప్పండి. సాయంత్రం పూట స్నాక్స్ తీసుకునే సమయంలో వేడి బజ్జీలను తింటుంటే ఆ మజానే వేరు. రుచికరమైన బజ్జీలను సాయంత్రం వేళల్లో తినేందుకు చాలామంది స్నాక్స్ సెంటర్ల ముందు క్యూ కడతారు. అదే సమయంలో బజ్జీలలో మత్తు పదార్థమైన గంజాయిని కలిపి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యవహారం రెండ్రోజుల కిందట రాజన్నసిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసింది. జీవనోపాధి నిమిత్తం ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఒక వ్యక్తి కోనరావుపేట మండలంలో ఒక హోటల్ నడుపుతున్నాడు. ఈ హోటల్‌లో బజ్జీలలో గంజాయి కలుపుతూ ప్రజలకు విక్రయిస్తున్నాడు. కొంతమంది స్థానికులు దీనిని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు హోటల్‌లో తనిఖీ చేయగా.. నిందితుడి గుట్టు బయటపడింది. గంజాయి ఆకులను ఎండబెట్టిన తర్వాత మిర్చీలు, బజ్జీలలో కలుపుతున్నట్టు పోలీసులు తేల్చారు. హోటల్ యజమానితోపాటు అతడికి సహకరిస్తున్న మరొక వ్యక్తిని రిమాండ్‌కు తరలించారు.

పీఆర్ ఇంజినీరింగ్ శాఖలో భారీగా పునర్వ్యవస్థీకరణ

- కొత్తగా 87 పోస్టుల మంజూరు
- మెరుగుపడనున్న పనితీరు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖను భారీగా పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈమేరకు గత ఆరు నెలలుగా జరుగుతున్న కసరత్తుకు మంగళవారం జారీ చేసిన జీవోతో కొలిక్కి వచ్చినట్టయింది. దాదాపు 87 పోస్టులను కొత్తగా మంజూరు చేస్తూ సర్కారు ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా మంగళవారం జీవో 18 విడుదల చేశారు. అలాగే ఆయా హోదాల్లో ఉన్న ఇంజినీర్లకు అధికారాల బదలాయింపు సైతం చేశారు. దీనికోసం మరో జీవో నెంబరు 19 జారీ అయింది. దీంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ మరింత చురుగ్గా పనిచేసేందుకు అవకాశం కలుగుతున్నది. రాష్ట్ర విద్యుత్, ఆర్ అండ్ బీ, సాగునీటి పారుదల శాఖ తరహాలోనే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖను బలోపేతం చేయాలని సీఎం కేసీఆర్ భావించారు. ఈమేరకు ప్రతిపాదనలను పంపాలని గత ఏడాది నవంబరులో ఇంజినీర్ ఇన్ చీఫ్ ఏజీ సంజీవరావును ఆదేశించారు. దీంతో ఈఎన్సీ తన శాఖలో పని, ప్రస్తుతం ఉన్న పోస్టులు, అదనపు కావాల్సిన పోస్టులతో సమగ్రంగా నివేదిక పంపారు. దీన్ని పరిశీలించిన సీఎం మరోసారి పరిశీంచి ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ బాధ్యతను ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పంచాయతీరాజ్ శాఖ ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అప్పగించారు. ఆయా దశలు, స్థాయిల్లో సంప్రదింపుల అనంతరం పంపిన ప్రతిపాదలను తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదముద్రవేశారు. ఆ మేరకు మంగళవారం జీవోలు విడుదల అయ్యాయి. పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన అనంతరం అన్నిస్థాయిల్లో కొత్తగా మరో 87 పోస్టులు ఆయా స్థాయిల్లో పెరిగే అవకాశం ఉంది. దీంతో ఆ శాఖ పనితీరు మరింత మెరుగుపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ప్రకారం కొత్తగా నాలుగు చీఫ్ ఇంజినీర్, 12 సర్కిల్ ఇంజినీర్, 11 డివిజనల్ ఇంజినీర్, 60 సబ్ డివిజనల్ ఇంజినీర్ పోస్టులను మంజూరు చేసింది. వివిధ స్థాయిల్లో ఇంజినీర్లకు పనులు మంజూరు చేసే అధికారం కల్పించింది. డీఈఈకి ఏడాదికి రూ. 5 లక్షలు, ఈఈకి ఏడాదికి రూ. 25 లక్షలు, ఎస్ఈకి రూ.కోటి, సీఈకి రూ.2.5 కోట్లు, ఈఎన్సీకి రూ.54 కోట్ల వరకు పరిపాలనా అనుమతులు ఇచ్చే అధికారం కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పీఆర్ ఇంజినీరింగ్ శాఖలో సంబరాలు నిర్వహించారు. అన్ని జిల్లాల్లో ఇవి జరిగాయి.

సీఎంకు కృతజ్ఞతలు : ఏజీ సంజీవరావు, ఈఎన్సీ

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు భారీగా పోస్టులు మంజూరు చేసినందుకుగాను ఈఎన్సీ ఏజీ సంజీవరావు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ మరింత మెరుగ్గా నిర్వహించి సీఎం గారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న పీఆర్ ఇంజినీరింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఇంజినీర్లు, ఉద్యోగులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈఎన్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోస్టులు మంజూరయ్యాయని చెప్పారు. నేను ఈఎన్సీగా ఉన్నప్పుడు శాఖను పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరణకు చేయడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇందుకు సహకరించిన మంత్రులు హరీశ్‌రావు, దయాకర్‌రావు, ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ , ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఏ.శాంతికుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కె.రామకృష్ణారావు, సుల్తానీయా, సీఎంవో కార్యదర్శి స్మితా సభర్వాల్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యాలయంలో ఇంజినీర్లు, ఉద్యోగులు టపాసులు పేల్చారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సీఈ జి సీతారాములు, ఎస్ఈలు అశోక్, ఎం. సురేశ్, ఈఈ డి రమేశ్‌కుమార్, బిశ్రీహరి, ఏటీఎంఎ ముజీబ్, డిప్యూటీ ఈఈ అబ్బు శ్రీనివాస్, టీఎస్‌పీఆర్‌ఈఏ ఉపాధ్యక్షులు జి.నరేంద్రప్రసాద్, పి చంద్రమౌళి, ఎం. భూమన్న, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం లింక్ 3 పనులు సంపూర్ణం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన లింక్ 3 పనులు సంపూర్ణమయ్యాయి. దీంతో రాజరాజేశ్వర జలాశయం నుంచి ఎగువ మానేరుకు గోదావరి జలాలు ఎదురెక్కే సమయం ఆసన్నమైంది. రామగుండం ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు, ఎత్తిపోతల సలహాదారు పి. పెంటారెడ్డి నేతృత్వంలో సోమవారం అర్ధరాత్రి నుంచి చేస్తున్న వెట్ రన్ ప్రయత్నాలు మంగళవారం విజయవంతమయ్యాయి. అనంతరం మల్కపేట రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు పరవళ్లు తొక్కాయి. అక్కడి నుంచి సింగసముద్రం, ఆపై ఎగువ మానేరుకు జలాలు తరలనున్నాయి. లింక్ 3 ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తంగా లక్ష ఎకరాలకు సాగునీరందనుండగా, దాదాపు 150 చెరువులను నింపనున్నారు. ఈ మేరకు సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

వీఓఏల సమ్మె పరిష్కారం కోసం చొరవ చూపండి

సీఎం ప్రధాన సలహాదారులు సోమేశ్‌కుమార్‌కు సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐకేపీ వీఓఏల సమ్మె పరిష్కారం కోసం చొరవ చూపి సీఎం కేసీఆర్‌తో స్పష్టమైన ప్రకటన చేయించాలని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు బి.సోమేశ్‌కుమార్‌ను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ కోరారు. సీఎం ప్రధాన సలహాదారులుగా నియమితులైన ఆయన్ను వారు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీఓఏలు చేస్తున్న సమ్మె గురించి వివరించారు. వారి డిమాండ్లను ప్రస్తావించారు. వారికి రూ.3,900 వేతనం మాత్రమే అందుతున్న దన్నారు. దాంతో వారి కుటుంబాలు గడవటం కష్టమైతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ పనికి తగిన గుర్తింపు గానీ, వేతనం గానీ ఇవ్వడం లేదని వాపోయారు. రోజురోజుకీ వారిపై పని భారం పెంచుతూ పని భద్రత కల్పించకుండా విస్మరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా సోమేశ్‌కుమార్ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని హామీనిచ్చారు. సెర్ప్ సీఈఓ సందీప్ కుమార్ సుల్తానియాతో మాట్లాడుతాననీ, చర్చలకు యూనియన్ ప్రతినిధి బృందాన్ని పిలవాలని కోరతానని చెప్పారు.

రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్

నకిలీ విత్తనాల నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు : సీపీ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-హయత్‌నగర్

రైతే దేశానికి వెన్నెముక.. రైతు లేనిదే దేశం లేదని.. వారిని మోసం చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ హెచ్చరించారు. నకిలీ విత్తనాల సరఫరా, క్రయ విక్రయాలపై తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం రాచకొండ సీపీ ఎల్‌బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అంటగట్టి రైతులను మోసం చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాల కట్టడిలో వ్యవసాయ అధికారులకు కమిషనరేట్ తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. నకిలీ విత్తనాల అమ్మకం, సరఫరా వంటివి చేసినందుకు కమిషనరేట్ పరిధిలో ఐదేండ్లలో 14 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశామని తెలిపారు. రైతులు విత్తనాల ప్యాకెట్ల మీద అధీకృత సమాచారం, లోగో వంటి వాటిని బాగా పరిశీలించాకే కొనాలని సూచించారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయశాఖ అధికారులు ధ్రువీకరించిన ప్రముఖ కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నకిలీ విత్తన, ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ మరేమైనా విత్తనాలు ఇస్తామని మాయమాటలు చెబితే వారి వివరాలను ప్రజలు పోలీసులకు చెప్పాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ, యాదాద్రి, మల్కాజిగిరి- మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ సక్సెస్

- త్వరలోనే ప్రారంభానికి సన్నాహాలు
- 60వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు



నవతెలంగాణ - కొనరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో కాళేశ్వరం ప్యాకేజీ-9లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 3టీఎంసీ సామర్థ్యం గల మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ మంగళవారం సక్సెస్ అయింది. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్‌ను చేపట్టేందుకు అధికారులు పక్షం రోజులుగా క్షేత్ర స్థాయిలో పనిచేశారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పంపుహౌజ్‌లో మోటర్లను ప్రారంభించి గోదావరి జలాలను మంగళవారం ఉదయం 7గంటలకు మల్కపేట జలాశయంలోకి ఎత్తి పోశారు. ట్రయల్ రన్ పనులను చీఫ్ ఇంజినీర్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి, ఎంఆర్‌కెఆర్ ఏజెన్సీల ప్రతినిధులు దగ్గరుండి పర్యవేక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ట్రయల్ రన్‌పై ఎప్పటికప్పుడూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్యాకేజీ-9 కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్ రెడ్డి ట్రయల్ రన్ సమన్వయ బాధ్యతలు చూసారు.రూ.504 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నిర్మాణంతో 60వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందడంతోపాటు 26,150ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కానుంది. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో రైతాంగం సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి. త్వరలో ప్రాజెక్టును ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఎలక్ట్రిక్ టూవీలర్లపై ప్రోత్సాహకాల తగ్గింపు

కేంద్రం నిర్ణయంపై రెడ్కో చైర్మెన్ ఫైర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎలక్ట్రిక్ టూ వీలర్లపై కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను కుదిస్తూ గెజిట్ జారీ చేసింది. దీన్ని తెలంగాణ పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (రెడ్కో) చైర్మెన్ వై సతీశ్‌రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుందని చెప్పారు. ఇప్పటివరకు ఒక్కో ఎలక్ట్రిక్ టూవీలర్‌పై రూ.15వేలు ప్రోత్సాహకం ఉండేదనీ, కేంద్ర ప్రభుత్వం దాన్ని రూ.10వేలకు తగ్గించిందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు వాహనంధరపై గరిష్టంగా 40 శాతం వరకు ప్రోత్సాహకం ఉండేదనీ, దాన్నిప్పుడు గరిష్టంగా రూ.10వేలు, లేదా వాహనధరలో 15 శాతానికి పరిమితం చేస్తూ కేంద్రం గెజిట్ ఇవ్వడం సరికాదన్నారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు కొనాలనుకున్న వారికి ఇబ్బందిగా మారుతుందనీ, ఈ నిర్ణయాన్ని పునఃస్సమీక్షించాలని మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. 2030 నాటికి దేశంలో పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా చూస్తామని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పారనీ, కానీ క్షేత్రస్థాయి నిర్ణయాలు అందుకు తగినట్టు లేవన్నారు. ఇప్పుడిప్పుడే ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్నదనీ, ఇలాంటి టైంలో ప్రోత్సాహకాలు కుదించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మౌలిక వసతులు పెంచడంపైనా కేంద్రం పెద్దగా ఆసక్తి చూపించడం లేదని విమర్శించారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం సోలార్‌పైనా ట్యాక్స్‌ల భారం మోపిందనీ, ఆ పరికరాలపై జీఎస్టీని 5 శాతం నుంచి 12 శాతానికి పెంచిందన్నారు. సోలార్ పీవీ సెల్స్ దిగుమతిపై 25 శాతం, సోలార్ పీవీ మాడ్యూల్స్ దిగుమతిపై 40 శాతం కస్టమ్స్ డ్యూటీ వసూలు చేస్తున్నదని వివరించారు. కేంద్రం తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కోరారు.

అప్పల బాధ తాళలేక.. రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-రేగొండ

అప్పుల బాధ తాళలేక రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రామన్నగూడెం తండాలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నగూడెం తండాకు చెందిన బాదావత్ వీర్య(50) తన రెండెకరాల భూమితో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి సాగు చేస్తున్నాడు. రెండు సంవత్సరాల నుంచి పంటలు సరిగ్గా పండకపోవడంతో సాగు తీసుకొచ్చిన పెట్టుబడి అప్పు పెరిగిపోయింది. దీంతో అప్పు ఎలా తీర్చాలని మనస్తాపానికి గురయ్యాడు. అలాగే చిన్న కూతురు పెండ్లి కుదరడంతో మళ్లీ అప్పు ఎక్కడ తేవాలని ఆందోళన చెందాడు. ఈ క్రమంలో ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతన్ని పరకాల ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. రైతు కొడుకు బాధావత్ వినోద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రేగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



15 రోజులుగా నీళ్లు లేవ్..

ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

నవతెలంగాణ-వెంకటాపురం

మూడు నెలలుగా తాగు నీటికోసం అవస్థ.. 15 రోజులుగా తాగునీరు వచ్చినా రెండు బిందెలే.. అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. దీంతో విసిగి వేసారిన ములుగు జిల్లా వెంకటాపురం ఉప్పెదు గొల్లగూడెం మహిళలు మంగళవారం భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో బైటాయించారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ సంఘటన ప్రాంతానికి వెళ్లారు. ఆందోళన విరమించాలని గ్రామస్తులతో చర్చించారు. 15 రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న ఒక్క బోరు మరమ్మతులకు గురైందని వివరించారు. బోరు పనిచేయక, పంచాయతీ నల్ల రాక తాగునీటికి ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ విషయాన్ని సర్పంచ్, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు చెప్పారు.

సంబంధిత అధికారులు హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. అధికారులు ఫోనులో గ్రామస్తులతో మాట్లాడి స్పష్టమయిన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రేవంత్ రెడ్డి వాఖ్యలు అర్ధరహితం

గట్టు రామచంద్రరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిలపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని ఆ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రామచందర్‌రావు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. రేవంత్ రెడ్డికి సొంత పార్టీలోనే అభద్రత ఉందని విమర్శించారు. బండి కాంగ్రెస్‌ది..డ్రైవర్ టీడీపీవాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు అనే అంశంపై ఇప్పటి వరకు తమ పార్టీలో చర్చించలేదని గుర్తు చేశారు. పొత్తుల విషయాన్ని ఇప్పుడే తేల్చబోమని చెప్పారు.

కాళేశ్వరం తెలంగాణకు గుదిబండ : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరంప్రాజెక్టు తెలంగాణకు తలమానికం కాదనీ, అది రాష్ట్రానికి గుదిబండగా మారుతుందని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఆ ప్రాజెక్టు జీవాధారం కాదనీ, కేసీఆర్ కుటుంబానికి కమీషన్ల ధార అని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. లక్షల ఎకరాలకు నీళ్లిస్తే..తొమ్మిదేండ్లలో 9 వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారో తెలపాలని కోరారు. దీనిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బయటి దేశాల్లో సైతం కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడి రైతులు వీరి మాటలు నమ్మేంత పిచ్చోళ్లు కాదని తెలిపారు.

నవ, యువ తోరణాలుగా రాష్ట్ర క్రీడా ప్రాంగణాలు

సీఎం కప్‌తో జిల్లాల్లో జోష్

- ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో
- విజేతలకు పతకాలు అందజేసిన ఆంజనేయగౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కప్‌తో జిల్లాల్లో జోష్ పెరిగింది. ఉత్సాహ భరిత వాతావరణంలో ఆటల పోటీలు జరుగుతున్నాయి. క్రీడా ప్రాంగణాలు కిక్కిరిపోయాయి. విజేతలకు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మెడల్స్ అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో సీఎం కప్ పోటీల్లోని విజేత లకు శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ పతకాలను అందజేశారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ పోటీల సందర్భంగా క్రీడా పోటీల తీరుని ఆయన పర్యవేక్షించారు. క్రీడా పోటీల్లో తల పడుతున్న జట్లను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఖోఖో, బాస్కెట్ బాల్, రైఫిల్ షూట్‌లలో ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జిల్లా డీవైఎస్‌ఓ పరంధామ రెడ్డి బీఆర్‌ఎస్ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణ చైతన్యతో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శాట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడల్లో 617 మండల కేంద్రాలలో నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా లోని మండలాల్లోనే పదహేను వందల మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడా కారులను తయారు చేయడమే లక్ష్యంగా క్రీడలను ప్రోత్సహిస్తు న్నామని తెలిపారు. రాష్ట్రంలో 17వేల క్రీడా ప్రాంగా ణాలను నిర్మించామని, వాటిని కేర్ టెకర్లుగా సంరక్షించుకోవాలని సూచించారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో నిజామాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్, ఈషాసింగ్, కొత్తగూడెంకి చెందిన క్రికె టర్ త్రిష, చెస్‌లో గ్రాండ్ మాస్టర్‌గా నిలిచిన ఆదిత్య లాంటి వారు అద్భుతమైన విజయాలు సాధిస్తున్నా రని వివరించారు. క్రీడాకారులకు ప్రొఫెషనల్ కోర్సు ల్లో 0.5శాతం, ప్రభుత్వ ఉద్యోగాలలో రెండు శాతం ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పీఈటీల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధు లు,క్రీడాకారులు, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా కేంద్రంలో

నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కంచెర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ఆంజనేయగౌడ్ క్రీడా పోటీలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి, గ్రంథా లయం చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డితో కలసి విలేకర్ల సమావేశంలో ఆంజనేయగౌడ్ మాట్లాడారు. సీఎం కప్‌కి అద్భుతమైన స్పందన వస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా క్రీడాకారులకు జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతాలలో ఖరీదైనా 600 గజాల ఇండ్ల స్థలాలు, అత్యున్నత నగదు పురస్కారాలు ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నట్టు తెలిపారు.

అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ 25న విచారించాలి

- తెలంగాణ హైకోర్టుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై ఈ నెల 25న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరపాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అంతవరకూ తనను అరెస్టు చేయకుండా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అవినాష్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తాను దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించేలా తెలంగాణ హైకోర్టును ఆదేశించాలని కోరుతూ వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌కు హత్య కేసు దర్యాప్తును ట్రయల్ కోర్టు పర్యవేక్షించ వచ్చా.. లేదా? అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని వివేకా కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన అప్లికేషన్‌ను జత చేసింది. ఈ రెండింటినీ కలిపి మంగళవారం జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నరసింహతో కూడిన సుప్రీంకోర్టు వెకేషన్ ధర్మాసనం విచారించింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 24న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరువాత కూడా తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకోకపోవడం పట్ల సుప్రీం కోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది.

ఫారం నెం. CAA-2

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230(3) మరియు కంపెనీల (కాంప్రమైజెస్, అరేంజిమెంట్స్ మరియు అమాల్గమేషన్స్) రూల్స్, 2016) రూల్స్ 6&7 అనుసరించి.
నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షంలో
కంపెనీ దరఖాస్తు సి.ఎ.(సిఎఎ) నెం.21/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం, 2013 విషయంలో మరియు
సెక్షన్ 230 నుండి 232 మరియు కంపెనీల చట్టం, 2013లోని ఇతర వర్తించు నియమాలు మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో

రోడ్డెక్కిన్న అన్నదాతలు

తరుగు పేరుతో అడ్డగోలు కోత పెడుతున్నారని ఆగ్రహం

- తూకం వేసినా లారీలు పంపరా..
- వెంటనే ధాన్యం తరలించాలని డిమాండ్

నవతెలంగాణ-బోయినిపల్లి/ చందుర్తి / జుక్కల్

తేమ, తాలు పేరుతో ఇష్టారీతిన కోత పెడుతున్నారని, తూకం వేసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించడంలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు రోడ్డెక్కారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అన్నదాతలు ఆందోళనలు చేశారు. ఇసుకను తరలించేందుకు ఉన్న లారీలు ధాన్యాన్ని తీసుకెళ్లడానికి ఎందుకు ఉండవని ప్రశ్నించారు.

సిరిసిల్ల జిల్లాలోని బోయిని పల్లి మండలం బురుగుపల్లి గ్రామంలో తరుగు పేరుతో తూకం లో అడ్డగోలుగా కోతపెడుతున్నారని ధర్నా రైతులు చేపట్టారు. వారికి మద్దతుగా సీపీఐ (ఎం) మండల కన్వీనర్ గురుజాల శ్రీధర్ మాట్లా డుతూ.. తాలు, తేమ వంటి కారణాలు చూపి బస్తా కు నాలుగైదు కిలోలు కోతపెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నగేష్, చంద్రయ్యా కిష్టయ్యా, రామ లింగయ్యా, మల్లేశం, సత్తాయ్యా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తూకం వేసిన వరి ధాన్యాన్ని తరలించడం లేదని చందుర్తి మండలం మూడపల్లి గ్రామ రైతులు వేములవాడ-కోరుట్ల రహదారిపై బైటాయించారు. రహదారిపై ధాన్యం బస్తాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ ఘటనా స్థలానికి వచ్చి హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో రైతులకు సర్పంచ్ అంజిబాబు, కిసాన్ సెల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మద్దతు తెలిపారు.

ధాన్యం తరలించేందుకు లారీలు ఉండవా..?

ఇసుక తరలించేందుకు లారీలుంటున్నాయని, కానీ ధాన్యం తరలించేందుకు ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు లేవనే కారణంతో కొనుగోలు కేంద్రాలు మూసివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో 161వ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. లారీలు లేవనే సాకుతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసేశారని తెలిపారు. ఇసుక తరలించేందుకు లారీలు నడుస్తున్నా యని, ధాన్యం తరలించేందుకు మాత్రం లారీలు లేవంటున్నారని వాపోయారు.

ఆ లారీలన్ని రాజకీయ నాయకులవే కావడంతో రెవెన్యూ, పోలీస్ శాఖ వారు పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డుపై వాహనాల టైర్లు వేసి మంటపెట్టి నిరసన చేపట్టారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై ఇరువైపులా వాహ నాలు బారులు తీరాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి ఆందోళన విరమింపజేశారు.

సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన సీఎస్‌బీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమి సత్తాచాటింది. మరోసారి విజయకేతనం ఎగురవేసింది. సివిల్స్ మెంటర్, ఐఏఎస్ మల్లవరపు బాలలత ఆధ్వర్యంలోని ఈ అకాడమికి ఈ ఏడాది ర్యాంకుల పంట పండింది. గతంకంటే ఈసారి ఎక్కువ ర్యాంకులను సాధించడం గమనార్హం. 18 ర్యాంకులను సీఎస్‌బీ అకాడమి విద్యార్థులు సాధించినట్టు తెలుస్తున్నది. అందులో 22, 40, 200, 217, 222, 285, 384, 410, 460, 510, 558, 583, 593, 640, 759, 801, 827, 885 ర్యాంకులున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో బాలలత మాట్లాడుతూ జాతీయ స్థాయి పరీక్షల్లో తెలుగు విద్యార్థులు సత్తాచాటడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

తమ అకాడమి ద్వారా ఏడెనిమిదేండ్లలో సుమారు వంద మందికిపైగా సివిల్ సర్వెంట్లను దేశానికి అందించామని వివరించారు. రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల నుంచి మరింత మంది సివిల్ సర్వెంట్లను దేశానికి అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ర్యాంకులు పొందిన పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ శిక్షణ సమయంలో బాలలత మెళకువలు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ఆమె విలువైన సూచనలు, సలహాల వల్ల సివిల్స్ ఇంటర్వ్యూలో కఠినమైన ప్రశ్నలను సైతం విజయవంతంగా ఎదుర్కొన్నామని వివరించారు. ఇప్పుడు ర్యాంకులు పొంది విజేతలుగా నిలిచామని చెప్పారు.

సివిల్స్‌లో ప్రథమ ర్యాంకు పొంది ప్రజ్ఞ ఐఏఎస్

యూపీఎస్సీ ప్రకటించిన సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులను ప్రజ్ఞ గ్రూప్ ఆఫ్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూషన్ సాధించింది. మొత్తం 73 మంది సివిల్స్ అర్హత సాధించారని ఆ సంస్థ చైర్మెన్ పి తేజ్ స్వరూప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్స్ ర్యాంకుల్లో టాప్‌టెన్‌లో ఇద్దరు, వందలోపు ర్యాంకుల్లో 13 మందితోపాటు మరో 58 మంది తమ విద్యార్థులే ఉన్నారని వివరించారు. ప్రథమ ర్యాంకు ఇషిత కిషోర్, ద్వితీయ ర్యాంకు గరిమా లోహియాకు అభినందనలు తెలిపారు.ప్రిలిమినరీ స్థాయి నుంచే మెయిన్స్ లక్ష్యంతో శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు అభ్యర్థులను సన్నద్ధం చేయడం తమ ప్రత్యేకత అని తెలిపారు. యూపీఎస్సీ ఇంటర్వ్యూ బోర్డు మాజీ సభ్యులతో అభ్యర్థులకు శిక్షణ, సలహాలు ఇప్పిస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగళూర్, పూణే, తిరుపతి, ఢిల్లీ కేంద్రాల్లో తమ బ్రాంచీల్లో విద్యార్థులకు శిక్షణిస్తున్నామని వివరించారు.

రేపు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు : వ్యకాస

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ, పట్టణ పేదలకు ఉపాధి పనులను కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నట్టు గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కమిటీ ప్రకటించింది. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె కాంతయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలమల్లేష్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సుకు రాజ్యసభ సభ్యులు వి శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఎస్ పాల్, ఆకునూరి మురళి, పీఎంసీ జాతీయ కార్యదర్శి బిడిఎ సత్యబాబు బోసు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

వ్యవసాయ కార్మికులు పెద్దసంఖ్యలో హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- బోయినపల్లి వినోద్‌కుమార్‌కు టీఆక్టా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,335 మంది కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల సంఘం (టీఆక్టా) డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం రామేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.

అమరుల స్మారక చిహ్నం పనుల్లో వేగం పెంచాలి

- నిర్ణీత గడువులోగా పూర్తి కావాలి
- అతి త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం మంత్రి వేముల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం ఆదేశాల మేరకు హుస్సేన్‌సాగర్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణ తుదిదశ పనుల పురోగతిని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. త్వరలో కేసీఆర్ చేతుల మీదుగా దాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో తుదిదశ పనుల్లో వేగం పెంచాలని అధికారులను, వర్క్ ఏజెన్సీని మంత్రి ఆదేశించారు. అనంతరం సచివాలయం, అమరవీరుల స్మారక స్థూపం ముందు జరుగుతున్న రోడ్డు జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి వెంట ఆర్అండ్‌బీ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

ఎస్‌సీఈయూ రాష్ట్ర మహాసభ విజయవంతం

- 43 మందితో నూతన కమిటీ ఎన్నిక :యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

నవతెలంగాణ-గోదావరిఖని

గోదావరిఖని కేంద్రంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయీ స్ యూనియన్ రాష్ట్ర మహాసభ రెండ్రోజులపాటు విజయవంతంగా జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 43 మందితో ఎస్‌సీఈయూ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసినట్టు రాజారెడ్డి తెలిపారు. 18 మందిని రాష్ట్ర ఆఫీస్ బెరర్స్‌గా, 25 మందిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు చెప్పారు. మరోసారి గౌరవ అధ్య క్షులుగా ఈ. రాజారావు, రాష్ట్ర అధ్యక్షునిగా తుమ్మల రాజా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద నరసింహారావు, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎస్.నాగరాజు గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బి.మధు, రాష్ట్ర కోశా ధికారిగా వై వెంకటేశ్వర్లు ఎన్నికైనట్టు వివరించారు. రామగుండం రీజియన్‌లోని ఆర్జీ 1 నుంచి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మెండె శ్రీనివాస్, కార్యదర్శులు గా మేదరి సారయ్య, ఆసరి మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా సీహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్కే గౌస్, దాసరి సురేష్, ఆరెపల్లి రాజమౌళి, అన్నం శ్రీనివాస్, పి.శ్రీనివాస రావు, మల్యాల శ్యామలను, ఆర్జీ 3 నుంచి ముగ్గురు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్‌గా, నలుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఈ మహాసభలో సింగరేణి కార్మికుల సమస్యలపై నివేదిక ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించామన్నారు. నాయకులు మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, ఆసరి మహేష్, ఎస్కే గౌస్, ఆరెపల్లి రాజమౌళి, దాసరి సురేష్, ఎం. శ్రీహరి, ఐ.రమేష్, జీ.శంకర్, ఇ.సతీష్ కుమార్, జే మల్లేష్, ఎ.రాజయ్య తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లోకి ఎన్‌సీపీ నేత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్‌ఎస్‌లోకి మహారాష్ట్ర నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర వ్యాపార వర్గాలు కూడా పార్టీలో చేరుతున్నారు. మంగళ వారం కేసీఆర్ సమక్షంలో నాందేడ్‌కు చెందిన ఎన్‌సీపీ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ షెడ్క్ చేరారు. కార్యక్రమంలో రమేష్ పర్సెవార్, రాంశెట్టి, మనోజ్ షారోడే, పఠాన్, శరద్‌కంబ్లె అడ్వకేట్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఫారం సం. ఐఎన్‌సి-26

(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)
కేంద్ర ప్రభుత్వం, ఆగ్నేయ విభాగం, హైదరాబాద్ వారి సమక్షంలో

హైదరాబాద్-500027, తెలంగాణ, ఇండియా.
.... పిటీషనర్

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డు ఆఫీసును "తెలంగాణ రాష్ట్రం" నుండి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని"కి మార్చుటకు కంపెనీకి వీలుగా 15 మే, 2023, సోమవారం రోజున నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద చేసిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు ఆమోదం కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వంనకు కంపెనీ దరఖాస్తుచేయ ప్రతిపాదిస్తుంది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరైనా వ్యక్తికి ఏదేని ఆసక్తి కలిగియున్న వారు, ఇన్వెస్టర్ కాంప్లైంట్ ఫారం నింపుట ద్వారా ఎంసిఎ-21 పోర్టల్ (www.mca.gov.in)పై కాని డెలివర్ చేయవచ్చును లేదా డెలివర్‌కు కారకులు కాగలరు లేదా దిగువ ఇవ్వబడిన పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి పద్నాలుగు (14) రోజుల్లోగా, రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి అతని/ఆమె ఆసక్తిస్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలు చూపుతూ ఒక అఫిడవిట్ ద్వారా మద్దతుగా అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును.

రిజిస్టర్డు ఆఫీసు: ఇ.నం.3-4-754, బర్కత్‌పుర, హైదరాబాద్-500027, తెలంగాణ.

దరఖాస్తుదారు తరపున

సం/-
చంద్ర లత సైది
(మేనేజింగ్ డైరెక్టర్)
డిఐఎన్: 00520450

తేది: 23.05.2023
ప్రదేశం: హైదరాబాద్

సరదు ఆదేశం అనుసరించి మరియు ఆదేశించినట్లుగా ఇందుమూలంగా దానిపై తదుపరి ప్రకటనను ఇవ్వడమేమనగా, **అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరీ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతల సమావేశం 24.06.2023న ఉ॥ 12:30గం.లకు 3వ అంతస్తు, ఆస్ట్రాల్ హైట్స్, రోడ్ నం.-1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034** వద్ద నిర్వహించబడును. మరియు సవరించినట్లుగా కంపెనీల (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలతో అనుసరించి ఏదైతే ఆ సమయమును మరియు ప్రదేశం వద్ద అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరీ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతలు హాజరై మరియు ఓటువేయవలసిందిగా కోరబడుచున్నది.

బ్యాలెట్ పేపర్ (పోల్) ద్వారా ఓటింగ్ సదుపాయాలు రుణదాతల కొరకు ట్రిబ్యునల్ సమాచార సమావేశం వద్ద అందుబాటులో ఉంటాయి. **28.02.2023** నాటికి అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరీ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతలుగల వారు మాత్రమే పోల్ ద్వారా సమావేశం వద్ద హాజరై మరియు ఓటు వేయుటకు అనుమతించబడుదురు.

సదరు స్కీమ్ కాపీలు, మరియు సెక్షన్ 230 క్రింద నివేదికను కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద లేదా దాని కౌన్సిల్ యొక్క ఆఫీసు వద్ద, శ్రీ వై. సూర్యనారాయణ, ఫ్లాట్ నం.106, మొదటి అంతస్తు, నిర్మల్ టవర్స్ 200, సాయి బాబా టెంపుల్ దగ్గర, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082 వద్ద ఉచితంగా పొందవచ్చును. వ్యక్తులు అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతలు సమావేశం వద్ద హాజరై మరియు ఓటువేయుటకు అనుమతించబడుదురు. వారు స్వయంగా లేదా ప్రాక్సీ ద్వారా ఓటువేయవచ్చును. ప్రాక్సీలు సమావేశంకు 48గం.లకు ఆలస్యంకాకుండా ముందుగా కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద నిర్ణీత ఫారంలో అన్ని ప్రాక్సీలు డిపాజిట్‌చేయవలెను.

ప్రాక్సీ ఫారాలు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద పొందవచ్చును.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వద్ద బెంచ్ వారు, సదరు సమావేశం కొరకు చైర్‌పర్సన్‌గా శ్రీ ఎం. మహారాశి విశ్వరాజ్, అడ్వకేట్‌ను మరియు స్క్రూటినైజర్‌గా మిస్ వృదుల సిహెచ్, అడ్వకేట్‌ను నియమించారు. పై- పేర్కొన్న స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, సమావేశంలో ఆమోదించబడినచో, అది గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.

తేది: 22 మే, 2023
హైదరాబాద్

సం/- పోచన అశ్విన్ రెడ్డి
అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్/ అధీకృత ప్రతినిధి.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో
సి.ఎ.(సిఎఎ) నం.11/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం, 2013 (18 ఆఫ్ 2013) విషయంలో
కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 66తో చదువబడే సెక్షన్లు 230 మరియు 232 విషయంలో
మరియు
సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలన్నీ
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
ఆఫ్
అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్
(గతంలో లానెటెక్ ఫార్మాసిటికల్స్ లిమిటెడ్)
(ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ)
విత్
అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
(ట్రాన్స్‌ఫెరీ కంపెనీ)
మరియు
వారి సదరు వాటాదారులు& రుణదాతలు

మెసర్స్ "అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్" కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద 21.04.2008న పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్‌గా మారింది.

సిఐఎన్: యు24232టిజి2008పిఎల్‌సి058745, మరియు రిజిస్టర్డు ఆఫీసు: 802, ఆస్ట్రాల్ హైట్స్, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500034.

...దరఖాస్తుదారు/ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ

అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ యొక్క ట్రేడ్ రుణదాతల సమావేశం యొక్క ప్రకటన ప్రచురణ యొక్క నోటీసు

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఆదేశం తేది 03.05.2023 ఆధారంగా ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) మరియు అపర్ణ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరీ కంపెనీ) మరియు వాటి సదరు వాటాదారులు& రుణదాతలు మధ్య స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ యొక్క ఆమోదంతో లేదా ఆధునీకరణలు లేకుండా పరిగణించు నిమిత్తం అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతల సమావేశం నిర్వహించవలసిందిగా ఆదేశించబడినది.

సదరు ఆదేశం అనుసరించి మరియు ఆదేశించినట్లుగా ఇందుమూలంగా దానిపై తదుపరి ప్రకటనను ఇవ్వడమేమనగా, **అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతల సమావేశం 24.06.2023న ఉ॥ 11:00గం.లకు 3వ అంతస్తు, ఆస్ట్రాల్ హైట్స్, రోడ్ నం.-1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034** వద్ద నిర్వహించబడును. మరియు సవరించినట్లుగా కంపెనీల (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలతో అనుసరించి ఏదైతే ఆ సమయమును మరియు ప్రదేశం వద్ద అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతలు హాజరై మరియు ఓటువేయవలసిందిగా కోరబడుచున్నది.

బ్యాలెట్ పేపర్ (పోల్) ద్వారా ఓటింగ్ సదుపాయాలు రుణదాతల కొరకు ట్రిబ్యునల్ సమాచార సమావేశం వద్ద అందుబాటులో ఉంటాయి. **28.02.2023** నాటికి అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతలుగల వారు మాత్రమే పోల్ ద్వారా సమావేశం వద్ద హాజరై మరియు ఓటు వేయుటకు అనుమతించబడుదురు.

సదరు స్కీమ్ కాపీలు, మరియు సెక్షన్ 230 క్రింద నివేదికను కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద లేదా దాని కౌన్సిల్ యొక్క ఆఫీసు వద్ద, శ్రీ వై. సూర్యనారాయణ, ఫ్లాట్ నం.106, మొదటి అంతస్తు, నిర్మల్ టవర్స్ 200, సాయి బాబా టెంపుల్ దగ్గర, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082 వద్ద ఉచితంగా పొందవచ్చును. వ్యక్తులు అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ) యొక్క ట్రేడ్ రుణదాతలు సమావేశం వద్ద హాజరై మరియు ఓటువేయుటకు అనుమతించబడుదురు. వారు స్వయంగా లేదా ప్రాక్సీ ద్వారా ఓటువేయవచ్చును, ప్రాక్సీలు సమావేశంకు 48గం.లకు ఆలస్యంకాకుండా ముందుగా కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద నిర్ణీత ఫారంలో అన్ని ప్రాక్సీలు డిపాజిట్‌చేయవలెను.

ప్రాక్సీ ఫారాలు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద పొందవచ్చును.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వద్ద బెంచ్ వారు, సదరు సమావేశం కొరకు చైర్‌పర్సన్‌గా శ్రీ పి. అనిల్ ముఖర్జీ, అడ్వకేట్‌ను మరియు స్క్రూటినైజర్‌గా శ్రీ వి. రవి కుమార్, అడ్వకేట్‌ను నియమించారు. పై- పేర్కొన్న స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్, సమావేశంలో ఆమోదించబడినచో, అది గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.

తేది: 22 మే, 2023
హైదరాబాద్

సం/-
రాకేశ్ రెడ్డి చెన్నూరు
అపర్ణ ఆర్గానిక్స్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్/ అధీకృత ప్రతినిధి.

రేవంత్ రెడ్డికి రాత్రి 12 గంటల వరకు అవకాశం

నవతెలంగాణ-బంజారాహిల్స్



టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి రాత్రి 12 గంటల వరకు క్షమాపణ చెప్పడానికి అవకాశం ఇస్తున్నామని కురుమ, యాదవ సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ, కురుమ సంఘాల నాయకులు సమిష్టిగా 25వ తేదీన చలో ఇంద్ర పార్క్‌కు పిలుపునిచ్చారు. ఇందిరాపార్కు నుంచి ర్యాలీగా తమతోపాటు దున్నపోతులు, మేకలు, గొర్రెలను తీసుకుని గాంధీ భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడారి అంజయ్య యాదవ్, కురువ జేఏసీ కన్వీనర్, గోసుల శ్రీనివాస్ యాదవ్, కో-కన్వీనర్, గోవర్ధన్ యాదవ్, రాజారామ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, గోవర్ధన్ యాదవ్, బైకని శ్రీనివాస్ యాదవ్, శ్రీహరి యాదవ్, రాముల యాదవులు పాల్గొన్నారు.

ఓయూ ఇంజినీరింగ్ కాలేజీకి రూ.3 కోట్ల ప్రాజెక్టు మంజూరు

నవతెలంగాణ-ఓయూ



గవర్నర్‌మెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ వారు ఐదేండ్ల ప్రాజెక్టులో బాగంగా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం మాజీ హెడ్, ప్రస్తుత ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.పైడియర్రి చంద్ర శేఖర్‌కు రూ.మూడు కోట్ల ప్రాజెక్టును మంజూరు చేసింది. అందులో భాగంగా ప్రయోగాలు చేసేందుకు పరికరాలు, ఫెలోషిప్స్‌లో భాగంగా రూ.రెండు కోట్లు, దానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్, షిప్ వాళ్లే అందజేశారు. విద్యార్థులకు సెమి కండక్టర్ డిజైన్ జాతీయ అంతర్జాతీయలో జరుగుతున్న పరిణామాలు ఈ ప్రాజెక్టు ద్వారా తెలియజేసేందు అవకాశం ఉంటుంది. భారతదేశం ఇంటిగ్రేటెడ్ షిప్ (ఐసీ) తాయారు చేసే దిశలో ఈ ప్రాజెక్టు ద్వారా కృషి చేస్తానని ప్రొ.పైడియర్రి చంద్రశేఖర్ అన్నారు. దేశంలో ఉన్న మల్టీ నేషన్ ఐసీ కంపెనీలతో కలసి సదస్సు నిర్వహించి, పలు సమస్యలు పరిష్కరానికి సూచనలు సలహాలు చేస్తారని తెలిపారు. దేశంలో మొదటి సారిగా స్టేట్ యూనివర్సిటీకి ఇది మంజూరు చేశారని తెలిపారు. ఇది ఓయూకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, చంద్ర శేఖర్‌ను అభినందించారు.

నాలా పనుల ప్రగతిపై సమీక్ష

- నాలా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మేయర్ ఆదేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో



నాలా పనులపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమీక్షించారు. నగరంలో వరద ముంపు నివారణకు చేపట్టిన ఎస్.ఎన్.డీ.పీ. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జోనల్ కమిషనర్లు, ఎస్.ఎన్.డీ.పీ.సీ.ఈలతో మేయర్ గూగుల్ మీట్ ద్వారా నాలా పనుల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరద నివారణకు ఎల్బీనగర్ జోన్ వ్యాప్తంగా చేపట్టిన పెండింగ్‌లో ఉన్న పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జోన్‌లో 9 పనులు మంజూరు కాగా 3 పనులు పూర్తయ్యాయనీ, మిగతా పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని మేయర్ ఎస్.ఎన్.డీ.పీ అధికారులను ఆదేశించారు. వాటర్ వర్క్స్, సీవరేజ్ ఆయా శాఖల సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సికింద్రాబాద్ జోన్ అంబర్‌పేట్ సర్కిల్ హిమాయత్‌నగర్ పరిధిలో మినర్వా కాఫీ షాప్ నుంచి తెలుగు అకాడమీ వరకు రూ. 56.05 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన నేపథ్యం లో 20 మీటర్ల మంచినీటి పైప్ లైన్, సీవరేజ్ పునరుద్ధరణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్‌ను ఆదేశించారు.

క్యూ నెట్ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఉద్యోగాలు కల్పిస్తామని రూ.కోట్లు వందలాది మంది నిరుద్యోగుల నుంచి వసూలు చేసి భారీ మోసానికి పాల్పడ్డ విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (క్యూ నెట్) సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకుని, ఉద్యోగాల కోసం బాధితులు పెట్టిన పెట్టుబడి తిరిగి ఇప్పించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్, బషీర్‌బాగ్ పాత పోలీస్ కమీషనర్ ఆఫీస్‌లో ఉన్న సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ఆర్థిక నేరాలు టీం-2 అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎన్.అశోక్ కుమార్‌ను కలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ క్యూ నెట్ బాధితులతో కలసి ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ.. అధిక ఆదాయాలను వాగ్దానం చేసి ఉద్యోగాలు కల్పిస్తామని సికింద్రాబాద్, నాచారం, హబ్సిగూడ శాఖల్లో క్యూ నెట్ యాజమాన్యం రూ.కోట్లు దండుకుని దాదాపు 300 మంది నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. మొత్తం రాష్ట్రంలో వేల మంది క్యూ నెట్ బాధితులు ఉండవచ్చుననీ, బాధితులు అందరూ విద్యావంతులైన బడుగు, బలహీన వర్గాలకు చెందినవారన్నారు. సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఆరుగురు క్యూ నెట్ ఉద్యోగులతో పాటు ఆ సంస్థలో పెట్టుబడి పెట్టి దోపిడీకి గురైన బాధితులందరికీ న్యాయం చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఆర్థిక చట్టాలను అమలు చేసి, ఆర్థిక నేరాలపై పోరాడే బాధ్యత కలిగిన కేంద్ర ఏజెన్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (క్యూ నెట్) సంస్థ నుంచి రూ.137 కోట్లు సీజ్ చేసి బాధితులకు సత్వర న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్, ఆర్థిక నేరాల అధికారులు దర్యాప్తు వేగవంతం చేసి విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (క్యూ నెట్) సంస్థ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని బాధితులు పెట్టిన పెట్టుబడి తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. క్యూ నెట్ బాధితులకు న్యాయం చేయాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద శనివారం జరిగే ధర్నాకు బాధితులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ ఎండి.మజీద్, బాధితులు దీపిక, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలను రూ.150కు పెంచాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలను రూ.150కు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఉచిత దుస్తులు కుట్టే కార్మికులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రూ.50/ కుట్టు కూలీకి జత కుట్టించి ఇవ్వడం గిట్టుబాటు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం తమ గోడు వినాలని కోరారు. యూనిఫార్మ్ కుట్టేందుకు తగినంత సమయం ఇవ్వండి అంటూ ప్ల కార్డులను ప్రదర్శించారు. ఈ వృత్తిపై ఆధారపడి నాలుగు లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అందర్నీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనిఫామ్ కుట్టే సమయాన్ని కూడా పెంచాలని కోరారు. జులై మొదటి వారం వరకు రెండు జతుల దుస్తులను కుట్టిస్తామన్నారు. తమ జీవనోపాధి కోల్పోయే విధంగా ప్రవర్తిస్తే తమకు ఆత్మహత్యలే శరణమన్నారు. తమకు ఏదైనా జరిగితే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సీఎం సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస రాజు, గౌరవ అధ్యక్షులు దశరథ్, ఉపాధ్యక్షురాలు సుభద్ర, రమాదేవి, కోశాధికారి లక్ష్మీ నారాయణ, రజిని, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



'ఐద్వా' సంతకాల సేకరణ

నవతెలంగాణ-ఓయూ

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అడ్డగుట్టలో మంగళవారం ఐద్వా జోన్ కమిటీ సమావేశం అనంతరం రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ కార్యదర్శి ఎ.నాగలక్ష్మి, అంజమ్మ బి.పద్మ, ఎం.స్వరూప, ఎం.అలేఖ్య, సుధ, రాణి, యాకమ్మ, మదర్ బీసీ.మాలతి, అనూష, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-చంద్రాయణగుట్ట



అరులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి అని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బండ్లగూడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలను గుర్తించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రజలకు నివాస గృహాలు లేక అద్దె ఇండ్లలో కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేద ప్రజలుకు పూర్తయిన ఇండ్లను వెంటనే కేటాయించాలని కోరారు. ఉన్న ఇంటిని కూలదోసి అక్కడే డబల్ బెడ్‌రూం ఇళ్ళు నిర్మించి, ఇంకా అరులైన వారికే ఇల్లు అందజేయకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం దాదాపు హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. ఇప్పటివరకు 50 నుంచి 60వేల ఇండ్లను వరకు మాత్రమే పూర్తి చేసినట్టు తెలిపారు. అందులో 10వేలను మాత్రమే అర్హులుగా గుర్తించ మిగతావన్నీ ఎవరికీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. స్థానికంగా ఉన్న జంగంమేట్ డివిజన్‌లో స్థానికులకు 72 మందికి అర్హులుదారుగా సర్టిఫికెట్ గుర్తించారని అక్కడ స్థానికులు వారూ గతంలో అనేకసార్లు అధికారులకు కలెక్టర్ విన్నవించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శ్రీను, రాజేష్, మహేష్, లక్ష్మి, భారత్, శాంతమ్మ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా సతీష్

నవతెలంగాణ-ముషీరాబాద్



చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.సతీష్ బాధ్యతలు స్వీకరించారు. 2004వ బ్యాచ్‌కు చెందిన ఆయన నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి అఫ్జల్‌గంజ్ డీఐగా పని చేశారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన నానూ నాయక్ కాలపత్తర్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు.

విద్య, వైద్యాన్ని డబ్బుతో బంధించడం నేరం

- పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సదానందరెడ్డి

నవతెలంగాణ-అడిక్‌మెట్



విద్య, వైద్యాన్ని డబ్బుతో బంధించడం నేరం అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సదానంద రెడ్డి అన్నారు. ప్రజలందరికీ విద్య, వైద్యాన్ని ఉచితంగా ప్రభుత్వ మే ఇవ్వాలని కోరుతూ నేడు పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే నిరాహార దీక్ష వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానంద రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యాలను కొందరు పాలకులు, అధికారులు తమ స్వలాభం, అవినీతి, లంచాల కారణంగా ప్రజలకు అందరిని ద్రాక్షగా మారిందన్నారు. ఓ పథకం ప్రకారం, వీటి స్థానంలో ప్రైవేటు, కార్పొరేట్ సంస్థ లను తీసుకొచ్చి ప్రజల శ్రమను, సంపదను దోచుకుంటూ, ప్రజల ఉసురు తీస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రం ప్రజల కోసం మేం ఇంత ఖర్చు చేస్తున్నాం, అంత ఖర్చు చేస్తున్నామని చెప్తున్నారే కానీ, ప్రజలకు మేలు చేసిన పాపాన పోలేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్లకు సహాయ సహకారాలు అందిస్తూ, అందిన కాడికి దోచుకుంటున్నారన్నారు. దీని కారణంగా ప్రైవేట్, కార్పొరేట్లు మూడు పువ్వులు, ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల శ్రమను, సంపదను నిర్వీర్యంగా కొల్లగొడుతున్నారని తెలిపారు. ఈ విధమైన పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించాలనే ఉద్దేశంతో పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ నిరాహార దీక్ష చేపడుతుందనీ, ఈ దీక్షకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్య వైద్య సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్, పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ హైదరాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం.ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియామకమైన సోమేశ్ కుమార్‌ను హైదరాబాద్ నిమ్స్ వైద్య విజ్ఞాన సంస్థ లైజన్ ఆఫీసర్, ఆహా అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మార్త రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ టాప్ ర్యాంకర్లకు సన్మానం



నవతెలంగాణ-అడిక్‌మెట్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ 2022 తుది ఫలితల్లో గాంధీనగర్ సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, లా ఎక్సలెన్సీ, విష్ణు, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీల సివిల్స్ విద్యార్థులు టాప్ ర్యాంకులను సాధించారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు సత్తా చాటారు. జీవీఎస్ ఉమ హారతి 3వ ర్యాంక్, పవన్ దత్తా 22వ ర్యాంకు సాధించగా, శాఖమూరి శ్రీసాయి అర్షిత్ 40, ఆవుల సాయికృష్ణ 94, అనుగు శివమారుతీరెడ్డి 132, రాళ్లపల్లి వసంతకుమార్ 157, కమతం మహేశ్ కుమార్ 200 ర్యాంకు, రావుల జయసింహారెడ్డి 217, బల్లం ఉమామహేశ్వర్‌రెడ్డి 270, చల్లా కల్యాణి 285, పాలువాయి విష్ణువర్ధన్‌రెడ్డి 292, గ్రంథె సాయికృష్ణ 293, రేవాయ 410, సాయి కృష్ణ 610 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ చైర్‌పర్సన్ బల లత మాట్లాడుతూ అకాడమీకి 18కి పైగా ర్యాంకులు దక్కాయన్నారు. అభ్యర్థుల కఠోర శ్రమ ఫలితంగా ఈ ర్యాంకులు సాధించారు అని తెలిపారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణం అన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ 2022 తుది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లా ఎక్సలెన్స్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. సివిల్స్‌లో అత్యున్నతమైన ర్యాంకులు సాధించాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ విజయం కోసం కృషి చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. శరత్ చంద్రా ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ తోట శరత్ చంద్ర మాట్లాడుతూ తమ ఆకాడమీలో శిక్షణ తీసుకున్న దాదాపు 45 మంది అభ్యర్థులు ఏడాది ర్యాంకులు సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన చాలామందిలో ఐఏఎస్, ఐపీఎస్ ఐఆర్ఎస్ వంటి మెరుగైన సర్వీసులు వస్తాయని తెలిపారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన అభ్యర్థులు కూడా అత్యున్నత సర్వీసులను ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు.

తెలంగాణపై కేంద్రం విపక్ష : ఎడ్ల సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం విషం కక్కుతూ అభివృద్ధిని అడుగు అడుగునా అడ్డుకుంటుందని బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో 21 రోజులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేకత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సామాన్యులపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల భారం మోపుతున్నారన్నారు. తెలంగాణపై విపక్ష చూపుతూ రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ బకాయిలను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ కాలయాపన చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేయాలన, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పులి జగన్, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, సుశీల రెడ్డి, దూసరి శ్రీనివాస్ గౌడ్, మురళీకృష్ణ, నాగేష్ గౌడ్, కోట్ల రాము, బాబా, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వల్ల ప్రమాదంలో జీవవైవిధ్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిర్లక్ష్యం వల్ల జీవవైవిధ్యం ప్రమాదంలో పడుతున్నదని ప్రకృతి లయన్స్ క్లబ్ వైఎస్ ప్రెసిడెంట్ జి.కృష్ణవేణి, డా.హిప్నో పద్మా కమలాకర్, డా.కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా నవభారత, ప్రకృతి లయన్స్ క్లబ్, డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణగూడ మాడపాటి హనుమంత రావు బాలికల ఉన్నత పాఠశాలలో సెమినార్ నిర్వహించారు. మన జీవనశైలిని మార్చుకోని, రసాయన కాలుష్యాన్ని అరికట్టి భూతాపాన్ని తగ్గిద్దాం, జంతువుల్ని, మొక్కల్ని పరిరక్షించుకుందాం. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. అని విద్యార్థులతో శపథం చేయించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కార్డియాలజిస్ట్ డా.కరుణాకర్ రెడ్డి, డా.సుధాకర్, టీచర్ అనిత, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అడవుల కోత, పెరిగిన కాలుష్యం మూలంగా వాతావరణ మార్పుల దుష్ప్రభావాలు వరదలు, తుఫానులు, కరవు కాటకాల రూపంలో పెరిగిపోతున్నాయని చెప్పారు. వీటికి తోడు వాతావరణ మార్పులు వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. ఆహార వనరుల ఉత్పత్తి, వినియోగంలో సమతౌల్యం కొరవడుతోందన్నారు. ఏటా 40 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, సముద్ర జలాల్లో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన, ఇతర అటవీ ఆధారిత సమూహాల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా జీవవైవిధ్య వనరుల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ జీవవైవిధ్య పరిరక్షణకు నడుం బిగించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా ప్రభుత్వ వ్యవస్థలు చిత్తశుద్ధితో చట్ట నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జి.కృష్ణవేణి స్పాన్సర్ చేయగా 60 మంది విద్యార్థులకు పోషకాహారం, పుస్తకాలు, మిల్లెట్స్ అందజేశారు.





నదీమ్ జావెద్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన నదీమ్ జావెద్‌కు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ మాజీ కార్యదర్శి ఆదం సంతోష్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు ఘన స్వాగతం పలికారు. దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో జరిగిన సమావేశంలో నదీమ్ జావెద్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదం సంతోష్‌కు సరైన గుర్తింపు లభిస్తుందనీ, నగరంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే అవకాశం పార్టీ ఇస్తుందని భరోసానిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పార్టీకి చాలా కీలకం అనీ, ఎలాగైనా అందరూ కలసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. ఆదం సంతోష్‌కు అండగా ఏఐసీసీ ఉందనీ, రైల్వే సంఘ్ నేతలతో పాటు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేస్తే సికింద్రాబాద్‌లో గెలుపు సునాయసమని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి గెలవడంతో పాటు రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదం సజన్, సందీప్ రాజ్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'మై క్యాబ్ ఇస్ సేఫ్'లో భాగంగా ఆటో యూనియన్లతో జీహెచ్ఎంసీ, ట్రాన్స్‌పోర్టు అధికారులతో నగర ట్రాఫిక్ డీసీపీ బీకే రాహుల్ సమావేశమయ్యారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని ట్రాఫిక్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, KUKATPALLY, RANGA REDDY DISTRICT, AT PRASHANT NAGAR
G.W. O.P. No.10 of 2023

Between:-
1. Smt. Rudraraju Sumana and (2) others ....PETITIONERS
AND
1. Bezawada Durga Prasad and another ....RESPONDENTS

NOTICE

To All Concerned.
Please take notice that a petition is filed by Rudraraju Sumana seeking permission to alienate the property of late Rudraraju Subramanyam Raju on behalf of herself and minor sons namely Master Rudraraju Kartik Varma and Rudraraju Tanav Kumar Varma any persons having objections for granting permission to alienate the property of late Rudraraju Subramanyam Raju, may enter into appearance in the above O.P. before the above Court before 20-06-2023 and on your failure to appear before the above Court on the above date the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE COURT
VIJAY PISSAY
1. RAVINDER REDDY
ADVOCATES
3-1-473, Nimboliadda
Kachiguda, Hyderabad - 27

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No. 993 OF 2023

Between:
Kesara Kusuma & others ...Plaintiffs
AND
1. The Tahsildar Amberpet Mandal
2. All Concerned ...Defendants

To,
All Concerned. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs have filed a suit for Declaration to declare the Plaintiffs as legal heirs of Late Kesara Jagadesh and the same is stand posted to 12-06-2023, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon'ble Court//
S. BASTAWALA
G. PADMA
Advocates
#Office at Mehdipatnam,
Hyderabad, T.S.
Cell No.7337423201

INTHECOURTOFTHEHON'BLE XIXSENIORCIVILJUDGE:HYDERABAD
AT: Secunderabad
OS.No. 177OF2021

K.Praveen Kumar and another ....Plaintiffs
AND
AGS9 group and others ...Defendants

To
M/S AGS9 GROUP Rep.by Managing DirectorSamalaAviranjanGirish S/o SamalaEshwaraiah, Age.39 years, Occ:Business, Plot no.23, Bhagyalaxmi co-operative society, Tirumalgerry, Secunderabad, Telangana-500015. .... Defendant.no.1
2. SamalaAviranjanGirish Managing Director AGS9 RROUP S/o SamalaEshwaraiah, Age.39 years, Occ:Business, plot no.23, Bhagyalaxmi co- operative society, Trimulgery, Secunderabad, Telangana- 500015. .... Defendant.no.2
3. Gundu Guru Prasad S/o GunduVittal. Age.44 years, Occ:Business, plot no.23, Bhagyalaxmi co-opeerative society, Trimulgery, Secunderabad, Telangana-500015. Also residing at 38-71, Ambedkarnagar, opposite community hall, sainikpuri, Tirumalgerry, Hyderabad - 500094. .... Defendant.no.3

You are hereby informed that the Hon'ble Court was pleased to Order the Notice on you by way of this Publication,vide orders dated23-02-2023 and case is posted on 06-06-2023. Therefore enter your appearance either in person or through your Counsel on 06-06-2023 at 10:30 AM. In the absence of the same the Hon'ble Court Shall proceed with the adjudication basing on the material documents placed before it. Take notice accordingly.

//ByOrdersof the Court//
(B.SRIKANTH)
Advocate
stfloor,Babucomplex, Chaitanyapuri, 3rd busstop, Kothapet,

IN THE COURT OF THE HON'BLE FIRST ADDL., DISTRICT JUDGE AT SANGAREDDY
M.V.OP.N.O 86 OF 2020

Between:
Begari Bhumaiah & others. ...Petitioner/Claimants

NOTICE

R2. M/s Granules India Ltd Owner of the Vehicle, R/o Gagilapur Jeedimetla, Quthbullapur Mandal, Medchal Kesara District , Owner of R K Travels , Bus Bearing No. TS-07-UD-0003 ...Respondents No.2

Please take notice that, the claimants have filed the M.V.O.P for the death compensations vide I.A No. 273 of 2023 to steps for Respondent No. 2 notices was not served. Hence the Hon'ble court order for publication of order dated on 27-04-2023 and appearance dated 27-06-2023 at 10:30 A.M other wise the court will decide the matter on merits

//BY ORDER OF THE COURT//
N. MALLESHAM
Advocate,
Sangareddy
Cell: 9849450385

వార్డు కార్యాలయం ఏర్పాటుకు చర్యలు

- కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్

నవ తెలంగాణ -నేరేడ్ మెట్



వార్డు కార్యాలయం ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు అదేశాల మేరకు మంగళవారం ఆమె డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు కార్యాలయం నిర్మించాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా వారు కార్పొరేటర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ కార్తీక్, ఏఈ అరుణ్, మండల రెవెన్యూ సర్వేయర్ నవీన్, జేఎల్ వసుందర, బస్తీ వాసులు సురేందర్, సత్యేందర్, జె.ఎల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కార్పొరేటర్ పరామర్శ

నవతెలంగాణ-కాప్రా



ఏఎస్ రావు నగర్ డివిజన్ బీజేఆర్ కాలనీ ప్రెసిడెంట్ రహీమ్ వదిన పర్వీన్ సోమవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెతో పాటు నాయకులు మనెమ్మ,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ కోసం జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర స్థాయి వైద్య శాఖ ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గర్భిణిలలో అనీమియా సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తుందని, మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసామని, ప్రస్తుతం మిగిలిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రతీ గర్భిణీ స్త్రీకి రెండు సార్లు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని, గర్భిణులు అధిక సమయం వేచి చూడకుండా త్వరగా కార్యక్రమాన్ని జరిగేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 15 రోజుల పాటు తీవ్రమైన ఎండలు ఉంటాయని, ఎండల కారణంగా వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన సూచనలు సలహాలు అందజేయాలని, ఉపాధి హామీ కార్మికులు పనిచేసే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలు అరికట్టవచ్చు



- రాచకొండ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నరసింహస్వామి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలు అరికట్టవచ్చునని రాచకొండ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నరసింహస్వామి అన్నారు. నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి బదిలీ అయిన సందర్భంగా ఆయనకు డిఫెన్స్ కాలనీ సొసైటీ సభ్యులు మంగళవారం సత్కరించారు. కొత్తగా వచ్చిన ఇన్‌స్పెక్టర్ నాగరాజు ను సైతం సొసైటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ పని చేసిన కాలంలో శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా ప్రజలు, పోలీసు సిబ్బంది సహకారంతో నేరాలు నియంత్రించగలిగామన్నారు. ప్రజలు చేతిలో చేరవాణి ఉంది కదా అని అనవసర మైన రుణ యాపులు, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్లకు స్పందించి మోసపోవద్దని సూచించారు. విద్యుత్ బిల్లులు బకాయి ఉన్నారని, ఎటువంటి ఆధారం లేకుండా రుణాలు ఇస్తామని, మీకు లాటరీ తగిలిందని వచ్చే సందేశాలకు సమాధానం ఇవ్వకుండా అప్ర మత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగా ళ్ల అంతర్జాతీయ వాట్సాప్ కాల్స్ చేస్తున్నారని, వాటికి సమాధానం ఇవ్వవద్దని కోరారు. సైబర్ నేరగాళ్లు అనేక రకాల కుట్రపూరితమైన యాప్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బులు గుంజాలని మోసాలకు తెరలేపుతున్నారని తెలిపారు. ఎవరైనా డబ్బులు పోగొట్టుకుంటే 1930లో ఫిర్యాదు చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, ఇందులో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేరేడ్‌మెట్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ., శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమన్నారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. ఠానా కు వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.

పరిశ్రమలో కార్మికులు భద్రత ప్రమాణాలు పాటించండి



- ఈఎస్ఐ బోర్డు మెంబర్ వేముల మారయ్య

నవతెలంగాణ-నాచారం

పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు భద్రత ప్రమాణాలు ప్రమాణాలు పాటించాలని ఈఎస్ఐ బోర్డు మెంబర్ వేముల మారయ్య అన్నారు. మంగళవారం నాచారం పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలను ఆయన సందర్శించి మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యం కనీస నిబంధనలను పాటిస్తూ భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మిక చట్టాలు, ఫ్యాక్టరీ నిబంధనల ప్రకారం ప్రతీ పరిశ్రమ యాజమాన్యం భద్రతా ప్రమాణాలను పాటించాలని, నిబంధనలు ఉన్న వాటిని అమలు చేయవలసిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యం, కార్మికులపై ఉందని గుర్తు చేశారు. ఫ్యాక్టరీలలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరిగి ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తుందని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించాలంటే కచ్చితంగా భద్రత ప్రమాణాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జగతి హాస్పిటల్ సీజ్

- నిబంధనలు ఉలంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జగతి హాస్పిటల్‌ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ మంగళవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాల్టీ పరిధిలోని గాంధీనగర్‌లోని జగతి హాస్పిటల్‌లో సరైన వైద్యులు లేరని పేర్కొన్నారు. హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించవలసిన పత్రాలను ఇంతవరకు సమర్పించలేదని, సమర్పించవలసిందిగా హాస్పిటల్ యాజమాన్యానికి 15 రోజులు క్రితమే మెమో జారీ చేయడం జరిగిందని తెలిపారు. సమయం ముగిసినందున నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జగతి హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. హాస్పిటల్లో సరైన వైద్యులు లేరని, వివిధ టెస్టుల కోసం వచ్చే రోగులకు అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్లు లేరని తెలిపారు. సామాన్య ప్రజలు ఈ హాస్పిటల్‌లో చేరితే సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆస్పత్రుల యజమానులు నిబంధనలు ఉలంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



ఆర్థిక ఇబ్బందులతో అనేకమంది సరైన వైద్యం పొందలేకపోతున్నారని, అలాంటి ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్పవరంగా నిలిచిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పికెట్‌కు చెందిన ఆటో డ్రైవర్ అందే రవిగౌడ్ భార్య రమ్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం (ఎల్ఓసీ) పత్రాన్ని మంత్రి వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో మాజీ కార్పొరేటర్, దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్య నందిత, నివేదిత లతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రమ్య వెన్నెముక, నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. నివారణ కోసం అత్యంత ఖరీదైన మందులు వాడాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న తనకు ఖరీదైన మందులు కొని వైద్యం చేయించే స్తోమత లేదని, ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని మాజీ కార్పొరేటర్ లాస్య నందిత సహకారంతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి రవిగౌడ్ విన్నవించారు. మంత్రి చొరవతో ఆర్థిక సహాయం మంజూరు కాగా రవి గౌడ్ సోదరుడు విజయ్‌కు అందజేశారు. మంత్రి తలసానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రజకులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- నందకిషోర్ వ్యాస్ బిలాల్

నవతెలంగాణ-బేగంపేట్



చాకలి వత్తిదారులను అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్ బిలాల్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని ఇంలిబుం దోబీ ఘాటుకు వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రజకుల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, రాష్ట్రం వచ్చిన తర్వాత రజకులకు అనేక విధాలుగా రాయితీలు ఇచ్చి వారిని ఆదుకున్నారని, ఉచిత కరెంటు ఎంతో మేలు చేశారని అన్నారు. చాకలి వత్తిదారులకు లక్ష రూపాయలు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అలాగే నూతన కమిటీ హాల్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. రజక సభ్యులు లక్ష్మయ్య, శంకర్, అనేకమంది బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సర్కార్ హాస్పటల్‌లో సకల వసతులు



- జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

సర్కారు దవాఖానాల్లో సకల వసతులు కల్పిస్తున్నామని, కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు పనిచేస్తున్నాయని మేయర్ మేకల కావ్య అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు. జవహర్‌నగర్ 2 బస్తీ దవాఖానాలు, 2 యూపీహెచ్సీ సబ్ సెంటర్లలో నెలకొన్న నీటి సరఫరా,పారిశుధ్యం, డ్రయినేజీ సమస్యలపై చర్చించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జన ఆరోగ్య సమితి కమిటీ సభ్యులతో చర్చించి ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలిపారు. అంబేద్కర్‌నగర్ సబ్‌సెంటర్ పనులు ప్రారంభ మవుతాయని, దీంతో వేలాది మంది ప్రజలకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డా. సుష్మ, పబ్లిక్ హెల్త్ ఏఈ రాజశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, జన ఆరోగ్య సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

దమ్మాయిగూడ మున్సిపాల్టీ 11వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ గురువెల్లి వెంకటరమణారావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మంత్రి చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంటరీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలను ఆయనను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వెంకట్ రమణకు మంత్రి శాలువా కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో 11వ వార్డు పరిధిలో ఉన్న వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని కౌన్సిలర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షులు చిందం మహేందర్, సలహాదారులు సుధాకర్ రావు, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, మధుసూదన్, విగ్నేష్, కిషన్, నరేందర్ గౌడ్, సంతోష్ గోపాల్, నాగరాజ్, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సూరంపూడి సుజాత, సరిత, జయమణి, మమతా, లావణ్య ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

స్నేహితులకు వీడియో కాల్ చేసి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-బేగంపేట్



ఓ యువకుడు హోటల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన హైదరాబాద్‌లోని బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నగరంలోని రామంతాపూం, గోకుల్ నగర్‌కు చెందిన టి.సాంబరాజు (22) సికింద్రాబాద్‌లోని ఓ నగల దుకాణంలో పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన సాంబరాజు బేగంపేటలోని ఓ హోటల్లో గది అద్దెకు తీసుకున్నాడు. రాత్రి 11 గంటల సమయంలో వెంట తెచ్చుకున్న సంచిలో నుంచి చున్నీ తీసి ఫ్యాన్‌కు కట్టి దానితో మెడకు ఉరేసుకున్నాడు. ఆ సమయంలో మిత్రులకు వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్న దశ్యాన్ని చూపించాడు. అప్రమత్తమైన స్నేహితులు ఫోన్‌లోని లోకేషన్ ద్వారా బేగంపేటలోని ఆ హోటల్ కు చేరుకున్నారు. అతను ఉన్న గది తలుపులు పగులగొట్టి స్థానికంగా ఉన్న ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్టు వైద్యులు చెప్పారు. మతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. మతుడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు బేగంపేట ఎస్సై జయచంద్రా రెడ్డి తెలిపారు. యువకుడి ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నట్టు తెలిసింది.

బీఆర్ఎస్ దమ్మాయిగూడ యూత్ అధ్యక్షుడిగా కౌకుట్ల మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



బీఆర్ఎస్ దమ్మయి గుడ యూత్ అధ్యక్షుడిగా కౌకుట్ల మల్లారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు మంత్రి మల్లారెడ్డిని మంగళవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూలబొకేను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభివద్ధికి పార్టీ నేతలు కషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధికా మెజార్టీతో గెలిచేలా కష్టపడాలి అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు నాను నాయక్, మంగలపురి వెంకటేష్, పార్టీ దమ్మాయి గూడా మున్సిపల్ అధ్యక్షుడు కౌకుంట్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ ఎం.నరేందర్ రెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు మణికంఠ, బీఆర్ఎస్ నాయకులు హరి గౌడ్ ,కొత్త భాస్కర్ గౌడ్ ,కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- కాంగ్రెస్ మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్



నవతెలంగాణ-మల్కాజ్‌గిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకరావడానికి, పార్టీ పటిష్టానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెంకటేశ్ యాదవ్ అధ్యక్షతన మల్కాజిగిరి నియోజకవర్గ కేంద్రంలోని సాయి గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 54 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లల్లో హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ యాత్ర పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. సహకరించిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు తాను రుణపడి ఉంటానన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామిని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి. దళిత ముఖ్యమంత్రి, లక్ష ఉద్యోగాల భర్తీ, నిరుదోగ భృతి, రెండు పడకల గదుల నిర్మాణం వంటి హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ఫలితంగా ఆకలి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, అవినీతి, కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. నీళ్ల, నిధులు నియామాకాలు కేసీఆర్ ఇంటికి మాత్రమే పరిమితమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని క్రమంగా కోల్పోతుందని, ఫలితంగా రానున్న రోజుల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు కనిపిస్తున్నదని అన్నారు. పింఛన్లు ఇంటికి ఒకరికి మాత్రమే పరిమితం చేశారని, అర్హులు ఇంటిలో ఎందరు ఉన్నా కుటుంబానికి ఒకరికి మాత్రమే పెన్షన్ మంజూరు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందిరికీ కుటుంబాలతో పరిమితి లేకుండా పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్, అందిస్తామన్నారు. దేశంలోనే కాంగ్రేస్ పాలనలో అనేక సంస్కరణలు తీసుకవచ్చారని, సరళీకరణ విధానాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తెలంగాణను ఇచ్చిన పార్టీగా రేపు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి విభజన హామీలను నెరవేరుస్తుందని, నియంత పాలన నుంచి, దొరల గడీల పాలన నుండి ప్రజలు తిరుగుబాటు చేసి ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, నాయకులు గుత్తి రామచందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.



27న కూచిపూడి నత్య సంగీతంపై ప్రసంగం

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సాహితీ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి 65 వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న భారతీయ శాస్త్రీయ సంగీత, నత్య రీతులు ప్రసంగాల పరంపరలో భాగంగా కూచిపూడి నత్య సంగీతం అనే అంశంపై ఈ నెల 27 న శ్రీకష్ణభాషా నిలయంలో హైద్రాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం నత్య విభాగం గాయకులు డి. ఎస్.వీ.శాస్త్రి ప్రసంగిస్తారు. ఇందుకు సంబం ధించిన గోడ పత్రికను



సంస్థ కార్యాలయంలో .రాష్ట్ర ఖజానా గణాంక శాఖ ఉప సంచాలకులు జీ.వసుంధర ఆవిష్కరించి మాట్లాడుతూ నాట్యానికి ప్రధానం సంగీత సాహిత్యాలన్నారు. ప్రతీ నాట్యకళకారులూ సంగీతం పై అవగాహన పెంచుకోవాలని ఇందుకు ఈ కార్యశాల ఉపయోగమన్నారు. సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ్ కుమార్ మాట్లాడుతూ నాటి కార్యక్రమంలో నాట్య గురువులు కళా కష్ణ, భాగవతుల సేతురాం పాల్గొం టారని తెలిపారు వేదికపై సుధామాల, స్నేహ, శ్రీలత, గోదా లక్ష్మీ పాల్గొన్నారు.

గుడి ముసుగులో రోడ్డు పై నిర్మాణం..!



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలయం ముసుగులో రోడ్డుపై అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పోలేరమ్మ ఆలయం వెనక నాలాను ఆక్రమించి బజారులో బహుళ అంతస్తు నిర్మాణం చేస్తున్నారు. చెట్టు అడ్డం ఆలయం పేరుతో అక్రమ నిర్మాణం చేస్తున్నా పట్టించుకునే వారు లేరని పలువురు ఆరోపిస్తున్నారు. దాంతో రెండో అంతస్తు నిర్మాణానికి అంతా రంగం సిద్ధం చేశారు. భవిష్యత్తులో నాలాపై బ్రిడ్జ్ విస్తరింప చేయాలంటే ఈ నిర్మాణం అడ్డంకిగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఆలయం పేరుతో నాలాలను, రోడ్లను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఇదే అదునుగా భావించిన ఆలయ నిర్వహకులు అదను చూసి అంతస్థుల నిర్మాణం చేపడుతున్నారని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు దష్టి పెట్టి బ్రిడ్జికి అడ్డంగా రోడ్డుపై చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి భవిష్యత్తులో నాలా విస్తీర్ణ సమస్యకు పరిష్కారం చూపాలని, లేకపోతే ఇరుకు రోడ్డు ఇబ్బందులు తప్పవని ప్రజలు వాపోతున్నారు. ఆలయం ముసుగులో అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రజల సౌకర్యార్థం నిర్మాణాన్ని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



చర్లపల్లి డివిజన్ న్యూ విరాట్ నగర్ కాలనీలో జరుగుతున్న నాలా పూడిక తీత పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ .ఈ సందర్భంగా వీ ఎన్ రెడ్డి నగర్ నుంచి నాగారం వరకు 2 కిలోమీటర్లు,చర్లపల్లి నుంచి నాగారం వరకు 2.5 కిలోమీటర్ల పూడిక తీత పనులు జరుగుతాయని రాబోయే వర్షాకాలంలో నాలా పరివాహక ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పనులు చేపట్టామని తెలిపారు.తర్వాత రెండు రోజుల నుంచి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రవీణ్ కాలనీ ప్రెసిడెంట్ సుధీర్, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



అమీర్‌పేట్ హెచ్‌బీ కాలని డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు ఫేస్-2 కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఇటీవల నూతనంగా మంజూరైన ఓపెన్ జిమ్ ఏర్పాట్లకు సంబంధించి కాలనీ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్ర మోహన్, కార్యదర్శి ఉల్లెం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

కమ్యూనిటీ హాల్ భవనానికి నిధులు మంజూరు చేయండి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



నాగారం మున్సిపాల్టీలోని సత్యనారాయణ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేయాలని మంత్రి హరీశ్‌రావు ను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. పెరుగుతున్న కాలనీల పరంగా కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , బీఆర్ఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ , అన్నంరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీగా బంగారు బాబు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ సెక్రటరీగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామానికి చెందిన బంగారు బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ.. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని మండి పడ్డారు. తనను టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీగా నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ప్రోటోకాల్ కమిటీ చైర్మన్ వేణు గోపాల్ రావులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం



నవతెలంగాణ- సంతోష్‌నగర్

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ చంపాపేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శాగ రోజా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె నవతెలంగాణతో మంగళవారం మాట్లాడారు. ప్రతీ నిరుపేద కుటుంబాలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించి ప్రపంచ దేశాలలో ఆదర్శంగా నిలవాలన్నదే కేసీఆర్ సంకల్పం అని అన్నారు. ప్రతీ డివిజన్, బస్తీ వాడవాడల్లో అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల్ని డివిజన్ మహిళా అధ్యక్షురాలు రోజా రెడ్డి కోరారు.

సబితా ఇంద్రారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జల్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేకంగా హెచ్ఎండీఏ నిధులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జల్‌పల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు0 ఎక్బాల్ ఖలీఫా, కౌన్సిలర్లు శంషోద్దీన్, పమీద అఫ్జల్, మజర్ అలీలు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జల్‌పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి ఎంతో కృషి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.

ఈస్టన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన వనస్థలిపురం తూర్పు 21 కాలనీలు కలిపి ఒక వెల్ఫేర్ అసోసియేషన్‌గా ఏర్పడింది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 21 కాలనీలకు సంబంధించిన సభ్యు లందరూ ఐక్యమత్యంతో ఉంటూ ఒక వెల్ఫేర్ అసోసి యేషను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తర్వాత వెల్ఫేర్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి కాలనీలోనూ ఏ చిన్న సమస్య ఏర్పడిన వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈస్టన్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దీపావళి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుత్తా లక్ష్మణ్ రెడ్డి, 21 కాలనీలకు సంబంధించిన అధ్యక్షులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోండి

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ -ఉప్పల్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. వీబీపీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్, మల్లారెడ్డి హాస్పిటల్స్ సౌజన్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఒబైద్ ఆధ్వర్యంలో మంగళవారం చిల్కానగర్ డివిజన్ కళ్యాణపురిలోని సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ గీత ప్రారంభించి మాట్లాడారు. హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, చిలుకా నగర్ డివిజన్ నాయకులు బజార్ జగన్, ఎద్దుల కొండల్ రెడ్డి, జావీద్ భాయ్, కాజా మొయినుద్దీన్, బింగి శ్రీనివాస్, షఫీ, మాకదూమ్ భాయ్, ఉపేందర్, ముద్దం శ్రీనివాస్, ఫోటో బాలు, ఎండి హనీఫ్, ఘోస్, నేషనల్ డైరెక్టర్ జాంగిర్ ,నేషనల్ సెక్రెటరీ అహ్మద్ మియాన్, శబా, వివిధ డిపార్ట్మెంట్ల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రయినేజీ, నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నాగోల్‌లో మంగళవారం కార్పొరేటర్ తన నివాసంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్‌లోని ఆయా కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జలమండలి జనరల్ మేనేజర్ వినోద్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మాధవి, జలమండలి ఏరియా మేనేజర్ అలేఖ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గెలిపించిన ప్రజలకు మల్లారెడ్డి ఏమీ చేయలేదు'



నవతెలంగాణ - ఘట్కేసర్

మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం నుంచి గెలిచి ఈ ప్రాంతానికి ఏమి చేయకపోగా...భూ కబ్జాలకు పాల్పడ్డాడని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు ఆరోపించారు. మండల పరిధి ఘణపురం, పకీర్టెక్యా, లింగాపూర్ గ్రామాలలో మంగళవారం హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి ఘట్‌కేసర్ లో ఇప్పటి వరకూ ఫ్లై ఓవర్‌ను పూర్తిచేయించలేక పోయారని విమర్శించారు. కానీ ఎదులాబాద్ చెరువును మాత్రం కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. పూలు, పాలు అమ్మి..భూములను కబ్జా చేసుకుంటూ డబ్బులను భాగానే సంపాదించుకుంటున్నావు కానీ ఈ ప్రాంతాన్ని మాత్రం ఎందుకు అభివృద్ధి చేయడం లేదని మంత్రిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని అన్నారు. దేశాన్ని మోదీ, రాష్ట్రాన్ని కేసీఆర్లు దోచుకుంటున్నారని విమర్శించారు. కర్నాటకలో 13 మంది మంత్రులు ఓడిపోయారని, అదే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పునరావృతం అవుతుందన్నారు. మంత్రి మల్లారెడ్డి కాలేజీలు పెట్టి పేదోళ్ల రక్తాన్ని పీల్చుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచులు వేముల మమత మహేష్ గౌడ్, నానావత్ రూప్సింగ్, ఎంపీటీసీ గటగల్ల రవి, నాయకులు పరమేష్ గౌడ్, మెట్టు రమేష్, సురేష్ నాయక్, శివాజీనాయక్, శంకర్, సత్తయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సొంతింటి కల నెరవేరే వరకూ భూ పోరాటం'





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పేదలకు సొంత ఇంటి కల నెరవేరే వరకూ భూ పోరాటం కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నర్సింహ, కార్యవర్గ సభ్యుడు ఆందోజ్ రవీంద్రా చారి, కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. భూ పోరాటం చేపట్టి బుధవారం నాటికి 120 రోజులు కాగా... ఈ సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. అనంతరం వారు వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, కుంట్లూర్ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ భూ పోరాటం పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. దశాబ్దాలుగా ఇండ్లు లేని పేదలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 120 రోజులుగా (నాలుగు నెలలు) పిల్లాపాపలతో ఇక్కడే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జన సేవాదళ్ వాలంటీర్లు 24 గంటలూ గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు రక్షణ కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల కార్యదర్శి శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్ పేట మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్ నాయక్, సీపీఐ నాయకులు నరసింహ, వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు.

కంపుకొడుతున్న చెత్త..



- ఎక్కడి చెత్త అక్కడే..
- పెరుగుతున్న దోమల బెడద
- కనిపించని దోమల నివారణ
- పారిశుద్ధ్య సమస్యతో జనం అవస్థలు

కొంతకాలంగా దుర్గా భవానీ నగర్ కాలనీలో పారిశుద్ధ్య పనులు ఆటకెక్కాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకు పోయి ఈగలు, దోమల బెడద పెరిగిపోయింది. దీనికి తోడు దుర్వాసనతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇక్కడి ఇబ్బందులు ఎవరికీ కనబడడంలేదా..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య అధికారులకు చెత్త తొలగింపుపై చిత్తశుద్ధి లేదా.. అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్

డివిజన్ లోని సంతోష్ నగర్ దుర్గా భవానీ నగర్ తదితర కాలనీల్లో చెత్త కుప్పలను తరలించకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయి చెత్త రోడ్ల పైకి విస్తరిస్తోంది. ఈ క్రమంలో వర్షపు చినుకులకు చెత్త కుంపు కొడుతోంది. ఈదురు గాలులకు చెత్త మొత్తం రోడ్డును ముంచెత్తుతుంది. దీంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. కాలనీ వైపు ప్రయాణించే వాహనదారుల, పాదచారులను ఈచెత్త తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది.

దోమల నివారణకు చర్యలు ఎక్కడ..?

చెత్త పేరుకుపోతుండగా, దోమల నివారణకు మందును సైతం పిచ్చికారి చేయడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం అన్న తేడా లేకుండా దోములు, ఈగలు, దుర్వాసన ఇబ్బందికరంగా మారుతోందని పలువులు ఆరోపిస్తున్నారు. రహదారుల వెంట ప్రయాణం చేయాలంటే ప్రజలు ముక్కున వేలేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఎప్పటి కప్పుడు చెత్తను తొలగించాలని ఎన్నిసార్లు కోరినా.. తమ గోడు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సత్వరమే పరిష్కారానికి చర్యలు : డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఏఎంహెచ్ వో

చెత్త సమస్య నా దృష్టికి రాలేదు. వెంటనే సమస్య ఆత్మక ప్రాంతాలలో సిబ్బందితో పర్యటించి సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తాను. దోమల నివారణకు మందుల పిచికారి చేయిస్తున్నాం. సిబ్బంది కొరతతో కొంత ఇబ్బందిగా ఉంది. కానీ అన్ని ప్రాంతాల్లో సమస్యను పరిష్కారిస్తాం.

త్వరలో పైప్‌లైన్ పనులు ప్రారంభం

- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ నుంచి రాచకాల వరకు నిర్మించనున్న పైప్ లైన్ పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని ఆ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మించనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్‌ను మంగళవారం ఇరిగేషన్ ఏఈ నాగరాజుతో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పైప్‌లైన్ నిర్మాణం వలన స్థానిక ప్రజల ఇబ్బందులు కొంత మేరకు మెరుగుపడతాయని తెలిపారు.

మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజ కవర్గం బడంగ్‌పేట్ మున్సి పల్ కార్పోరేషన్ పరిధి నాదర్‌గుల్ గ్రామంలోని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ట్రస్టు చైర్మన్ గట్టు గిరి మాట్లాడుతూ అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో దీక్షిత్ కుమార్ జ్ఞాపకార్థంగా అన్నదానం చేసినట్లు తెలిపారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో 112 మంది మతిస్థిమితం కోల్పోయిన వారికి కీ.శే. యల్లరాతి దీక్షిత్ కుమార్ జ్ఞాపకార్థంగా తల్లి దండ్రులు యల్లరాతి రమేష్ సుకన్య కుటుంబ సభ్యులు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం దీక్షిత్ కుమార్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తర్వాత అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్-కువైట్ అధ్యక్షుడు పెరుగు ప్రభాకర్ యాదవ్‌కు గట్టు గిరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో సోషల్ మీడియా టీం ఏర్పాటు

- మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సోషల్ మీడియా టీంను ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విష్ణు, ప్రణయ్, సంతోష్, కార్తీక్, గోపాల్ నాయక్, మధు, నరసింహ, సాయికుమార్ స్వామి, తిరుపతి, గౌసిద్దీన్, జానీ, శరత్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్‌లను మంగళవారం డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్లుగా మల్ రెడ్డి రాం రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అరాచకాలను సోషల్ మీడియా ద్వారా ఎండకడుతూ ప్రజలను చైతన్య పరిచేందుకు..వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం సోషల్ మీడియా పని చేస్తుందన్నారు. అన్ని డివిజన్లలో సోషల్ మీడియా కన్వీనర్స్‌ను నియమించినట్లు తెలిపారు. వారి ఆధ్వర్యంలో అన్ని డివిజన్ల ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిస్కారం కోసం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి సహకారంతో పని చేస్తామని వివరించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

నవ తెలంగాణ - చైతన్యపురి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని బోడపూడి వెంకటేశ్వర భవనంలో మంగళవారం శిక్షణా తరగతులు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా సీఐటీయూ శ్రామిక మహిళ కవిత మతోన్మాద విధానాలకు వ్యతిరేకించి కార్మిక వర్గం ఐక్యతను సాదించే అనే అంశం పైన, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు మల్లెపాక వీరయ్య తరగతులు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదని, భయంతో కార్మిక వర్గ ఐక్యతను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మతాన్ని రాజకీయ స్వార్థం కోసం వాడుకుంటుందని ఆరోపించారు. అంతేకాదు కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ ఆస్తులను తాకట్టు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి జి చైతన్య, సరూర్ నగర్ లేబర్ అడ్డా అధ్యక్షుడ సిహెచ్ నవీన్, చైతన్యపురి మహిళా నాయకురాలు కే యశోద, బి నరసింహ, బి భిక్షపతి, ఎన్ లింగయ్య, నాగమణి, ఉప్పలమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే సమస్య పరిష్కారం

- మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజుల్లోనే ఎంపీ రేవంత్ రెడ్డి నిధుల ద్వారా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.8 లక్షలు మంజూరు చేయించినట్లు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి తెలిపారు. రెండు రోజుల కిందట చంపాపేట్ డివిజన్‌లోని యాదగిరి నగర్ కాలనీలో మల్ రెడ్డి రాంరెడ్డి పర్యటించిన విషయం తెలిసిందే..ఈ సందర్భంగా కాలనీవాసులు సీసీ కెమెరాల ఏర్పాటు, పార్కు, ఇతర డంపింగ్ సమస్యలను రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన విషయం కూడా విధితమే.. ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ రేవంత్ రెడ్డి నిధుల ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటుకు నిధులను మంజూరు చేయించినట్లు మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. పార్కు, ఇతర డంపింగ్ విషయంపై లీగల్ సెల్ సరిగా పనిచేయకపోవడం.. దీని వెనక అధికార పార్టీ నాయకులు ఉన్నారేమోనని మల్‌రెడ్డి రాంరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం రూ.8లక్షల మంజూరు పత్రాన్ని మల్ రెడ్డి రాంరెడ్డి శ్రీపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చంపాపేట డివిజన్ అధ్యక్షుల సమక్షంలో కాలనీ వాసులు దామోదర్ రెడ్డి, జి బాలకృష్ణయ్య, వర్రే రాంబాబు, నారాయణ, శివ తదితరులకు అందజేశారు. తర్వాత కాలనీవాసులు ఎంపీ రేవంత్ రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా, వీరవెల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి లింగస్వామి, శివ కుమార్‌ల ఆహ్వానం మేరకు శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి, వంగాల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్, పూర్ల చందర్ రావు, శ్రావణ్, ప్రభు, శివ, విష్ణువ్ తదితరులు పాల్గొన్నారు.

(నవతెలంగాణ-చైతన్యపురి)



బోడుప్పల్ పెద్దకంచె ల్యాండ్ పూలింగ్‌ను అడ్డుకోవద్దు

- మా భవిష్యత్ తరాల కోసమే ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇస్తున్నాం
- అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపిన రైతులు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ పెద్దకంచె ల్యాండ్ పూలింగ్‌ను ఎవరూ అడ్డుకోవద్దని, మమ్మల్ని ఎవరు బెదిరించలేదని, స్వచ్ఛందంగానే ప్రభుత్వానికి భూములను అప్పగిస్తున్నామని బోడుప్పల్ పెద్దకంచె భూముల హక్కుదారులు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం బోడుప్పల్‌లోని



అంబేద్కర్ చౌరస్తాలో పెద్దకంచె భూ హక్కు దారులు ల్యాండ్ పూలింగ్‌ను అడ్డుకుంటున్న వారి వైఖరిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిన్నింగల కుమార్ మాట్లాడుతూ కొంతమంది తమ రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం పెద్దకంచే ల్యాండ్ పూలింగును అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక చొరవతో పెద్దకంచె భూములను తాము స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తమను మంత్రి మల్లారెడ్డి ఎలాంటి బెదిరింపులకు గురి చేయలేదని తెలిపారు. మంత్రి చొరవతోనే 70 ఏళ్ల తర్వాత బోడుప్పల్ దళితుల కుటుంబాల కష్టాలు తీరనున్నాయని స్పష్టం చేశారు. మంత్రి మల్లారెడ్డి నేతృత్వంలోనే మెజార్టీ భూ హక్కుదారులు మంత్రి కేటీఆర్, సీఎస్ లను కలిసి ల్యాండ్ పూలింగ్ కోసం ప్రభుత్వాన్ని అభ్యర్థించామని వెల్లడించారు. వారం రోజుల్లో సీఎం కేసీఆర్‌ను కూడా కలవనున్నట్లు తెలిపారు. అయితే ల్యాండ్ పూలింగ్ కు ఆటంకం కల్గించడానికి కొంతమంది స్వార్థపరులు మాదిగల మధ్య చిచ్చుపెట్టి విభజించాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తామంతా ఏకంగా ఉన్నామని చెప్పారు. కొంతమంది భూ హక్కుదారుల పిల్లలకు రూ. 2 లక్షలు ఇస్తామంటూ ప్రలోభపెట్టి బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయం చేసుకునే వారిని తాము ఏమి అనడం లేదన్నారు. కానీ ల్యాండ్ పూలింగ్‌కు అడ్డువస్తే ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు.

43 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు...

ఇప్పటికే హెచ్ఎండీఏ అధికారులు పెద్దకంచె భూములను పరిశీలించి వెళ్లారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. దాదాపు 43 మంది పెద్దకంచె భూమి హక్కు దారులంతా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ల్యాండ్ పూలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకంచే భూముల హక్కుదారులు రాపోలు నారాయణ, రాపోలు శంకరయ్య, చీరాల జంగయ్య, చంటి శ్రీనివాస్, దానగల్ల ఎల్లం, మీసాల యాదగిరి రాపోలు రామస్వామి, మైసగల్ల మల్లేశ్, చిన్నింగల సంతోష్, మీసాల కృష్ణ, అనేకమంది రైతు కుటుంబాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ - సంతోష్ నగర్

అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బండ్లగూడ తహసీల్దార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో అర్హులైన పేదలను గుర్తించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ, రెవిన్యూ అధికారులు పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు శ్రీను, రాజేష్, మహేష్, లక్ష్మి, భారత్, శాంతమ్మ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ లో పాల్గొన్న కౌన్సిలర్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాల్టీ 4వ వార్డు కిష్టాపూర్ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 27 వరకు నిర్వహిస్తున్న పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 4వ వార్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. వార్డులో తిరుగి పారిశుధ్య కార్మికుల సహకారంతో చెత్త ఉన్న ప్రాంతాల్లో శుభ్రం చేయడం జరిగిందన్నారు. వార్డులో దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదగకుండ చేయడానికే అసత్య ప్రచారాలు

- వార్డు సభ్యుడు కుతాడి నరేందర్



నవతెలంగాణ- మేడ్చల్

తనను రాజకీయంగా ఎదగకుండ చేయడానికి తనపై మునిరాబాద్ సర్పంచ్ చిట్టిమిల్ల గణేష్ అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని వార్డు సభ్యుడు కుతాడి నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ గ్రామ పరిధిలోని 50 సంవత్సరాల రావి చెట్టును తహసిల్దార్ అనుమతి తీసుకొని తొలగించినట్టుగా వెల్లడించారు. ఆ రావి చెట్టు వేర్లు తేలి ఉన్నయని వేసవికాలం కావడంతో చాలామంది చిన్నారులు ఆచెట్టు కింద ఆడుకుంటున్నారన్నారు. వారికి ప్రమాదం జరగవద్దనే ఉద్దేశంతోనే చెట్టును తొలగిం చినట్టుగా చెప్పారు. ఇప్పటికైనా సర్పంచ్ తనపై అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు.

మూడు కమిషనరేట్ల పరిధిలో 26 సీడీఈడబ్ల్యూ కేంద్రాలు

- మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ శిఖా గోయెల్



నవతెలంగాణ-హయత్ నగర్

సేఫ్ సిటీ ప్రాజెక్ట్ కింద మహిళల సౌకర్యార్థం మూడు కమిషనరేట్ల పరిధిలో 26 సీడీఈడబ్ల్యూ కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నామని, భవిష్యత్తులో ప్రతీ ప్రధాన సబ్ డివిజన్‌లో సీడీఈడబ్ల్యూ సెంటర్ ఉంటుందని మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ శిఖా గోయెల్ తెలిపారు. రాచకొండ కమిషనరేట్‌లో 5 సీడీఈడబ్ల్యు కేంద్రాల ప్రారంభోత్సవంలో వారు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ సమక్షంలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (సీడీఈడబ్ల్యూ) / ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఎల్ బి నగర్ లో ఉన్న క్యాంప్ కార్యాలయం ఆవరణలో అవగాహన ప్రచార కార్యక్ర మాల కోసం అవుట్‌రీచ్ వ్యాన్‌ను ప్రారంభించారు. ఉప్పల్‌లో జాయింట్ సీపీ సత్యనారాయణ, కుషాయిగూడలో డీసీపీ (అడ్మిన్)ఇందిర, మీర్‌పేటలో డీసీపీ ఎల్‌బీ నగర్ సాయిశ్రీ, పహాడీషరీఫ్ లో డీసీపీ సైబర్ క్రైమ్స్ అనురాధ,డీసీపీ మహేశ్వరం శ్రీ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా కమిషనరేట్‌లో ఒకేసారి 4 సీడీఈడబ్ల్యూ కేంద్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శిఖా గోయెల్ మాట్లాడుతూ రాచకొండలో 5 సీడీఈడబ్ల్యూ కేంద్రాల ప్రారంభోత్సవంతో 15 సీడీఈడబ్ల్యూలు పని చేయగా, వచ్చే నెల మధ్య నాటికి మొత్తం 26 సీడీఈడబ్ల్యూలు పని చేయనున్నాయన్నారు. ఇప్పటివరకు స్థానిక పోలీస్ స్టేషన్లలో లేదా భరోసా కేంద్రంలో కౌన్సెలింగ్ జరిగిందని, అయితే కౌన్సెలింగ్ చాలా ప్రొఫెషనల్ సబ్జెక్ట్, సరైన రీతిలో సహాయం పొందడానికి కౌన్సెలర్‌లను నియమించాలని నిర్ణయించారు. పోలీసింగ్‌ను ఇంటి వద్దకు తీసుకురావడానికి కేంద్రాలు దగ్గరగా ఉండాలని నిర్ణయించారన్నారు.తద్వారా, మహిళలు దూరంగా ఉన్నా స్థానిక పోలీస్ స్టేషన్ లేదా భరోసా సెంటర్‌కు వెళ్లనవసరం లేదని, తమ ఇంటికి ఎక్కడికైనా రావచ్చు. అందుకే మూడు కమిషనరేట్లలో సీడీఈడబ్ల్యూ కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఇక సన్నిహిత భాగస్వాముల వల్ల జరిగే హింసను మహిళలు ఫిర్యాదు చేయడం లేదని ఆమె అన్నారు. వైవాహిక సంబంధ కేసులలో సీడీఈడబ్ల్యు కేంద్రాల ద్వారా కుటుంబాలను ఒకచోట చేర్చడానికి ప్రయత్నం చేయబడుతుందని, మహిళలు సరైన మార్గదర్శకత్వం, సహాయం పొందవచ్చన్నారు. ఎక్కువ హింస జరిగినప్పుడు లేదా ఫిర్యాదుదారుల మధ్య రాజీ కుదరని చోట కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. అన్ని సీడీఈడబ్ల్యు కేంద్రాలు తెలంగాణ మహిళా భద్రతా విభాగం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పర్యవేక్షణలో ప్రామాణిక ఫారమ్‌లు, ప్రోటోకాల్‌లతో ఒకే పద్ధతిలో పనిచేయడం జరుగుతుందన్నారు.

సీపీ మాట్లాడుతూ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఏడీజీపీ మహిళా భద్రత, కమిషనర్లతో జరిగిన సమావేశంలో మహిళా సాధికారత, మహిళా రక్షణ, మహిళల భద్రత, గృహ హింస/బాహ్య హింస లేదా వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింద పేర్కొన్నారు. అందుకే, కమిషనరేట్‌లో ఏకకాలంలో 5 సడీఈడబ్ల్యూ కేంద్రాలు ప్రారంభించబడ్డాయన్నారు. త్వరలో మరో 2 ప్రారంభించడం జరుగుతుందన్నారు. బహిరంగ లేదా ఆన్‌లైన్ ఈవ్ టీజింగ్/వేధింపులను అరికట్టేందుకు సైబర్ స్టాకింగ్‌పై అవగాహన కార్యక్రమాలు, షార్ట్ ఫిల్మ్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.సిడిఇడబ్ల్యు కేంద్రాలు, షీ టీమ్ బృందాలు, మహిళల భద్రత, ఆన్‌లైన్ వేధింపులపై అవగాహన కల్పించేందుకు ఆడియో-వీడియో వ్యాన్ ఉపయోగించబడుతుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్, బహిరంగ సమాజంలో బాలికలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడానికి రాచకొండ కమిషనరేట్ కృషి చేస్తుందని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో డీసీపీ రోడ్డు భద్రత, మహిళా భద్రత శ్రీబాల, ఏసిపి ఎల్ బి నగర్ శ్రీధర్ రెడ్డి, ఏసీపీ షీ టీమ్స్ వెంకట్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ ఎల్‌బీ నగర్ అంజి రెడ్డి,సరూర్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అశోక్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫీజులపై ఒక స్పష్టతనివ్వాలని స్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నారాయణగూడలోని ఎస్ఎఫ్ఐ కార్యాల యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అశోక్ రెడ్డి మాట్లా డుతూ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం ఫీజులపైన ఒక స్పష్టతనిచ్చి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కమిటీలు వేసి ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. విద్యార్థుల దగ్గర నుంచి డొనేషన్ పేరుతో రూ. పదివేల నుంచి 50వేల వరకు దోచేస్తున్నారని తెలిపారు. ఎల్‌కేజీ విద్యార్థికి దాదాపు 50వేల నుంచి లక్ష వరకు ప్రయివేట్ పాఠశాలలో తీసుకుంటున్నా.. విద్యాశాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం శోచనీయమన్నారు. నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఈటెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఐఐటీ పేరుతో తల్లిదం డ్రులను ఆకర్షిస్తూ పాఠశాలలో అడ్మిషన్ చేయించుకుంటున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా స్కూళ్లకు విద్యాశాఖ అధికారులు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పర్మిషన్ లేకుండానే కొత్తగా పాఠశాలలు ప్రారంభిస్తున్నారని, మండల, జిల్లా అధికారులు స్పందించి బ్రాంచీల పేరుతో ప్రారంభిస్తున్న సదరు పాఠశాలలపైన చర్యలు తీసుకొని మూసివేయాలన్నారు. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యార్థుల దగ్గర నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని, వారి తల్లిదండ్రులకు ముందుగానే యూనిఫామ్స్, బుక్స్ తీసుకోవాలని మెసేజ్‌లు పెడుతూ వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా అధికారులు స్పందించాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్ శ్రీమన్, నాయకులు స్టాలిన్, వేమన, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

25 మందికి ఉచితంగా వినికిడి పరికరాలు అందజేత



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ ఆశ్రయ్ - ఆకతి హియరింగ్ క్లినిక్ వద్ద ఆశ్రయ్ - ఆకతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన వినికిడి పరికరాలను మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ కార్పొరేటర్లు కే.యం. గౌరీష్ , బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జయరాం, ఆశ్రయ్ - ఆకతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డీపీకే బాబు తో కలిసి 25 మందికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆశ్రయ్ - ఆకతి స్వచ్ఛంద సంస్థ వారు 1996 నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తన చేతుల మీదుగా పరికరాలు అందజేయడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, అలాగే ఆహ్వాన పత్రికలో అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు



నవతెలంగాణ - కూకట్ పల్లి

విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొని తమ మేధా శక్తికి పదును పెట్టాలని కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగల్ రావు అన్నారు. మంగళవారం ఎన్ఎస్‌యూఐ స్టేట్ జెనరల్ సెక్రెటరీ సయీద్ మిస్బా ఆధ్వర్యంలో, రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో భాగంగా గొట్టిముక్కల వెంగళరావు, కూకట్ పల్లిలోని సిద్దార్థ కాలేజ్ విద్యార్థులను కలిశారు. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మేధా శక్తిని పరీక్షించుకోవాలనీ, దాని ద్వారా వాస్తవ పరిస్థితులపై అవగాహన కలుగుతుందన్నారు.121 డివిజన్ ప్రెసిడెంట్ మేకల రమేష్, నాగార్జున, గురు మూర్తి, బండారి ప్రవీణ్ గౌడ్, పల్లవు వేణు, ఎన్ఎస్‌యూఐ నాయకులు నిఖిల్, వంశీ, చందు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుందర్ నగర్ కు చెందిన టీ. కవిత, ఎల్. నాగలక్ష్మిలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థిక సమస్యలు ఉండడంత ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్సీ ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి వారి చికిత్స కోసం కవితకు రూ.1.5 లక్షలు, నాగలక్ష్మికి రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్‌ఓసీ లను మంజూరు చేయించారు. మంజూరైన చెక్కులను మంగళవారం శంభీపూర్ లోని తన క్యాంప్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి వారిద్దరికీ రూ.3.5 లక్షల ఎల్‌ఓసిలను ఎమ్మెల్సీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజుకు, ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కలుషిత మంచి నీటి సరఫరాను అరికట్టడానికి తవ్విన రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. మూసాపేట్ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని జనతానగర్, ఇందిరా నగర్ లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చాలా చోట్ల కలుషిత మంచి నీటి సరఫరాను అరికట్టడం కోసం, తవ్విన రోడ్లను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కృషితో దాదాపు అన్ని బస్తీల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. పాదయాత్రలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తుకారాం, విష్ణు, రాజు, నర్సింహ,జైరాజ్, అరుణ్, ఈశ్వర్, సత్యనారాయణ, నర్సింగ్, వెంకటేష్, అభిమన్యు, రాము, వినోద్, రమేష్, సంజయ్, వీరాచారి, అర్జున్, సురేందర్, అక్షయ్, శ్యామల, సుజాత, పద్మ, శోభ, లత, రాజు, తదితరులు పాల్గొన్నారు.

డబిల్‌పూర్ గ్రామానికి ఉత్తమ బయో డైవర్సిటీ అవార్డు

- అవార్డు అందుకున్న సర్పంచ్ గీతా భాగ్యరెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ జిల్లాలో ఉత్తమ బయోడైవర్సిటీ అవార్డు మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామానికి దక్కింది. రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డ్ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు దామోదర్ రెడ్డిలు అవార్డ్, సర్టిఫికెట్‌ను అందుకున్నారు.మేడ్చల్ జిల్లాలోని ఉత్తమ బయోడైవర్సిటీ అవార్డు తమ గ్రామానికి దక్కడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక పల్లె ప్రగతి ఊపందుకుందని ఆమె తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని ఏ పల్లె చుసినా అభివద్ది దిశగా ముందడుగు వేసిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ధీటుగా తెలంగాణ రాష్ట్రం పచ్చదనం పెంపొందించుకుందని చెప్పారు. ఇందులో భాగంగా పచ్చదనంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకు గాను పంచాయతీ పాలకవర్గం తో పాటు పారిశుద్ధ కార్మికులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

హుక్కాసెంటర్‌పై టాస్క్‌ఫోర్సు దాడులు

- 16 మంది అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నాంపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా హుక్కా సెంటర్‌ను కొనసాగిస్తున్న మేనేజర్, వర్కర్స్‌తో పాటు మరో 13 మంది కస్టమర్లను సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.8,880నగదుతోపాటు వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ పీ.రాధాకిషన్‌రావు తెలిపిన వివరాల మేరకు నాంపల్లిలో 'దుబాయ్ షిషా లాంజ్' పేరుతో ఇమ్రాన్ అనే నిందితుడు హుక్కాసెంటర్‌ను కొనసాగిస్తున్నాడు. అందులో మొఘల్‌పురాకు చెందిన మొహమ్మద్ సుల్తాన్ మేనేజర్ గాను, చార్మినార్‌కు చెంది షేక్ ఎజాజ్, ఫలుకునుమాకు చెందిన షేక్ సాదీలు వర్కర్స్‌గా పనిచేస్తున్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలన్న అత్యాశతో నిబంధనలకు విరుద్ధంగా హుక్కా సెంటర్‌ను కొనసాగిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్సు ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ హుక్కాసెంటర్‌పై ప్రత్యేక నిఘా వేశారు. డీసీపీ ఆదేశాలతో తన బృందంతో కలిసి హుక్కాసెంటర్‌పై దాడి చేశారు. ముగ్గురు నిందితులతోపాటు మరో 13మంది కస్టమర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు పరారీలో వున్న ఇమ్రాన్ కోసం గాలిస్తున్నామని తెలిపారు. తదుపరి విచారణ కోసం నిందితులను హబీబ్‌నగర్ పోలీసులకు అప్పగించినట్టు డీసీపీ తెలిపారు.

దేశానికి గొప్ప క్రీడాకారులను అందించడమే నా లక్ష్యం

- ఆదిత్య సుభాష్ టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు, చీఫ్ కోచ్ కే.నర్సింహ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని, ఆదిత్య సుభాష్ టెన్నిస్ అకాడమీ ఆర్గనైజ్ చేసిన నాన్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్ టెన్ ,అండర్ 12, అండర్ 14 బాలురు, బాలికలు మిక్స్ ఈవెంట్స్‌లో పాల్గొన్నారు. మెన్ సింగిల్స్, డబుల్స్ కూడా నిర్వహించారు. ఇందులో 100 మందికి పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వీరు పాల్గొనగా గెలుపొందిన వారికి బహుమతుల ప్రదా నం చేశారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరఫున సీనియర్ జర్న లిస్ట్ మధుసూదన్ చారి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెం ట్లో విజే తలుగా నిలిచిన వారికి మోమెంటోలు, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆదిత్య సుభాష్ టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు, చీఫ్ కోచ్ కే.నర్సింహ పాల్గొన్నారు.

మధుసూదన్ చారి, మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని అంతేకాకుండా అంతర్జాతీయంగా క్రీడల్లో పాల్గొనడం వల్ల మన దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలకు ప్రోత్సాహం ఇస్తూ కే. నరసింహ తానే ఆర్గనైజర్‌గా ఉంటూ, కోచ్ గా కూడా వ్యవహరించడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు మరెన్నో ఆయన నిర్వహించాలని భవిష్యత్తులో మంచి క్రీడాకారులను మన దేశానికి అందించాలని కోరారు. కే. నరసింహ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి ఎంతో ఆసక్తితో కనబరిచి తన దగ్గరికి వచ్చిన ప్రతీ ఒక్కరిని ఆదరించి వారికి సరైన శిక్షణ అందించి వారిని ఒక స్థాయిలో చూడాలన్నదే నా కోరిక అని తెలిపారు. ఇప్పటికే 40 నేషనల్ టైటిల్స్ కొట్టామని, ఇంకొంతమంది ఇంటర్నేషనల్ కోసం ట్రై చేస్తున్నట్టుగా తెలిపారు. ఇంకా ఇలాంటి క్రీడలను మరెన్నో ప్రోత్సహించి దేశానికి మంచి క్రీడాకారులని అందించడమే తన కర్తవ్యం అని తెలిపారు. అదేవిధంగా తాను చేస్తున్న ఈ కృషికి ప్రభుత్వం కానీ లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థలు కానీ తోడుగా నిలిస్తే ఇంకా ఎన్నో అద్భుతాలు సష్టించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్నందుకుగాను క్రీడాకారులకు కూడా భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ తమ కోచ్ అందించిన ప్రోత్సాహం, ట్రైనింగ్ వాళ్ళనే తాము ఈ విజయం సాధించగ లిగామని, ఈ విజయం ఇంతటితో ఆగకుండా రాష్ట్రస్థాయిలో అంతర్రాష్ట్ర స్థాయిలో పాల్గొని మా సత్తా చాటుతామన్నారు

వీసీకి జేఎన్టీయుహెచ్ జేఏసీ నేతల శుభాకాంక్షలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయుహెచ్ యూనివర్సిటీ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ కట్ట నరసింహారెడ్డి దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా జేఎన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం చైర్మెన్ బొట్ల బిక్షపతి అధ్యక్షులు వంద రంజిత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్ , కమిటీ సభ్యులు ఆయన చాంబర్‌లో ఆయనకు శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్ బొట్ల బిక్షపతి, అధ్యక్షులు మంద రంజిత్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేసి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు కల్పించి యూనివర్సిటీ మెరుగైన ర్యాంక్ సాధించేందుకు విప్లవాత్మక మార్పులు చేర్పులు చేసి గుణాత్మకమైన విద్యను అందించాలని కోరుకుంటూ జేఏసీ నేతల తరఫున, విద్యార్థుల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తీసుకునే నిర్ణయాలపైన తమవంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ కట్ట నరసింహారెడ్డి దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా జేఎన్టీయుహెచ్ యూనివర్సిటీ హైదరాబాద్ లోనీ ఉద్యోగులు, విద్యార్థుల ఆధ్వర్యంలో యూనివర్సిటీ క్రీడా మైదానంలో అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ "వైస్ ఛాన్సలర్ ట్రోఫీ" ని నిర్వహించారు. గెలిచిన క్రీడాకారులకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నరసింహా రెడ్డి చేతుల మీదుగా మొదటి బహుమతి రూ. 20వేల ప్రైజ్ మనీ, రెండో టీంకు, రూ. 15 వేల ప్రైజ్ మనీ, మూడో టీంకు రూ. 10వేల ప్రైజ్ మనీ, మెరుగైన ఆటతీరు ప్రదర్శించిన క్రీడాకారులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, భోధన బోధనేతర ఉద్యోగులు, జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి ,అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, పలువురు యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సీసాల బస్తీలో మంగళవారం నవదుర్గ జై దుర్గ సమితి ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. అమ్మవారి విగ్రహ మహోత్సవానికి జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పరిసర ప్రాంతా ల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, కార్పొరేటర్ సతీమణి కొలుకుల శశికళ, స్థానిక నాయకులు ఎర్ర లక్ష్మయ్య, జగద్గిరిగుట్ట డివిజన్ యూత్ నాయకులు విగ్నేష్, శ్రీధర్ గౌడ్, చారి, రాజు, సునీల్, కొండల్ పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE CUM IV ADDL.MM, MEDCHAL-MALKAJGIRI DISTRICT, UPPAL AT: L.B.NAGAR
O.S. No. 244 of 2023

Between
Sri Male Murali Krishna and another ... Plaintiffs
AND
Akuthota Venkateshwarlu and another ... Defendants

NOTICE

To, D-2) All Concerned, WHEREAS the above named plaintiffs filed the above suit against you and another for declaration of their status as legal heirs of late Male Laxminarayana, s/o. late M. Chennaiah, in respect of the suit schedule property;

SCHEDULE PROPERTY

All that piece and parcel of a plot No.606, admeasuring 167Sq.yards, in Sy.Nos.200,201 and 202, situated at Venkat Reddy Nagar, Ramanthapur, Uppal Mandal (Erstwhile Hayath Nagar Taluk), Medchal- Malkajgiri District (Erstwhile Ranga Reddy District), bounded by;North: Neighbour's House, South: Road, East: Neighbour's House, West: Neighbour's House

PLEASE take notice that the suit stands posted to 13.06.2023 for your appearance. If having any objections from anybody, you are required to appear before the Hon'ble Court on 13.06.2023 at 10-30 AM in person or through an Advocate; failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-. M. RAM MURTHY, Advocate,
Office at plot No.3&13, Srilaxmi nagar colony, Mansoorabad, Hyderabad-68.
Mobile Nos.80195 62633, 7702642343.

PUBLIC NOTICE

The general public hereby informed that to **SHIVARANI DEVI W/o. SHIVAJI KUMAR** aged about 41 years, Occ: House Wife, R/o. H.No.2-116, Panchayat Office, IDA Bollaram, Sanga Reddy District, has approached the Shriram Finance Ltd., Chandanagar Branch, Hyderabad., by put her document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **SHIVARANI DEVI W/o. SHIVAJI KUMAR**, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Residential Plot No.32, admeasuring 266.66 Sq.Yds., in Survey Nos. 485 & 486 (Parts), Situated at Bachupally Village & G.P., Bachupally Mandal, Medchal Malkajgiri District, and bounded by:NORTH: Plot No.31.
SOUTH: Neighbours Land.
EAST :25'-0" Wide Road.
WEST: Plot No.25.

R. VENKATESHWAR RAO BALLB.
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LIMITED.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad - 72
Cell 9391093566, 8519985749 Email Id: Venkateshwarracadv@gmail.com

PUBLIC NOTICE

The general public hereby informed that of **POTHUMANCHI MANOHAR RAJ S/O.LATE.P.NARAYANA RAJU** aged about 27 years. Occ Business, R/O.at House No.2-31/A/44, Shivaji Nagar, Serilingampally Ranga Reddy Dist.,& **DODLA MAMATHA W/O. DODLA RAMESH D/O.LATE. P.NARAYANA RAJU AND P.RANI** aged about 31 years, Occ.House Wife R/O at House No.2-31/A68/1, Shivaji Nagar, Serilingampally Ranga Reddy Dist has approached the Shriram Finance Ltd., Nizampet Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future. Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **POTHUMANCHI MANOHAR RAJ S/O.LATE. P.NARAYANA RAJU & DODLA MAMATHA W/O. DODLA RAMESH D/O.LATE. P.NARAYANA RAJU AND P.RANI** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF PROPERTY-A

First Legal Opinion in respect of all that the House No.2-31/A/44 (PTIN NO. 1129900538) Land admeasuring 50 Sq. Yds having built-up area 200 Sft., of ACC, situated at Shivaji Nagar, Taranangar Village, Chanda Nagar Circle, Serilingampally Mandal and Muncipality, Ranga Reddy Dist., and bounded by:
NORTH: House No.2-31/A/44/A
SOUTH :House No.2-31/A/45
EAST :House No.2-31/A/59
WEST: 20' Ft Wide Road

SCHEDULE OF PROPERTY B

First Legal Opinion in respect of all that the House No.2-31/A/44/A (PTIN NO 1129900541) Land admeasuring 50 Sq Yds.,having built-up area 200 Sft., of ACC, situated at Shivaji Nagar, Taranangar Village, Chanda Nagar Circle, Serilingampally Mandal and Muncipality, Ranga Reddy Dist., and bounded by:
NORTH: House No.2-31/A/44/1
SOUTH: House No.2-31/A/44
EAST: 10 Wide Road
WEST: 20 Ft Wide Road.

R. VENKATESHWAR RAO BALLB.
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LIMITED.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad - 72
Cell 9391093566, 8519985749 Email Id: Venkateshwarracadv@gmail.com

NOTICE

To,
Mr. VIJAY KUMAR, Proprietor of M/s Vijaya Plastics, H.No. 11-13-1, Prabhakar Reddy Nagar, Fatehnagar Village, Balanagar Mandal, Medchal-Malkajigiri District.

Please take notice that you have defaulted in paying rents to me with regard to the above said property i.e. , H.No. 11-13-1, Prabhakar Reddy Nagar, Fatehnagar Village, Balanagar Mandal, Medchal-Malkajigiri District., from the past two years, and you have been absconding all these years without paying rents. In addition, recently it came to my notice that you have illegally obtained a power connection (new meter) vide service no. S7067055 (USC : 10046335) on my above said property from the Electricity Depart-ment without my knowledge and concern and forging my signature, and this act of yours amounts to cheating, forgery and fraud. The building is old and mutilated condition and is ready to fall anytime and I have obtained permission vide permit no: 3/C23/09510/2020 to reconstruct.

Under the aforesaid circumstaces, I hereby demand you to vacate my above said property within a week from the publication of this notice, failing which, I shall be constrained to take appropriate legal action against you both civil and criminal and under such circumstances, you alone will be held liable for all the costs and consequences arising thereto.

G. RAJ KUMAR , Plot No. 76, 5 th Floor, Uma Rajeswari Plaza, KPHB, 9 th Phase, Kukatpally, Hyd - 500072

మహారాజశ్రీ 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
D.V.C. No. 82/2022

Between:
Tanuku (Kondapalli) Lakshmi Mounika ...Petitioner
AND
R-1: Tanuku Sai Ram Chakravarthy, S/o. (late) Balaji, Hindu, aged 34 years, Occ: Private Service, R/o. H.No. 8-2-684/192, NBT Nagar, Road No.12, Banjara Hills, Hyderabad - 500034, Cell: 9916494001.
R-2: Tanuku Vara Lakshmi, W/o. (late) Balaji, Hindu, aged 56, -do-, -do-.
R-3: Puligedda Bindu
R-4: Puligedda Srinivas ...Respondents

పై నంబరు పిటీషన్‌లో 1 మరియు 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున దీ. 06-06-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 22-5-2023
V.CHETAN BABU
Advocate, Rajahmundry

మార్క్‌.. అలియాస్ మార్కండేయులు


సాయి ధరమ్ తేజ్

మామా అల్లుళ్ళ ద్వయం పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్‌తో కలిసి టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పి.సముద్రఖని దర్శకుడు. దర్శకులు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు.

అభిమానులతో పాటు ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పవన్‌కళ్యాణ్ ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ ఆ అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి సాయి ధరమ్ తేజ్ పాత్రకి సంబంధించిన ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ని విడుదల చేసింది చిత్ర బృందం.

'బ్రో' చిత్రంలో మార్క్ అలియాస్ మార్కండేయులు అనే పాత్రలో సాయి ధరమ్ తేజ్ కనువిందు చేయనున్నారు. బుధవారం సాయంత్రం 4:14 గంటలకు మార్క్ పాత్ర ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. తెల్లటి దుస్తులు ధరించి ఫస్ట్‌లుక్‌లో ఎంతో అందంగా కనిపిస్తున్నారు సాయి తేజ్. మోషన్ పోస్టర్‌లో గడియారాన్ని చూపిస్తూ మార్కండేయులుగా సాయితేజ్ పాత్రను పరిచయం చేసిన తీరు అందర్నీ ఆకట్టుకుంటోంది. బ్యాక్ గ్రౌండ్‌లో 'బ్రోదిన జన్మలేషం.. బ్రోవగ ధర్మశేషం.. బ్రోచిన కర్మహాసం.. బ్రోదర చిద్విలాసం' అనే శ్లోకం వినిపిస్తుండగా శాంతికి చిహ్నంలా తెల్ల దుస్తుల్లో సాయి తేజ్ పాత్రను పరిచయం చేయడం మెప్పిస్తోంది. ఈనెల 18న 'బ్రో' టైటిల్‌ని ప్రకటిస్తూ పవన్ కళ్యాణ్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేయగా అద్భుతమైన స్పందన లభించింది. "కాలః త్రిగుణ సంశ్లేశం.. కాలః గమన సంకాశం..' అనే శ్లోకంతో పవన్ కళ్యాణ్ పాత్రను పరిచయం చేసిన తీరు కట్టిపడేసింది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ మోషన్ పోస్టర్ అత్యధిక వీక్షణలతో సోషల్ మీడియాలో సంచలన రికార్డులు సృష్టించింది. ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్మాణ సంస్థ ఎక్కడా వెనకాడకుండా భారీస్థాయిలో నిర్మిస్తోంది.

ఈ సినిమా చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడమే కాకుండా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ స్థాయిని మరింత పెంచే చిత్రమవుతుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది. ఈ సినిమా జూలై 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల విడుదల కానుంది.

నవచిత్రం

అందరూ ఎంజాయ్ చేసే సినిమా


సుమంత్ ప్రభాస్

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న సినిమా 'మేమ్ ఫేమస్'. సుమంత్ ప్రభాస్ దీనికి దర్శకత్వం వహించడంతో పాటు ఇందులో ప్రధాన పాత్ర పోషించారు. అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 26న ఈ సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో హీరో, దర్శకుడు సుమంత్ ప్రభాస్ మీడియాతో మాట్లాడుతూ, 'నేను చేసిన 'పిల్ల పిలగాడు' వెబ్ సిరీస్ చాలా మందికి రీచ్ అయ్యింది. దీంతో అనురాగ్, శరత్ పిలిచి మంచి కథతో వస్తే సినిమా చేస్తామన్నారు. నేను చెప్పిన కథ వాళ్ళకి నచ్చింది. దీంతో రైటర్, డైరెక్టర్‌గా సైన్ చేశాను. అయితే ఇందులో నేను చేసిన పాత్ర కోసం చాలా ఆడిషన్స్ చేశాం. కానీ ఎవరూ సరిగ్గా కుదరలేదు. షూట్‌కి వెళ్ళే పది రోజులు ముందు ఇందులో నటుడిగా చేరాను. ఇదంతా నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకం వలనే సాధ్యమైంది. సినిమాని సింక్ సౌండ్‌లో షూట్ చేశాం. ఊర్లో ఏం చేసినా ఫోకస్, ఫేమస్ అవ్వాలనే ఆలోచన ఉన్న కుర్రాళ్ళ కథ ఇది. అందుకే దీనికి మేమ్ ఫేమస్ అని టైటిల్ పెట్టాం. ఇందులో నటించిన అందరూ దాదాపుగా కొత్తనటీనటులే. చాలా క్లీన్ ఫిల్మ్ ఇది. ఫ్యామిలీ అంతా కూర్చుని హ్యాపీగా ఎంజాయ్ చేస్తూ చూసే సినిమా' అని అన్నారు.

స్విట్జర్లాండ్‌లో భోళాశంకర్ స్టెప్పులు


చిరంజీవి

చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్ర యూనిట్ ఓ పాట చిత్రీకరణ కోసం స్విట్జర్లాండ్ వెళ్ళారు. అక్కడ చిరంజీవి, తమన్నాలపై ఓ సాంగ్‌ని గ్రాండ్‌గా చిత్రీకరించారు.

ఈ పాటకు సంబంధించిన విశేషాలను చిరంజీవి స్వయంగా సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.

స్విట్జర్లాండ్‌లో కళ్ళు చెదిరే అందాలతో మైమరిపించే లొకేషన్స్‌లో భోళాశంకర్ కోసం తమన్నాతో ఆటపాట ఎంతో ఆహ్లాదంగా జరిగింది! ఈ పాట ప్రేక్షకులందరినీ, మరింతగా అభిమానులందరినీ మెప్పిస్తుందని చెప్పగలను! త్వరలోనే మరిన్ని సంగతులు పంచుకుందాం! అప్పటివరకూ ఈ 'చిరు లీక్స్' పిక్స్ అంటూ లొకేషన్ స్టిల్స్‌ని షేర్ చేశారు. మహతి స్వర సాగర్ ఈ పాట కోసం రాకింగ్ నెంబర్‌ని స్కోర్ చేశారు. ప్రస్తుతం సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సమపాళ్లలో ఉండనున్నాయి. తమన్నా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సిస్టర్‌గా కీర్తి సురేష్ కనిపించనుంది. సుశాంత్ ఈ సినిమాలో లవర్ బాయ్ పాత్రలో నటిస్తున్నారు. ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

రఘు బాబు, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, సురేఖా వాణి, శ్రీ ముఖి, హైపర్ ఆది, ఉత్తేజ్, వీర్, షఫ్వార్ అలీ, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, డీవోపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథా పర్యవేక్షణ: సత్యానంద్, డైలాగ్స్: తిరుపతి మామిడాల, ఫైట్ మాస్టర్స్: రామ్-లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, కాచే కంపాక్డీ, కొరియోగ్రఫీ: శేఖర్ మాస్టర్.

జీరో బడ్జెట్‌తో గండ

సినిమా అంటేనే కోట్ల బడ్జెట్‌తో కూడుకున్న వ్యవహారం. అలాంటిది జీరో బడ్జెట్‌తో సినిమా సాధ్యమా? అంటే సాధ్యమే అంటున్నారు దర్శకుడు వారణాశి సూర్య. ఓ వినూత్న ప్రయోగానికి ఆయన తెరతీస్తూ ఈజీ మూవీస్ బ్యానర్‌పై 'గండ' అనే చిత్రాన్ని తెరకెక్కించారు.

జీరో బడ్జెట్‌తో పాలిటిక్స్ ప్రారంభించిన పవన్ కళ్యాన్ స్ఫూర్తితో జీరో బడ్జెట్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నానని అంటున్నారు దర్శకుడు వారణాశి సూర్య.


వారణాశి సూర్య, శివశక్తి దత్త

ఈ చిత్ర టీజర్‌ను బుధవారం ప్రసాద్ లాబ్స్‌లో రిలీజ్ చేశారు. ఈ వేడుకకు రచయిత శివశక్తి దత్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'వారణాశి సూర్య చేస్తోన్న జీరో బడ్జెట్ చిత్రం గురించి విని మొదట ఆశ్చర్యపోయాను, ఆ తర్వాత ఆనందించాను. ఈ సినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను. డబ్బు లేకున్నా చేయాలన్న ఉత్సాహం, తపన ఉంటే చాలని ఈజీ సినిమా వారు ఈ సినిమాతో నిరూపిస్తున్నారు. ఈ ప్రయోగం ఎంతో మంది ఔత్సాహికులకు ఆదర్శంగా నిలవాలని, ఈ సినిమా ట్రెండ్ సెట్టర్‌గా మారాలని కోరుకుంటున్నా. గండ అంటే మగవాడు అని అర్థం. ఈ సినిమా గండరగండడుగా పేరు తెచ్చుకోవాలి' అని అన్నారు. 'తెలుగు సినిమా చరిత్రలో మొదటి జీరో బడ్జెట్ మూవీ ఇది. మా టీమ్ అంతా కొత్తవారే. కంటెంట్ నమ్ముకుని సినిమా తీశాం. ఇక నుంచి మా సంస్థ నుండి వరుసగా జీరో బడ్జెట్ చిత్రాలు వస్తాయి. మా జీరో బడ్జెట్ సినిమాకి అన్ని విధాలుగా సహకరిస్తోన్న రచయిత శివశక్తి దత్తకి ధన్యవాదాలు. త్వరలో ట్రైలర్‌ని కూడా రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా అందరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని దర్శకుడు చెప్పారు.

నేటి సమాజానికి ప్రతిబింబమే మళ్ళీ పెళ్లి


పవిత్ర లోకేష్

నరేష్ వి.కె, పవిత్ర లోకేష్ జంటగా నటిస్తున్న చిత్రం 'మళ్ళీ పెళ్లి'. ఎం.ఎస్.రాజు రచన, దర్శకత్వం వహించగా, విజయ కృష్ణ మూవీస్ బ్యానర్ పై నరేష్ నిర్మించారు. ఈనెల 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా నాయిక పవిత్ర లోకేష్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'చాలా విరామం తర్వాత ఈ సినిమాతో మళ్ళీ హీరోయిన్‌గా మీ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. నా కెరీర్ ప్రారంభం నుంచి పాత్రలపై దృష్టి పెట్టానే తప్ప హీరోయిన్‌గా చేయాలని ఎప్పుడూ అనుకోలేదు. దర్శకులు గిరీష్ కాసరవెల్లి నన్ను కథానాయికగా చేసి, రెండు సినిమాలు తీయటం నా అదృష్టం. ఈ సినిమా మా బయోపిక్ కాదు. అయితే ఈ కథ సమాజానికి అద్దం పడుతుంది. ఇలాంటి పరిస్థితులు, ఆలోచనలు సమాజంలో ఉన్నాయి. అలాగే మనం సమాజంలో కొన్ని కండీషన్స్ పెట్టుకుని ఉంటాం. దాన్ని దాటితే బోల్డ్ అంటాం. ఈ రకంగా చూసుకుంటే ఇందులో చాలా బోల్డ్ ఉంటుంది. ఆడియన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారు. ఎంఎస్ రాజు ఈ కథ చెప్పినప్పుడు నచ్చింది. ఆయన దర్శకత్వంలో చేయడం ఆనందంగా ఉంది. ఆయన చాలా యూత్‌ఫుల్, ట్రెండీగా ఆలోచిస్తారు. ఈ కథని కూడా ట్రెండీగా ప్రజెంట్ చేశారు. ఈ సినిమాలో చాలా మంచి మ్యూజిక్ ఉంది. మళ్ళీ ఫైనల్ కాపీ చూసిన తర్వాత చాలా సంతృప్తినిచ్చింది. అంత అద్భుతంగా వచ్చింది. ప్రస్తుతం ఒక కన్నడ సినిమా, అలాగే నితిన్‌తో ఓ సినిమా చేస్తున్నాను. ఇంకొన్ని కథలు వింటున్నాను' అని తెలిపారు.

సరికొత్త కాన్సెప్ట్

'ఏ బ్యూటీఫుల్ గర్ల్' చిత్ర హీరో నీహాల్ కోదాటి. 'బటర్‌ఫ్లై 'చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ సరసన హీరోగా, అలాగే 'ఆహా'వారి 'పంచతంత్ర' కథలులో ప్రధాన పాత్రలలో ఒకరిగా, అడివి శేష్ 'ఎవరు' చిత్రంలో తన పాత్రతో నీహాల్ కోదాటి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. రవి ప్రకాష్ బోడపాటి జెన్ నెక్స్ మూవీస్ వ్యవస్థాపకుడు, 'ఏ బ్యూటీఫుల్ గర్ల్' చిత్ర రచయిత, దర్శకుడు కూడా. ఆయన ఛార్మి 'మంత్ర' చిత్రానికి రచన చేయటంతో పాటుగా నిర్మించాడు. అలాగే ఆయన ఇటీవల అనుపమ పరమేశ్వరన్, భూమిక చావ్లా, నీహాల్ కోదాటి నటించిన 'బటర్‌ఫ్లై' చిత్రాన్ని కూడా నిర్మించారు. 'ఏ బ్యూటిఫుల్ గర్ల్' చిత్ర కథానాయిక దృషికా చందర్. న్యూయార్క్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన హైదరాబాద్ అమ్మాయి. దృషికా చందర్ నటించిన తొలి చిత్రం 'మానసానమహ'. ఇటీవలే ప్రపంచంలోనే అత్యధిక అవార్డులు అందుకున్న చిత్రంగా గిన్నిస్ రికార్డు సాధించింది. 2022లో ఆస్కార్‌కి అర్హత సాధించిన తొలి తెలుగు చిత్రం కూడా ఇదే. దృషిక జాతీయంగా, అంతర్జాతీయంగా దాదాపు 40 'ఉత్తమ నటి' అవార్డులను గెలుచుకుంది. అలాగే దృషికా రెండు హిందీ చిత్రాలను కూడా పూర్తి చేసింది. అందులో ఒకటి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైంది. ఓ మంచి కాన్సెప్ట్‌తో 'ఏ బ్యూటీఫుల్ గర్ల్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుందనే దీమాని దర్శకుడు, రచయిత రవి ప్రకాష్ బోడపాటి అన్నారు.



'ఏ బ్యూటీఫుల్ గర్ల్' చిత్ర బృందం

కంపెనీల చట్టాన్ని ఉల్లంఘించారు

- అదానీ పవర్‌పై కంపెనీల రిజిస్ట్రార్ తీర్పు
- జరిమానాల వడ్డింపు

న్యూఢిల్లీ : గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ పవర్ కంపెనీ రెండు వేర్వేరు సందర్భాలలో కంపెనీల చట్ట నిబంధనలను ఉల్లంఘించిందని కంపెనీల రిజిస్ట్రార్ గుజరాత్ కార్యాలయం ఈ నెల ప్రారంభంలో తీర్పు చెప్పింది. 2017-18, 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలలో కొన్ని లావాదేవీలను బయటపెట్టనందుకు అదానీ పవర్‌ను దోషిగా తేల్చింది. దీనికి సంబంధించి కంపెనీ ఛైర్‌పర్సన్ గౌతమ్ అదానీ, ఆయన సోదరుడు రాజేష్ అదానీ, కంపెనీ సీఈఓ వినీత్ ఎస్ జైన్‌లకు రూ. 75,000 చొప్పున జరిమానా విధించింది. 2014-15, 2016-17 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వార్షిక రిటర్న్‌లు దాఖలు చేయడంలో జాప్యం చేసినందుకు కూడా ఆ కార్యాలయం కంపెనీని తప్పు పట్టింది. దీనికి సంబంధించి అదానీ పవర్ కంపెనీ, దానికి చెందిన ముగ్గురు అధికారులకు రూ. 10,200 చొప్పున జరిమానాలు విధించింది. ఈ రెండు సందర్భాలకు సంబంధించి ఈ నెల 8న జారీ చేసిన ఆదేశాలు 15వ తేదీన అందుబాటులోకి వచ్చాయి.

కంపెనీల చట్టంలోని సెక్షన్ 189 ప్రకారం సంస్థలు తాము కుదుర్చుకునే ఒప్పందాలకు సంబంధించిన లావాదేవీలను వెల్లడించాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధనను పాటించడంలో అదానీ కంపెనీ విఫలమైందని కంపెనీల రిజిస్ట్రార్ గుజరాత్ కార్యాలయం అధికారి ఆర్‌సీ మిశ్రా తీర్పు చెప్పారు. అప్పటికే వ్యాపార సంబంధాలు ఉన్న రెండు పక్షాల మధ్య కుదిరే ఒప్పందాలే ఈ లావాదేవీలు. ఇలాంటి లావాదేవీలను నమోదు చేసి అధికారులకు, కంపెనీ బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. ప్రయోజనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నివారించేందుకు లావాదేవీలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో కొన్ని మినహాయింపులు ఉంటాయంటూ అదానీ పవర్ చేసిన వాదనను అధికారి తోసిపుచ్చారు.

కంపెనీల చట్టంలోని సెక్షన్ 92 (4) ప్రకారం వార్షిక సర్వసభ్య సమావేశం ముగిసిన 60 రోజుల లోగా సంస్థలు తమ



వార్షిక రిటర్న్‌లను కంపెనీల రిజిస్ట్రార్‌కు సమర్పించాలి. అయితే అదానీ పవర్ కంపెనీ సమర్పించిన రిటర్న్‌లలో వాటాదారుల వివరాలను చేర్చలేదు. ఈ కేసులో రాజేష్ అదానీ, వినీత్ ఎస్ జైన్‌తో పాటు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి వినోద్ భందావత్‌లకు జరిమానా విధించారు. అదానీ పవర్‌పై వచ్చిన తీర్పు ప్రతిని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ సామాజిక మాధ్యమాలలో షేర్ చేశారు.

ఆటలు

వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ షెడ్యూల్ ఇదే..

వేర్వేరు గ్రూపుల్లో విండీస్, శ్రీలంక

న్యూఢిల్లీ : ఈ ఏడాది చివర్లో జరగబోయే వన్డే వరల్డ్ కప్ కోసం క్వాలిఫయర్స్ షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ క్వాలిఫయర్స్ టోర్నీ జూన్ 18 నుంచి జులై 9 వరకూ జింబాబ్వేలో జరగనుంది. ఇందులో 10 టీమ్స్ పోటీ పడనున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విడదీశారు.

గ్రూప్-ఎలో వెస్టిండీస్, జింబాబ్వే, నెదర్లాండ్స్, నేపాల్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్‌ఏ), గ్రూప్-బిలో శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ స్టేజ్‌లో మొత్తం 20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత సూపర్ 6 స్టేజ్‌కు ఆరు జట్లు అర్హత సాధిస్తాయి. వీటిలో రెండు టీమ్స్ ఫైనల్‌కు చేరతాయి. ఇవే వరల్డ్ కప్ ప్రధాన టోర్నీకి వెళ్తాయి.

వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ తొలి మ్యాచ్ జూన్ 18న రెండుసార్లు ఛాంపియన్ వెస్టిండీస్, యూఎస్‌ఏ మధ్య జరుగుతుంది. ఇక జూన్ 19న మాజీ ఛాంపియన్ శ్రీలంక, యూఏఈ మధ్య జరగనుంది. ఇప్పటికే ఇండియా సహా 8 టీమ్స్ నేరుగా వరల్డ్ కప్ టోర్నీకి అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ అక్టోబర్, నవంబర్ నెలల్లో ఇండియాలో జరుగుతుంది. క్వాలిఫయర్స్ నుంచి రెండు టీమ్స్ వరల్డ్ కప్ ప్రధాన టోర్నీకి వెళ్లనుండటంతో మొత్తం పది జట్లు.. ఆ మెగా టోర్నీలో ట్రోఫీ కోసం తలపడతాయి. ఇప్పటికే ఇండియా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు క్వాలిఫై అయిన విషయం తెలిసిందే. అయితే మాజీ ఛాంపియన్లు వెస్టిండీస్, శ్రీలంకల భవితవ్యం ఈ క్వాలిఫయర్స్‌లో తేలనుంది.



సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ జూన్ 1 వరకు పొడిగింపు



న్యూఢిల్లీ : ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ నేత మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు మంగళవారం జూన్ 1 వరకు పొడిగించింది. ఈ సందర్భంగా సిసోడియాకు జైలులో కుర్చీ, టేబుల్, పుస్తకాలు అందించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని న్యాయమూర్తి జైలు అధికారులను ఆదేశించారు. ఇక సిసోడియాను ఢిల్లీ కోర్టు నుంచి బయటకు తీసుకు వస్తున్న సమయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఢిల్లీ సర్వీసెస్ విషయంలో కేంద్రం ఆర్డినెన్స్‌ను భర్తీ చేసే బిల్లును ప్రస్తావిస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. మోడీ చాలా అహంకారిగా మారారు' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని 2021 నవంబర్ 17న అమల్లోకి తెచ్చింది. అయితే అవినీతి ఆరోపణల కారణంగా 2022 సెప్టెంబర్ చివరలో ఆ పాలసీని రద్దు చేసింది. ఈ వ్యవహారంలో సీబీఐ, ఈడీలు పెట్టిన కేసుల్లో సిసోడియా నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే.

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి : -మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్సవాల్లో వైద్యారోగ్యశాఖకు కేటాయించే రోజు నుంచి కిట్ల పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 6.84 లక్షల మంది మహిళలకు లబ్దిపొందుతారని తెలిపారు. గర్భం దాల్చిన తర్వాత 14 నుంచి 26 వారాల్లో రెండో ఏఎన్‌సీ సమయంలో, 27 నుంచి 34 వారాల సమయంలో మూడో ఏఎన్‌సీ సమయంలో రెండు సార్లు కిట్లు పంపిణీ చేయనున్నట్టు వెల్లడించారు. మొదటి రోజు 24 జిల్లాల్లో 111 కేంద్రాల్లో కిట్ల పంపిణీ ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో రక్తహీనత అధికంగా ఉన్న తొమ్మిది జిల్లాల్లో కిట్లను పంపిణీ చేస్తున్న సంగతిని ఆయన గుర్తుచేశారు.



కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రారంభించిన తర్వాత 2014లో తల్లుల మరణాల రేటు 92 నుంచి ప్రస్తుతం 43కు తగ్గిందని తెలిపారు. వీటిని తగ్గించడంలో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంఖ్యను మరింత తగ్గించేందుకే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం రూపొందించినట్టు తెలిపారు. నాలుగు ఏఎన్‌సీ చెకప్‌లు, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు వంటివి రాష్ట్రంలో మాతా శిశు సంరక్షణకు దోహదం చేస్తున్నాయని చెప్పారు. ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్లు, ఐరన్‌లను పోషకాహారం ద్వారా అందించి రక్త హీనత తగ్గించడం, హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రీషన్ కిట్ల లక్ష్యమని తెలిపారు. ఒక్కో కిట్ విలువ రూ.రెండు వేలు కాగా, మొత్తం పంపిణీకి రూ.277 కోట్లు ఖర్చవుతున్నట్టు అంచనా వేసినట్టు తెలిపారు. న్యూట్రిషన్ కిట్‌లో కిలో న్యూట్రీషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిళ్లు, 500 గ్రాముల నెయ్యి, కప్పు, పల్లి పట్టి 200 గ్రాములు, ప్లాస్టిక్ బుట్ట ఉంటాయని స్పష్టం చేశారు.

సిద్ధమైన పల్లె, బస్తీ దవాఖానలు ప్రారంభించాలి...

ప్రాథమిక వైద్యాన్ని పటిష్టం చేయడంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె, బస్తి దవాఖానాలు వెంటనే ప్రారంభించాలని హరీశ్ రావు ఈ సందర్భంగా ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన సబ్ సెంటర్ల నిర్మాణాలు, మరమ్మతు పనులను వేగవంతం చేయాలని కోరారు. దూరంగా కాకుండా, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇవి ఏర్పాటు చేయాలని సూచించారు.

అభినందనలు

కంటి వెలుగులో భాగంగా పరీక్షలు చేయడం పట్ల వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులను హరీశ్ రావు అభినందించారు. ఇప్పటి వరకు రీడింగ్ గ్లాసెస్ 21.46 లక్షల మందికి, 13 లక్షల మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ ఇచ్చినట్టు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతా మహంతి పాల్గొన్నారు.

కోహ్లీ ఎమోషనల్ పోస్ట్..

న్యూఢిల్లీ : ఐపీఎల్ 16వ సీజన్‌లో ఆర్‌సీబీ లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేసిన గుజరాత్ చేతిలో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలోనే ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ కోహ్లీ మంగళవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ భావోద్వేగ పోస్ట్ చేశాడు. 'ఈ సీజన్‌లో మెరుగ్గా ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ మనం లక్ష్యానికి కొద్ది దూరంలో నిలిచి పోయాం. నిరాశ చెందినప్పటికీ.. మనం ఎప్పుడూ తలెత్తు కునే ఉండాలి. ఈ ప్రయాణంలో మాకు అడుగడుగునా అండగా నిలిచిన అభిమానులకు రుణపడి ఉంటాం.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్


ఎఫ్‌డీఐల్లో 16శాతం పతనం



న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో భారత స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 16.3 శాతం పతనమై 71 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్‌బీఐ గణంకాలు వెల్లడించాయి. ఇంతక్రితం ఏడాదిలో 84.8 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో 38.6 బిలియన్ డాలర్లుగా ఉన్న నికర ఎన్‌పీఏలు.. 2022-23లో 28 బిలియన్లకు పడిపోయాయని ఆర్‌బీఐ తన తాజా మాసం బులిటెన్‌లో వెల్లడించింది.

తయారీ రంగం, కంప్యూటర్ సర్వీసెస్, కమ్యూనికేషన్ సర్వీసెస్‌లో అధికంగా ఎఫ్‌డీఐలు పడిపోయా యి. అదేవిధంగా అమెరికా, స్విట్జర్లాండ్, మారిషస్ నుంచే వచ్చే పెట్టుబడు ల్లోనూ తగ్గుదల చోటుచేసుకుంది. గతేడాది సెమీకండక్టర్ పరిశ్రమలో అత్యధికంగా 26.2 బిలియన్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చొరవకు అనుగుణంగానే పెట్టుబడులు వస్తున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది. గడిచిన ఏప్రిల్‌లో విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ)లు ఈక్విటీ సెగ్మెంట్‌లో 1.9 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు.

కావేరి సీడ్స్‌కు రూ.1,000 కోట్ల రెవెన్యూ



హైదరాబాద్ : ప్రముఖ విత్తనాల కంపెనీ కావేరీ సీడ్స్ గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో 9.35 శాతం వృద్ధితో రూ.1,000.56 కోట్ల రెవెన్యూను సాధించినట్టు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది రూ.915 కోట్ల ఆదాయం నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.208 కోట్లుగా ఉన్న లాభాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 27.83 శాతం వృద్ధితో రూ.267.94 కోట్లుగా ప్రకటించింది. పత్తి రెవెన్యూలో 2.87 శాతం పెరుగుదలను నమోదు చేసినట్టు తెలిపింది. మంగళవారం బీఎస్‌ఈలో కావేరి సీడ్ షేర్ 2.14 శాతం పెరిగి రూ.524.55 వద్ద ముగిసింది.

మెటాకు ఈయూ రూ.10వేల కోట్ల జరిమానా

శాన్‌ఫ్రాన్సిస్కో : ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాకు యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఎజెన్సీ భారీ షాక్ ఇచ్చింది. ఈయూ వినియోగదారులకు చెందిన ఫేస్‌బుక్ డేటాను అమెరికాలోని సర్వర్లకు అక్రమంగా బదిలీ చేసిందనే అరోపణలపై యురోపియన్ డేటా ప్రొటెక్షన్ బోర్డు (డీపీసీ) భారీ జరిమానా విధించింది. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యూలేషన్‌ను మెటా ఉల్లంఘించినందున 1.2 బిలియన్ యూరోలు (దాదాపు రూ.10వేల కోట్లు) జరిమానా చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. వినియోగదారుల ప్రాథమిక హక్కులను మెటా హరించివేసిందని తెలిపింది. ఈ అంశంలో ఇంతక్రితం యూరోపియన్ యూనియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ ఆదేశాలను కూడా మెటా పట్టించుకోలేదని డీపీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్టోబర్ కల్లా యూరప్ వినియోగదారుల డేటాను అమెరికాకు బదిలి చేయడాన్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

తాండూరులో మేఘా గ్యాస్ సేవలు ప్రారంభం



హైదరాబాద్: వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మేఘా గ్యాస్ సేవలు ప్రారంభించినట్టు తెలిపింది. తాండూరు మోమిన్పేట రోడ్‌లోని హది ఫిల్లింగ్ స్టేషన్‌లో మేఘా గ్యాస్ సీఎన్‌జీ సేవలను అబ్దుల్ హది ప్రారంభించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన ఈ ఫిల్లింగ్ స్టేషన్లో ఇక నుంచి మోటార్ వాహనాలకు అవసరమైన మేఘా గ్యాస్‌ను విక్రయిస్తారని ఆ సంస్థ తెలిపింది. ఇది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 16వది, వికారాబాద్ జిల్లాలో రెండోది.

రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో మేఘా ఇంటింటికి వంట గ్యాస్‌ను పైప్‌ల ద్వారా సరఫరా చేస్తోంది. జిల్లాలోని 94 ప్రదేశాల్లో సీఎన్‌జీ, పీఎన్‌జీ గ్యాస్ సేవలను మేఘా గ్యాస్ అందిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మరో 33 సీఎన్‌జీ ఔట్లెట్లను ప్రారంభించనున్నట్టు జిల్లా ఇంచార్జి కోరా సాయి తరుణ్ చెప్పారు. గ్యాస్ వినియోగం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామనీ, అందుకే వాహనదారులు సీఎన్‌జీకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

గచ్చిబౌలిలో ఆశా న్యూరోమోడ్యులేషన్ క్లినిక్ ఏర్పాటు

హైదరాబాద్ : మానసిక రోగులకు అత్యుత్తమ చికిత్సలు అందించడం ద్వారా, వారిలోని మానసిక, భావోద్వేగ, వ్యసన సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపే ఆశా హాస్పిటల్ తన అనుబంధ విభాగంలో ఉన్న ఆశా న్యూరోమోడ్యులేషన్ క్లినిక్‌ను గచ్చిబౌలిలో ప్రారంభించింది. దీంతో ఆ పరిసర ప్రాంత ప్రజల అవసరాలకు తగిన చికిత్స అందజేయడం జరుగుతుందని ఆ సంస్థ డైరెక్టర్ ఎంఎస్ రెడ్డి పేర్కొన్నారు. మానసిక, భావోద్వేగ, ధూమపాన, ఇతర వ్యసనాల వారు ఏర్పడిన సమస్యల పట్ల వారికి అనుమానాస్పదంగా ఉండటం కాకుండా, వారి సమస్యలకు సరైన చికిత్స అందించడం ద్వారా వారికి సహాయం చేయగలమన్నారు.

సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' పోటీ

న్యూఢిల్లీ : సామ్‌సంగ్ ఇండియా టెక్ ఆవిష్కరణల కోసం సాల్వ్ ఫర్ టుమారో పోటీని ప్రకటించినట్టు తెలిపింది. ఇప్పటికే దీనికి 50వేల పైగా రిజిస్ట్రేషన్లు వచ్చాయని పేర్కొంది. తమ ఆలోచనలను కార్యరూపంలో ఉంచడానికి పోటీలో నిలిచే ప్రముఖ మూడు బృందాలకు రూ.1.5 కోట్లు గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. మే 31 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వెల్లడించింది.

భారత్‌తో భాగస్వామ్యం బలోపేతం కావాలి

– వెబ్‌స్టార్ వర్సిటీ ప్రెసిడెంట్ జులియన్ షుస్టర్



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

భారత్‌తో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరముందని అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక వెబ్‌స్టార్ విశ్వ విద్యాలయం ప్రెసిడెంట్, ప్రముఖ ఆర్థికవేత్త జులియన్ షుస్టర్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్, తెలంగాణకు చెందిన విద్యార్థులు గతంలో ఎక్కువ మంది చదివే వారని చెప్పారు. మిస్సోరి, టెక్సాస్ ప్రాంగణాల్లో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్), బిజినెస్ కోర్సులను 16 నుంచి 18 నెలల్లో పూర్తి చేయొచ్చని సూచించారు. అమెరికాలో ఉన్నత ప్రమాణాలతో ఉన్న వర్సిటీల్లో చదవాలనుకునే భారతీయ విద్యార్థులు చేరొచ్చని కోరారు. ఉత్తమ ప్రతిభ ఉన్న భారతీయ విద్యార్థులకు అమెరికాలోని వర్సిటీల్లో చదివేందుకు అవకాశముందని వివరించారు. పట్టభద్రులను తయారు చేయడమే కాకుండా వారిని ఉద్యోగులుగా తీర్చిదిద్దే అనేక కోర్సులున్నాయని చెప్పారు. భవిష్యత్తులో పరిశ్రమకు అవసరమైన కోర్సులను అందుబాటులో ఉంచామని అన్నారు. తమ వర్సిటీలో చదివే విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ స్టూడెంట్ ఎన్‌రోల్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ సామ్రాట్ రాయ్ చౌదరి తదితరులు

రూ.2వేల నోట్ల మార్పిడి షురూ..

బ్యాంకుల్లో కానరని డిపాజిట్‌దారులు

హైదరాబాద్ : రూ.2,000 నోట్ల మార్పిడి, డిపాజిట్ ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభమైంది. రిజర్వ్ బ్యాంక్ విధివిధానాలకు అనుగుణంగా బ్యాంక్‌లు పెద్ద నోట్ల మార్పిడికి ఏర్పాట్లు చేశాయి. తొలి రోజు బ్యాంక్ శాఖల్లో ఎక్కడా కూడా రూ.2,000 నోట్ల డిపాజిట్ల హడావుడి పెద్దగా లేదని ఆ వర్గాలు తెలిపాయి. పెద్ద నోట్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 30 వరకు ఆర్‌బిఐ గడువు విధించిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఆర్‌బిఐ ఇప్పటికే బ్యాంకులకు విధివిధానాలను జారీ చేసింది. సాధారణ జనం వద్ద పెద్దగా రూ.2వేల నోట్లు లేకపోవడం వల్లనే ఎక్కడ కూడా జనం బారులు తీరిన ఘటనలు కానరాలేదు. బ్యాంక్ శాఖలు యథాతథంగా పని చేశాయి. ఎలాంటి గుర్తింపు పత్రం లేకుండా రూ.20,000 వరకు రూ.2వేల నోట్లను మార్పిడి చేసుకోవడానికి ఆర్‌బిఐ అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. నోట్ల మార్పిడికి నాలుగు నెలల సమయం ఉన్నందున, చెలామణిలో ఉన్న కరెన్సీ కూడా నోట్ల రద్దుతో పోల్చితే చాలా తక్కువ అని ఓ ప్రభుత్వ రంగ బ్యాంకు సీనియర్ అధికారి పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాల్లో మార్పిడి, డిపాజిట్లకు తగినంత సమయం అందుబాటులో ఉందని.. ప్రజలు భయాందోళన చెందవద్దని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం పేర్కొన్న విషయం తెలిసిందే. 2016 నవంబర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ హడావుడిగా రాత్రికి రాత్రే రూ.500, రూ.1,000 నోట్లు చెల్లుబాటు కావని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో అప్పట్లో జనం తమ అత్యవసరాల నిధుల కోసం బ్యాంక్‌ల వద్ద బారులు తీరి తమ వద్ద ఉన్న నోట్లను మార్చుకున్నారు. తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాగా.. ఈ దఫా అలాకాకుండా రూ.2,000 నోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. సెప్టెంబర్ 30 వరకు పెద్ద నోటు చలామణీలో ఉంటుందని.. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షిస్తామని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. దేశంలోని మొత్తం కరెన్సీలో రూ.2,000 నోట్ల వాటా ప్రస్తుతం 10 శాతంగా ఉందని అంచనా. అది కూడా కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలు, రాజకీయనేతలు, కాంట్రాక్టర్ల దగ్గర పోగు పడిందనే ఆరోపణలు ఉన్నాయి. బడా వర్గాలకు 2016 నాటి నోట్ల రద్దు తరహా విధానాన్ని అమలు చేయకుండా.. నాలుగేసి మాసాల సమయం ఇవ్వడం ద్వారా వారి సొమ్మును లీగల్‌గా మార్చుకోవడానికి వీలు కల్పించారనే విమర్శలు పెరుగుతున్నాయి. సామాన్యుడికి ఓ న్యాయం.. బడా బాబులకు మరో న్యాయాన్ని అవలంభిస్తున్నట్లుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తక్కువ పెద్ద నోట్లు ఉన్న కొద్ది మంది సామాన్య ప్రజలు నిత్యావసరాలు, ఇంధనం ఇతర వాటికి ఉపయోగించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం.



బెలూన్ నుంచి బేబీ వాకర్ వరకూ...

స్వతంత్రులకు 193 ఎన్నికల గుర్తులు

- కేటాయించిన సీఈసీ



న్యూఢిల్లీ : రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్రులు, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థుల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ 193 గుర్తులను కేటాయించింది. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలు తమకు ఇప్పటికే కేటాయించిన ఎన్నికల గుర్తుల పైనే పోటీ చేస్తాయి. స్వతంత్రులు, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు మాత్రం ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తుల జాబితా నుండి వాటిని ఎంచుకోవాల్సి ఉంటుంది.

కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తులలో చేతికర్ర, బేబీ వాకర్, ఎయిర్ కండిషనర్, బెలూన్, గాజులు, చక్రాల బండి, విజిల్, దారం-సూది, పుచ్చకాయ, వాల్‌నట్, వాలెట్, వయోలిన్, వాక్యూమ్ క్లీనర్, బాకా వంటివి ఉన్నాయి. ఈ సంవత్సరంలో మిజోరం, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. మిజోరం అసెంబ్లీ గడువు డిసెంబర్ 17న, ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ గడువు జనవరి 3న, మధ్యప్రదేశ్ అసెంబ్లీ గడువు జనవరి 6న, రాజస్థాన్ అసెంబ్లీ గడువు జనవరి 14న, తెలంగాణ అసెంబ్లీ గడువు జనవరి 16న ముగుస్తుంది. ఈ ఐదు రాష్ట్రాలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు తెలిపారు. వీటితో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్‌లో కూడా ఈ ఏడాదిలోనే ఎన్నికలు జరగవచ్చు. అమర్‌నాథ్ యాత్ర జూలై 1న ప్రారంభమై ఆగస్ట్ 31న ముగుస్తుంది. కాబట్టి జమ్మూకాశ్మీర్‌లో అక్టోబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు.

ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిసా రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి వచ్చే సంవత్సరం జూన్‌లో వేర్వేరు తేదీలలో ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మేలో జరగనున్నందున ఈ మూడు రాష్ట్రాలలో కూడా అప్పుడే ఎన్నికలు జరిపే అవకాశం లేకపోలేదు.

సెప్టెంబర్ 12 నుంచి జేఎల్ పోస్టులకు రాతపరీక్షలు

ఆగస్టు 8న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా రద్దయిన మరో నియామక పరీక్షల తేదీలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు ఎనిమిదో తేదీన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో అకౌంట్స్ ఆఫీసర్ నియామక పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీఆర్టీ) ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో ప్రకటించిన 1,392 జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీకి సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. షెడ్యూల్, ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి వారం రోజుల ముందు నుంచి హాల్‌టికెట్లను అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

యూపీఎస్సీ అభ్యర్థులకు ఉచిత అవగాహన తరగతులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

యూపీఎస్సీ-2024కు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు వారంరోజులపాటు ఉచిత అవగాహన తరగతులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్టు 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి ప్రకటించింది. ఈనెల 28న ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఉన్న 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి సెమినార్ హాల్‌లో తరగతులను ప్రారంభిస్తామని ఆ అకాడమి నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎన్‌సీఈఆర్టీ, జీఎస్, ఆప్షనల్ ఎంపిక, న్యూస్ పేపర్ ఎనాలసిస్ వంటి అంశాలపై విశ్లేషణాత్మక తరగతులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ల రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అవగాహన తరగతుల్లో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సీనియర్ అధ్యాపకులు పాల్గొంటారని వివరించారు.

కేజ్రీవాల్‌తో మమత భేటీ

ఆర్డినెన్స్‌పై ఆప్ పోరాటానికి పూర్తి మద్దతు

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ ప్రభుత్వం, ఆప్ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి మమత పూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే ఈ ఆర్డినెన్స్ రాజ్యసభలో బిల్లుగా ఆమోదం పొందకుండా అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని మమత పిలుపునిచ్చారు. కేజ్రీవాల్‌తో భేటీ తరువాత మమత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఇతర నాయకులు కూడా పాల్గొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిని ఓడించడానికి అన్ని ప్రతిపక్ష పార్టీలకు ఈ ఆర్డినెన్స్ ఒక 'పెద్ద అవకాశం' కల్పించిందని మమత తెలిపారు. ఈ ఆర్డినెన్స్‌ను ప్రతిపక్షాలు అడ్డుకోగలిగితే ప్రజలకు బలమైన సందేశాన్ని ఇస్తుందని చెప్పారు. ఇలాంటి ఆర్డినెన్స్‌లు దేశానికి ప్రమాదమని మమత అన్నారు. కేజ్రీవాల్ మాట్లాడుతూ ఈ ఆర్డినెన్స్‌తో కేంద్రం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసిందని విమర్శించారు. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను భంగం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడు మార్గాల ద్వారా ప్రయత్నం చేస్తుందని కేజ్రీవాల్ విమర్శించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించడం, గవర్నర్లు-ఆర్డినెన్స్‌ను ఉపయోగించడమే అనే మూడు మార్గాలు అని చెప్పారు.

కేంద్రం ఆర్డినెన్స్‌ను అడ్డుకునేందుకు దేశమంతా తిరుగుతా : కేజ్రీవాల్

సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందకుండా చూసేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలను కలవడానికి దేశవ్యాప్తంగా పర్యటన చేస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మంగళవారం తెలిపారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కలవడానికి ముందు కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. 'ఢిల్లీ వాసుల హక్కుల కోసం దేశమంతా తిరుగుతా.. ఢిల్లీ ప్రజలకు న్యాయం చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే, ఆర్డినెన్స్ తీసుకొచ్చి కేంద్రం ఆ హక్కులను లాగేసుకున్నది' అని కేజ్రీవాల్ చెప్పారు. 'ఇది రాజ్యసభలోకి వచ్చినప్పుడు ఆమోదం పొందకుండా చూసుకోవాలి. నేను అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుసుకుని మద్దతు కోరతాను' అని కేజ్రీవాల్ తెలిపారు. అలాగే, ఈ బ్లాక్ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా జూన్ 11న ఇక్కడి రాంలీలా మైదానంలో మహా ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఇప్పటికే ప్రకటించింది.

జూన్‌లో డిజిటల్ ఇండియా ముసాయిదా బిల్లు

ముంబయి : పూర్తి స్థాయి డిజిటల్ ఇండియా ముసాయిదా బిల్లును జూన్ మొదటి వారంలో విడుదల చేస్తామని కేంద్ర సమాచార సాంకేతి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. సమాచార సాంకేతిక చట్టం-2000, అనంతరం చేసిన సవరణల తర్వాత ఇంటర్‌నెట్‌ను పాలిస్తున్న చట్టాలకు సంబంధించి ఇదే అతిపెద్ద పునర్వ్యవస్థీకరణ కానుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లును ఆమోదించాలని ప్రభుత్వం భావిస్తోందని సూచనప్రాయంగా తెలియచేస్తూ, ఈ కేలండర్ సంవత్సరంలోనే కచ్చితంగా ఇది జరగనుందని చంద్రశేఖర్ తెలిపారు. ప్రాథమిక సూత్రాల ప్రాతిపదికన ఒక చట్రపరిధి వుంటుందని, దానిని అనుసరించి నిబంధనల ద్వారా నియంత్రించబడే చట్టం వుంటుందని మంత్రి పేర్కొన్నారు. వినియోగదారుడికి హాని కలిగించే కోణం నుండి చూస్తూ కృత్రిమ మేథస్సు (ఎఐ)ను ఎలా నియంత్రించాలన్నది కూడా ఈ ముసాయిదాలో వుండనుందని చెప్పారు. ఈ సాంకేతికతలకు ఎలాంటి హద్దులు లేవని చెప్పవచ్చు, ప్రస్తుత తరుణంలో తమ ఆలోచనా ధోరణి కూడా ఇదేనని చెప్పారు. ప్రస్తుతమున్న నిబంధనలు, నియంత్రణలను సంఘటితంగా, సూత్ర బద్ధమైన వ్యవస్థగా మార్చడం గురించి ప్రభుత్వం ఆలోచించడం బాగుందని పబ్లిక్ పాలసీ సంస్థ టిక్యుహెచ్ కన్సల్టింగ వ్యవస్థాపక భాగస్వామి రోహిత్ కుమార్ వ్యాఖ్యానించారు.

ఉద్రిక్తతంగానే మణిపూర్ పరిస్థితి



ఇంఫాల్ : మణిపూర్‌లో తాజాగా మళ్లీ అల్లర్లు తలెత్తడంతో రాష్ట్రంలో పరిస్థితి ఉద్రికత్తంగా ఉంది. సోమవారం ఇంఫాల్ తూర్పు జిల్లాలో అల్లర్లు రేగిన సంగతి తెలిసిందే. న్యూ చెకాన్ ప్రాంతంలో బలవంతంగా దుకాణాలను మూయించడంతో పాటు, రెండు ఇళ్లను కూడా దగ్ధం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా ప్రజలు భయభయంగా గడిపారు. అనేక ప్రాంతాల్లో దుకాణాలను తెరవలేదు. అలాగే ప్రజలు ఇంటి లోపలే ఉండాలని భద్రతా సిబ్బంది విజ్ఞప్తి చేశారు. అలాగే పుఖావో, లీటాన్‌పోక్పి వంటి కొన్ని ప్రాంతాల్లో స్థానికులే తాతాల్కిక 'బంకర్‌లు' నిర్మించుకుని, అనుమతి ఉన్న తుపాకీలతో తమ ప్రాంతాల్లో భద్రతను ఏర్పాటు చేసుకున్నారు.

తాజాగా అల్లర్లు రేగడంతో కర్ఫ్యూ సడలింపును అధికారులు రెండు గంటలు తగ్గించారు. ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ మాత్రమే కర్ఫ్యూను సడిలించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల మంది ఆర్మీ, అస్సాం రైఫిల్స్ సిబ్బంది వివిధ ప్రాంతాల్లో మోహరించారు. మరో 20 కంపెనీల భద్రతా సిబ్బంది కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, డ్రోన్లు, మానవ రహిత విమానాలు ద్వారా వైమానిక నిఘాను భద్రతా సిబ్బంది నిర్వహిస్తున్నాయి. అలాగే రాష్ట్రంలో ఇప్పటికే మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిషేధించారు.

పరస్పర విశ్వాసం, గౌరవం ప్రాతిపదికగా భారత్, ఆస్ట్రేలియా సంబంధాలు

ప్రధాని మోడీ వ్యాఖ్యలు

సిడ్నీ : పరస్పర విశ్వాసం, గౌరవం అనేవి భారత్-ఆస్ట్రేలియా సంబంధాలకు బలమైన, అతి పెద్దవైన పునాదులని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వ్యాఖ్యానించారు. పైగా దీని వెనుక గల అసలైన కారణం ఇక్కడ గల ప్రవాస భారతీయులని పేర్కొన్నారు. సిడ్నీలోని కుడోస్ బ్యాంక్ ఏరియాలో కమ్యూనిటీ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూఈ వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియావ్యాప్తంగా 21వేల మందికి పైగా పాల్గొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాలను నిర్వచించాలంటే మూడు సి లు ఉపయోగించాలని, అవి 'కామన్‌వెల్త్, క్రికెట్, కర్రీ' అని అన్నారు. ఆ తర్వాత మూడు డి ల గురించి మాట్లాడుకోవాలన్నారు. అవి డెమోక్రసీ (ప్రజాస్వామ్యం), డయాస్పోరా (ప్రవాసులు), దోస్తీ (స్నేహం) అని చెప్పారు. ఆ తర్వాత మూడు ఇ ల గురించి చెప్పుకోవాలన్నారు. అవి, ఎనర్జీ (ఇంధనం), ఎకానమీ (ఆర్థిక వ్యవస్థ), ఎడ్యుకేషన్ (విద్య) అన్నారు. అయితే వాస్తవానికి ఈ రెండు దేశాల మధ్య నెలకొన్న కూలంకష సంబంధాలు ఈ సి, డి, ఇలన్నింటినీ అధిగమించాయని మోడీ పేర్కొన్నారు. మోడీ మాట్లాడుతుంటే సభలో పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చోటు చేసుకున్నాయి. రెండు దేశాల మధ్య భౌగోళికంగా దూరాలు వున్నా హిందూ మహా సముద్రం కలుపుతోందని అన్నారు. రెండు దేశాల్లోని జీవనవిధానం ఎంత భిన్నంగా వున్నా, యోగా మనల్ని కలుపుతోంది, క్రికెట్ కూడా కొంత మేరకు కలిపి వుంచుతోంది. ఇక టెన్నిస్, చిత్రాలు ఇవన్నీ మనలను కలిపివుంచే కొన్ని వంతెనలని మోడీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భారత్ స్థానం మెరుగ్గా వుందని ఐఎంఎఫ్ పరిగణిస్తోందని అన్నారు. ప్రస్తుతం వీస్తున్న అంతర్జాతీయ పవనాలను తట్టుకుని నిలబడిన దేశం ఏది అంటే భారత్ అని ప్రపంచ బ్యాంక్ పేర్కొంటోందన్నారు. అత్యంత సవాలుగా నిలిచిన పరిస్థితుల్లో కూడా భారత్ రికార్డు స్థాయిలో ఎగుమతులు సాధించిందన్నారు. ఇక్కడి ప్రవాస భారతీయుల సుదీర్ఘ కాల డిమాండ్ అయిన బ్రిస్బేన్‌లో కాన్సులేట్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సిడ్నీ శివార్లలో లిటిల్ ఇండియాకు శంకు స్థాపన చేయడంలో ఆస్ట్రేలియా మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

ఇమ్రాన్‌కు ఊరట !

8 కేసుల్లో బెయిల్

ఇస్లామాబాద్ : మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయ స్థానంలో పెద్ద ఊరట లభించింది. మార్చిలో జ్యుడీషియల్ కాంప్లెక్స్‌లో చెలరేగిన హింసకు సంబంధించిన 8 కేసుల్లో ఆయనకు యాంటీ టెర్రరిజం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఖాన్‌పై ఇస్లామాబాద్‌లోని వివిధ పోలీసు స్టేషన్లలో ఈ కేసులన్నీ నమోదయ్యాయి. మార్చి 18న జ్యుడీషియల్ కాంప్లెక్స్‌లోని కోర్టులో ఇమ్రాన్ హాజరైనపుడు పోలీసులకు, పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ మద్దతుదారులకు మధ్య ఘర్షణలు చెలరేగాయి. అప్పుడు ఈ కేసులను నమోదు చేశారు. ఈ ఘర్షణల్లో 25మందికి పైగా భద్రతా సిబ్బంది గాయపడ్డారు. యాంటీ టెర్రరిజం కోర్టుకు హాజరు కావడం కోసం మంగళవారం ఇమ్రాన్ లాహోర్ నుండి ఇస్లామాబాద్ వచ్చారు. న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం కోర్టు 8 కేసుల్లో జూన్ 8 వరకు ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరు చేసినట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఇమ్రాన్ భార్య తరపున న్యాయవాది ఖ్వజా హారిస్ కూడా కోర్టుకు హాజరై తాత్కాలిక బెయిల్ కోసం అర్థించారు. అవినీతి నిరోధక సంస్థ నుండి ఆమెకు ఎలాంటి నోటీసు కూడా అందుకోలేదని విచారణ సందర్భంగా హారిస్ తెలిపారు. ఆ వాదన విన్న అనంతరం కోర్టు మే 31 వరకు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. సమాధానం కోరుతూ ఎన్ఎబికి లేఖ రాసింది. 5లక్షల డాలర్ల పూచీకత్తును కూడా సమర్పించాల్సిందిగా ఆదేశించింది.

స్విస్ బ్యూటీ ప్రచారకర్తగా తాప్సీపన్ను

న్యూఢిల్లీ : ప్రముఖ మేకప్ బ్రాండ్ అయిన స్విస్ బ్యూటీ తన బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటీ తాప్సీ పన్నును నియమించుకున్నట్లు ప్రకటించింది. సంస్థ ప్రమాణాలను పునర్నిర్వచించడం, మెరుగైన మేకప్ ఎంపికలను చేసుకోవడంలో ప్రజలకు సహాయ పడటం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. తాప్సీతో పాటుగా స్విస్ బ్యూటీ కూడా కిందిస్థాయి నుండి పైకి ఎదిగినందున ఈ సహకారం వినియోగదారులతో అనుబంధాన్ని మరింతగా పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

దోస్త్‌కు 32,362 మంది రిజిస్ట్రేషన్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, బీసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 32,362 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వచ్చేనెల 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువున్నదని తెలిపారు. వచ్చేనెల 11వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నదని పేర్కొన్నారు. వచ్చేనెల 16వ తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కేతు విశ్వనాథరెడ్డి మరణం పట్ల చాడ సంతాపం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రముఖ సాహితీవేత్త కేతు విశ్వనాథరెడ్డి మరణం పట్ల సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన జ్ఞానపీఠ అవార్డును గ్రహించి ఉత్తమ సాహితీవేత్తగా పేరుగాంచారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రగతిశీల భావాలకు నిలువుటద్దమని, నిండు హృదయం కలిగిన వారని పేర్కొన్నారు. ఆయన మరణం సాహితీ లోకానికి తీరనిలోటని తెలిపారు. దశాబ్దాలపాటు విశాలాంధ్రలో పనిచేశారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.